www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
మంగళవారం
11-02-2025
సంపుటి : 01 | సంచిక : 280 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

V3 NEWS



## ఏపీ కుల ధ్రువీకరణ పత్రాలతో ఇక్కడ అడ్మిషన్ పొందలేరు

**పీజీ మెడికల్ సీట్లలో రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌లపై సీజే ధర్మాసనం విచారణ**

**చెల్లుబాటు కావని స్పష్టం చేసిన తెలంగాణ హైకోర్టు**



**విశ్వంభర, హైదరాబాద్:** ఏపీ ప్రభుత్వం జారీ చేసిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలతో పీజీ మెడికల్ సీట్లలో లబ్ధి పొంద లేరని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం పీజీ మెడికల్ సీట్లలో రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్‌లపై సీజే ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఏపీ ప్రభుత్వం జారీ చేసిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను రిజర్వేషన్లలో అనుమతించడం లేదని, దీనివల్ల ఏపీకి చెందిన ఎస్సీలు అన్యాయానికి గురవుతున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది మయూర్‌రెడ్డి కోర్టుకు తెలిపారు.
కాగా.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఏపీ జారీ చేసిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం తెలంగాణలో చెల్లదని కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం, ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి తన వాదనలు వినిపించారు. తెలంగాణలో సంబంధిత అధికారులు జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రాలే చెల్లుబాటు అవుతాయని కోర్టుకు తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న సీజే ధర్మాసనం పిటిషన్‌ను తోసిపుచ్చింది. ఏపీ ప్రభుత్వం జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రాలు తెలంగాణ పీజీ మెడికల్ సీట్లలో చెల్లుబాటు కావని తీర్పు వెల్లడించింది. తెలంగాణలో జారీ అయిన కులధ్రువీకరణ పత్రాలు పొందిన వారే రిజర్వేషన్‌కు అర్హులని స్పష్టం చేసింది.

## క్రిమినల్ కేసులుంటే.. ప్రజాప్రతినిధులుగా అర్హులెలా?

- ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీంకోర్టులో విచారణ
- అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా నివేదికను పరిశీలించిన ధర్మాసనం
- తీవ్ర వ్యాఖ్యలు చేసిన సుప్రీంకోర్టు



ఢిల్లీ: ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం నేడు విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా..

మిగతా2లో...

## తెలంగాణలో ఏడాదిగా..
# కౌరవ పాలన

- కొడంగల్‌లో కురుక్షేత్రం మాదిరిగా యుద్ధం నడుస్తోంది
- రేవంత్ రెడ్డి ప్రజల కోసం పనిచేయడం లేదు
- అనుముల అన్నదమ్ములు, అదానీల కోసమే పనిచేస్తున్నారు
- కొండగల్ శాసనసభ్యత్వానికి రేవంత్ రాజీనామా చేసి ఉప ఎన్నికలో పోటీ చేయాలి
- 50వేల కంటే ఎక్కువ ఓట్లతో గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటాః కేటీఆర్


2

## ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో..

**కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉంది**

**మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బురిడీ కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి**

**జగిత్యాలలో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత**


2



### ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా
# ఇసుక సరఫరా

- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలి
- ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలి
- ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి
- అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి
- అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి
- హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి
- బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

**విశ్వంభర, హైదరాబాద్:**
రాష్ట్రంలో ఇసుక రవాణా, తవ్వకాల అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్షించిన ఆయన.. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. "బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుక అందుబాటులో ఉంచాలి. ఇసుక మాఫియాపై అధికారులు ఉక్కుపాదం మోపాలి. ఇసుక రీచ్‌ల వద్ద అధికారులు తనిఖీలు చేపట్టాలి. ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలి. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేసే బాధ్యతను కలెక్టర్లు, ఎస్పీలకు బాధ్యతలు అప్పగించాలి. హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట బాధ్యతను హైడ్రాకు ఇవ్వాలి. అన్ని రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ వేయాలి. ఇసుక బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలి" అని సీఎం ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున సాయం చేస్తున్న విషయం తెలిసిందే.



## ప్రయాగ్‌రాజ్‌లో రాష్ట్రపతి ముర్ము..

- త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించిన ముర్ము
- గంగమ్మకు ప్రార్థనలు
- హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు


2

## మహాకుంభమేళాకు పోటెత్తిన భక్తులు..

- రోజుకు సగటున 1.44 కోట్ల మంది పుణ్యస్నానాలు
- వెల్లడించిన అధికారులు
- కాశీలో రాకపోకలపై ఆంక్షలు..!
- కిక్కిరిసిన ప్రయాగ్‌రాజ్ దారులు..
- గూగుల్‌లో చూసి వెళ్లండన్న మధ్యప్రదేశ్ సీఎం


10

మరిన్ని తాజా వార్తల కోసం
స్కాన్ చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
| --- | --- |
| ₹ 97 | ₹ 119 |
| స్కిన్‌తో | స్కిన్‌లెస్ |
| ₹ 173 | ₹ 196 |

## తెలుగు రాష్ట్రాల్లో మద్యం ధరలు పెంపు

- ఏపీలో బాటిల్‌పై రూ.10 మాత్రమే పెంచాం
- ఎక్సైజ్‌శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్
- తెలంగాణలో బీర్ల ధరలను 15 శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం


2

## అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో ఆరుగురిని అరెస్టు

- ఆర్థికంగా సాయం చేయాలని,రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని డిమాండ్ చేశారు
- అందుకు నిరాకరించడంతో ఆయనపై దాడి చేశారు
- డీసీపీ సీహెచ్.శ్రీనివాస్ వెల్లడి

2


## రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండొద్దు..

**స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలి**

**హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలి**

**బ్యాంకర్లతో సీఎం చంద్రబాబు**



2

## క్రిమినల్ కేసులుంటే.. ప్రజాప్రతినిధులుగా అర్హులెలా?

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులున్నాయని.. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందిస్తూ.. క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని.. అలాంటిది ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని.. దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

## అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో ఆరుగురి అరెస్టు

**విశ్వంభర, హైదరాబాద్:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి ఘటనపై రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్.శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ''ఈ ఉదయం ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాం. నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందినవారు. ప్రధాన నిందితుడు వీర రాఘవరెడ్డిని కూడా అదుపులోకి తీసుకున్నాం. తమకు ఆర్థికంగా సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యుల్ని చేర్పించాలని రంగరాజన్‌ను డిమాండ్ చేశారు. అందుకు నిరాకరించడంతో ఆయనపై దాడి చేశారు'' అని డీసీపీ వివరించారు. ''2022లో వీరరాఘవరెడ్డి 'రామరాజ్యం'ను స్థాపించాడు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ ప్రచారం చేశాడు. రామరాజ్యంలో చేరితే రూ.20వేలు జీతం ఇస్తానని చెప్పాడు. తణుకు, కోటప్పకొండలో వీరరాఘవరెడ్డి పర్యటించాడు.రామరాజ్యంలో చేరిన వారిని యూనిఫామ్ కుట్టించుకోమన్నాడు. ఈ నెల 6న అందరూ యాప్రాల్‌లో కలిశారు. రామరాజ్యం బ్యానర్‌తో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. వాటితో సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. ఈ నెల 7న మూడు వాహనాల్లో వీరరాఘవరెడ్డి అనుచరులు 25 మంది నల్ల దుస్తుల్లో చిలుకూరు వచ్చి రంగరాజన్‌పై దాడి చేశారు. ప్రస్తుతం మణికొండలో ఉంటున్న వీరరాఘవరెడ్డి స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం కొప్పవరం'' అని డీసీపీ తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో మద్యం ధరలు పెంపు

**విశ్వంభర, హైదరాబాద్:** ఏపీలో మద్యం ధరలను పెంచుతూ ఎక్సైజ్ శాఖ నిర్ణయం తీసుకుంది. రూ.99కు అమ్మే బ్రాండ్, బీరు మినహా అన్ని కేటగిరీల్లో పెంపును అమలు చేయనుంది. దేశీయ తయారీ విదేశీ మద్యం, విదేశీ మద్యంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ (ఏఆర్ఈటీ) విధించనుంది. రిటైల్ విక్రయాలపై మార్జిన్‌ను ఇటీవల 14.5శాతం నుంచి 20శాతానికి పెంచిన విషయం తెలిసిందే.

బాటిల్‌పై రూ.10 మాత్రమే పెంచాం: ఎక్సైజ్‌శాఖ కమిషనర్

మద్యం ధరల్లో మార్పుపై అసత్య ప్రచారం జరుగుతోందని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ధర రూ.15, రూ.20 పెరిగినట్లు అసత్య ప్రచారం జరుగుతోందనీ.. పెరిగిన ధర 10 రూపాయలేనన్నారు. బ్రాండ్, సైజ్‌తో సంబంధం లేకుండా బాటిల్‌పై రూ.10 మాత్రమే పెంచినట్లు స్పష్టం చేశారు. రూ.99 మద్యం బాటిల్, బీరు ధరల్లో ఎలాంటి పెరుగుదల లేదన్నారు. ధరలను మద్యం షాపులన్నీ ప్రదర్శించాలని ఆదేశించినట్లు చెప్పారు.

తెలంగాణలో పెరిగిన బీర్ల ధరలు

హైదరాబాద్: తెలంగాణలో బీర్ల ధరలను ప్రభుత్వం సవరించింది. బీర్ల ధరలపై 15 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు మంగళవారం నుంచి అమల్లోకి రానున్నాయి. జస్టిస్ జైస్వాల్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా ధరలు పెంచారు.

## రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండొద్దు..

**విశ్వంభర, అమరావతి:** ఎస్ఎల్‌బీసీ సమావేశంలో బ్యాంకర్లకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర విజన్2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో దర్యాప్తు సంస్థలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు.''ప్రజల ఆహార అలవాట్లు చాలా మారాయి. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ వస్తోంది. హార్టికల్చర్, ప్రకృతి సాగుకు బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఉండకూడదు. అన్నదాతల బాగు కోసం బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి. ఎంఎస్ఎంఈ రుణాలను కేంద్రం సులభతరం చేసింది. గత ప్రభుత్వ ఆక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి. పీఎం సూర్యఘర్ కింద ఏడాదిలో 20లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ లక్ష్యం' అన్నారు.

## ప్రయాగ్‌రాజ్‌లో రాష్ట్రపతి ముర్ము..

### హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పర్యటిస్తున్నారు. అక్కడ జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళాలో పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్న ముర్ము.. అక్కడ త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన విషయం తెలిసిందే. తాజాగా హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముర్ము వెంట యూపీ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితర అధికారులు ఉన్నారు. సోమవారం ఉదయం ప్రయాగ్‌రాజ్‌కు చేరుకున్న రాష్ట్రపతి ముర్ము అక్కడి నుంచి మహాకుంభమేళా ప్రాంతానికి చేరుకున్నారు. త్రివేణీ సంగమ ప్రాంతంలో పడవలో విహరించారు. ఈ సందర్భంగా సంగమం వద్ద వలస పక్షులకు ఆహారం అందించారు. అనంతరం గంగా, యమునా, సర్వసతీ నదులు కలిసే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు ప్రార్థనలు చేశారు.



# తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన



**విశ్వంభర, కొడంగల్:** కొడంగల్ ఎమ్మెల్యే పదవికి సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు నిరసన దీక్షలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లగచర్ల, రోటిబండతండా, హకీమ్‌పేట్, పోలేపల్లి, పులిచెర్లకుంటతండా రైతులను కేటీఆర్ కలిశారు. అంతకు ముందు కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేట మండలం తున్కిమెట్ల వద్ద బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికాయి. రైతు దీక్షలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సర్కారు తెలంగాణలోని 25శాతం రైతులకు రుణమాఫీ ఇంకా జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.73వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు.

ఉప ఎన్నిక వస్తే నరేందర్‌రెడ్డి విజయం ఖాయం

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.17,500 బాకీ ఉందన్నారు. ఈ మొత్తం త్వరలోనే చెల్లించేలా చూస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కొడంగల్‌లో ఉప ఎన్నిక వస్తే బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం తథ్యమని దీమా వ్యక్తం చేశారు. కొడంగల్‌లో ఉప ఎన్నిక వస్తే రేవంత్‌ను ఓడిద్దామని ప్రజలు చూస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిందేనన్నారు. ఉప ఎన్నికలు వస్తే తాము ప్రచారం చేయబోమన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50వేల ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తాను రైతు నిరసన దీక్షకు వస్తున్నట్లుగా లేదని.. కొడంగల్‌లో ఉప ఎన్నిక వచ్చి రేవంత్ రెడ్డి ఓడిపోయి పట్నం నరేందర్ రెడ్డి గెలిచాక చేసే విజయోత్సవ ర్యాలీకి వచ్చనా అన్నట్లుగా ఉందన్నారు. రేవంత్‌కు దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు.

**రాజీనామా చేస్తా..**

రేవంత్‌రెడ్డి సర్కారు వందశాతం రుణమాఫీ ఏ గ్రామంలోనైనా జరిగిందని రుజువు చేస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. అనుముల అన్నదమ్ముల కోసం, అదానీ కోసం, అల్లుడి కోసమే కొడంగల్ నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించేలా రేవంత్ అరాచకాలు చేస్తున్నాడని మండిపడ్డారు. తన మనుషుల కోసం కోట్ల విలువైన భూములను దోచిపెట్టేందుకే లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అల్లుడికి కట్నం కింద ఇవ్వడానికే లగచర్ల భూములకు రేవంత్ సూటి పెట్టిండడని విమర్శించారు.

దుర్యోధనుడిలా రేవంత్ అరాచకాలు..

కౌరవరాజు దుర్యోధనుడిలా సంవత్సర కాలంగా అరాచకాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎదురొడ్డి కొడంగల్ ఆడబిడ్డలు అన్నదమ్ములు పోరాడుతున్నారన్నారు. సంవత్సర కాలంగా లగచర్ల, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం నడుస్తుందని.. 14 నెలల పదవీకాలంలో రైతులు, మహిళలు, వృద్ధులు, యువత కోసం రేవంత్‌రెడ్డి ఏ ఒక్క పని కూడా చేయలేదని మండిపడ్డారు. లగచర్ల భూములు తొండలు గుడ్లు పెట్టనవి అని రేవంత్ అబద్ధాలు చెప్పిండని.. ఎక్కడ చూసిన పచ్చని పంటపొలాలు ఉన్నాయని తెలిపారు. లంబాడి ఆడబిడ్డలు గడప దాటి బయటకు రారని.. అలాంటి వాళ్లు ఢిల్లీకి వెళ్లి న్యాయం కోసం అడిగేంత దుర్మార్గంగా రేవంత్ వ్యవహరించాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎకరానికి రూ.70 లక్షలు విలువ చేసే భూములను రూ.10 లక్షలకే గుంజుకోవాలని చూశారని.. ఎదురు తిరిగిన రైతులపై అక్రమంగా కేసులు బనాయించారని మండిపడ్డారు.

**శివంగిలా ఢిల్లీలో జ్యోతి లడాయి..**

కొడంగల్ రైతుల కోసం పట్నం నరేందర్ రెడ్డి జైలుకు వెళ్లిండని.. అర్ధరాత్రి పోలీసులను ఊరు మీదికి పంపి లంబాడి ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి అవమానించాడన్నారు. లగచర్ల జ్యోతి శివంగిలాగా ఢిల్లీలో లడాయి చేసిందని.. బంజారా ఆడబిడ్డల పోరాటంతోనే లగచర్ల రైతులకు న్యాయం జరిగిందన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని తెలంగాణ సమాజం ఎదురు చూస్తుందన్నారు. అడ్డిమారి గుడ్డి దెబ్బలాగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండని.. రేవంత్‌ది రేషం లేని బతుకని.. లంకెబిందెలు ఉన్నాయి అనుకొని అడ్డమైన హామీలు ఇచ్చానని చెప్పుకుంటున్నాడని విమర్శలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. ఎకరానికి రూ.15 వేల సాయం చేస్తామని హామీ ఇచ్చి రూ.12 వేలు ఇస్తామంటున్నందుకు రేవంత్‌రెడ్డిపై చీటింగ్ కేసు పెట్టాలన్నారు.

**రూ.5లక్షల పరిహారం ఇస్తాం..**

రుణమాఫీపై తాను గతంలోనే చాలెంజ్ చేశానని.. ఇప్పుడు కొడంగల్ గడ్డపై నుంచి సవాల్ చేస్తున్నానన్నారు. కల్వకుర్తి పక్కనే వెల్దండలో ఉన్న రేవంత్ సొంత భూముల్లో ఫార్మా కంపెనీలు పెట్టాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారానికి తోడు బీఆర్ఎస్ ఒక్కో ఎకరానికి రూ.5లక్షల చొప్పున పరిహారం కలిపి ఇస్తుందన్నారు. తెలంగాణ నీ తాత జాగీర్ కాదని.. కేసీఆర్ ఉన్నంత కాలం ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తే వాళ్ల పక్షాన కొట్లాడుతామన్నారు. దామరగిద్ద తండా రైతుల కోసం కూడా పోరాడుతామని.. రూ.4,350 కోట్లతో కొడంగల్‌కు నీళ్లు తెస్తానని చెప్పుకుంటున్నాడని.. ఆ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు.. కావాల్సిన మనుషులకు కమిషన్ ఇవ్వడానికి తప్ప కొడంగల్ ప్రజల కోసం ఏమాత్రం కాదన్నారు.

## ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో..

### కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉంది



**విశ్వంభర, జగిత్యాల :** ఐఫోన్‌కు చైనా ఫోన్‌కు ఎంత తేడా ఉందో.. కేసీఆర్, రేవంత్‌కు అంతే తేడా ఉందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చైనా ఫోన్ చూడడానికే బాగుంటుంది.. కానీ సరిగ్గా పనిచేయదన్నారు. మాటలు చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని బురిడీ కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏ కులంలో ఎంత జనాభా ఉన్నారో లెక్కలు ఎందుకు బయటపెట్టడం లేదు? అంటూ ప్రశ్నించారు. జగిత్యాలలో కవిత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తూతూమంత్రంగా మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాలతో సమావేశం పెట్టారని.. స్వయంగా ముఖ్యమంత్రి ఎందుకు సమావేశమవ్వడం లేదు ? ప్రశ్నించారు. బీసీ ఉద్యమం చేస్తున్న నాయకులతో ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం బీసీలను అవమానించడమేనన్నారు.బీసీ కుల సంఘాలతో ముఖ్యమంత్రి చర్చలు జరపాలని.. 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే వరకు ఉద్యమం ఆగదరన్నారు. మరో తెలంగాణ పోరాటం తరహా పోరాటానికి బీసీలంతా సిద్ధంగా ఉండాలని.. తప్పుడు జనాభా లెక్కలు చెప్పడంతో బీసీ సమాజం అట్టుడుకుతోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే బీసీ కుల సంఘాలతో చర్చలు జరపాలని.. 52 శాతం బీసీలు ఉన్నారని 2014లోనే కేసీఆర్ లెక్క తేల్చారని.. కానీ లెక్కపెట్టడం కూడా రాని రేవంత్ రెడ్డి సర్కారు తప్పుడు లెక్కలు చెబుతోందన్నారు. బీసీల సంఖ్యను తక్కువ చూపించడం శోచనీయమన్నారు. ఈ తప్పుడు లెక్కలు చెప్పి రాహుల్ గాంధీ పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించారని.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి బిల్లు ఎందుకు పెట్టడం లేదు ? అంటూ నిలదీశారు. 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని.. ఎండిపోయిన పొలాలను చూపిస్తూ రైతులు బాధపడుతున్నారన్నారు. ఎండిన పంటపొలాలను చూస్తుంటే కన్నీళ్లు వచ్చే పరిస్థితి కేసీఆర్‌పై అక్కసుతో మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని.. రైతులను నీళ్లించే తెలివి లేదంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షను పక్కనపెట్టి సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆడపిల్లలు స్కూటీలు ఇస్తామన్నారని.. మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి ఇంకా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్నచూపు చూస్తున్న రేవంత్ రెడ్డికి కాలం గుణపాఠం చెబుతుందన్నారు. రేవంత్ రెడ్డి తప్పులను ప్రజలు లెక్కిస్తున్నారని.. తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అర్హులకు వెంటనే ఇండ్లు ఇవ్వాల్సిందేనన్నారు. రేషన్ కార్డులను ఎందుకు జారీ చేయడం లేదు ? మండిపడ్డారు. రుణ మాఫీ ఎక్కడా కూడా సంపూర్ణంగా కాలేదని.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరారన్నారు. అయినా కూడా మనోధైర్యంతో కార్యకర్తలు చెక్కుచెదరలేదని.. ఉప ఎన్నిక వస్తే జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ లేకుండా పోతుందన్నారు.

## ఇదేం వింత వాదన? చట్టాలు, రూల్స్ మార్చి

# జగన్‌కు సమయం ఇవ్వలేం కదా!: ఏపీ స్పీకర్



**ఢిల్లీ:** అసెంబ్లీకి రాకుండా ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడితే.. ప్రభుత్వం, మంత్రులు అసెంబ్లీలో సమాధానం చెప్పాలని వైకాపా నేతలు అనడం వింతగా ఉందని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. భారతదేశంలో ఎక్కడైనా ఇలాంటిది ఉందా? చట్టాలపై అవగాహన ఉండే మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబుకు ఇచ్చినంత సమయమే తనకూ కావాలని జగన్ అడుగుతున్నారన్న ఆయన.. ఏ రూల్ ప్రకారం ఇవ్వాలి? ఎందుకు ఇవ్వాలని నిలదీశారు. సోమవారం మధ్యాహ్నం దిల్లీలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. అసెంబ్లీ హాలులో ఈ నెల 22 నుంచి రెండు రోజుల పాటు ఎమ్మెల్యేలకు నిర్వహించే ఓరియంటేషన్‌కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆహ్వానించారు. అనంతరం అనంతరం ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడారు. ''జగన్ ప్రతిపక్ష నేత కాదు. ఆ హోదాకు తగిన సంఖ్యా బలం వైకాపాకు లేదనేది జగమెరిగిన సత్యం. కానీ, అది జగన్‌కు తెలియకపోవడమే బాధాకరం. చట్టాలు, రూల్స్ జగన్ తెలుసుకోవాలి. చట్టాలు, నిబంధనలు మార్చి జగన్‌కు సమయం ఇవ్వలేం కదా!' అని చురకలంటించారు. ''అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవచ్చు. ఫలానా కారణం వల్ల సభకు రాలేకపోతున్నానని స్పీకర్‌కు లేఖ ఇవ్వాల్సి ఉంటుంది. సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుంది. వైకాపాలో మిగతా ఎమ్మెల్యేలకు మాట్లాడే అవకాశం జగన్ ఇవ్వాలి. వారి వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకొనే అవకాశం కల్పించాలి. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్, వైకాపా ఎమ్మెల్యేలను కోరుతున్నా. అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదు'' అని స్పష్టం చేశారు.

## తిరుమల కల్తీ నెయ్యి కేసులో

# నిందితులు ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారు: సిట్

విశ్వంభర, తిరుమల: తిరుమల కల్తీ నెయ్యి సరఫరా కేసు విచారణలో సిట్ వేగం పెంచింది. ఈ కేసులో అరెస్టయిన నలుగురు నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలను వెల్లడించింది. నిన్న అరెస్టు చేసిన నలుగురినీ ఏ2 నుంచి ఏ5గా చేర్చింది. అలాగే, ఏ8గా వైష్ణవి డెయిరీ సీఈవో సబల్ షమీముల్లాఖాన్‌ను పేర్కొంది. అయితే, ఈ కేసులో ఆధారాలను చెరిపివేసేందుకు నిందితులు తమ ఫోన్లు ధ్వంసం చేసి కొత్తవి కొన్నారని సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ వెల్లడించింది. పైగా, ఫోన్లు పోయాయని తప్పుడు సమాచారం ఇచ్చారని రిపోర్టులో తెలిపింది. బోలేబాబా డెయిరీ ఉద్యోగులను అజ్ఞాతంలోకి పంపారని సిట్ వెల్లడించింది. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలు అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడించింది. నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకున్నా ఈ రెండు డెయిరీలు టెండర్లలో పాల్గొన్నాయని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. బోలేబాబా డెయిరీ నెయ్యిని తమ పేరు మీద తితిదేకు ఇచ్చాయనీ.. కమీషన్ తీసుకొని బోలేబాబా డెయిరీ అందించిన నెయ్యిని తితిదేకు చేరవేశాయని పేర్కొంది. నిందితులు విచారణకు సహకరించలేదని తెలిపింది. మరోవైపు, ఈ వ్యవహారంలో మిగతా వారి ప్రమేయంపై ఆరా తీస్తున్న సిట్.. కీలక ఆధారాలతో త్వరలో మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉంది. నిన్న అరెస్టు చేసిన నలుగురు నిందితులను పది రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది.



## దస్తగిరి బ్యారక్‌లోకి చైతన్యరెడ్డి వెళ్లాడా.. లేదా?

### బీటెక్ రవిని ప్రశ్నించిన విచారణ అధికారి



**విశ్వంభర, అమరావతి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో దస్తగిరికి బెదిరింపులపై తెదేపా నేత బీటెక్ రవిని ఆన్‌లైన్ ద్వారా విచారణ అధికారి రాహుల్ శ్రీరామ్ ప్రశ్నించారు. గతంలో కడప జైల్లో దస్తగిరి, బీటెక్ రవి ఎదురెదురు బ్యారక్స్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే బీటెక్ రవిని విచారించారు. దస్తగిరి బ్యారక్‌లోకి చైతన్యరెడ్డి వెళ్లాడా లేదా? అని ప్రశ్నించారు. దస్తగిరి బ్యారక్‌లోకి చైతన్యరెడ్డి వెళ్లడం తాను చూశానని సదరు అధికారికి రవి తెలిపారు. చైతన్య రెడ్డి రావడంపై ఆ రోజు జైలు సిబ్బందిని ప్రశ్నించానన్నారు. ఈ మేరకు రవికి రాహుల్ శ్రీరామ్ ఆన్‌లైన్‌లో పలు ప్రశ్నలను పంపి సమాధానాలు తీసుకున్నారు. ఇప్పటికే ఈ కేసులో చైతన్యరెడ్డి, జైలు సూపరింటెండెంట్ ప్రకాశ్, జైలు సిబ్బందిని ప్రశ్నించారు.

## బడ్జెట్‌లో లేనివాటికీ కేంద్రం సాయం చేస్తోంది: ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



**ఢిల్లీ:** విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై సీఎం చంద్రబాబుప్రత్యేక దృష్టి పెట్టారని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. కేంద్రం నుంచి 8 నెలల్లోనే రూ.లక్షల కోట్ల నిధులు వచ్చాయని అన్నారు. ఢిల్లీలో టీడీపీ ఎంపీలు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బడ్జెట్‌లో లేనివాటికి సైతం కేంద్రం సాయం చేస్తోందని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. వికసిత్ భారత్‌లో ఏపీ ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు.''ఏపీ ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని నీతి ఆయోగ్ చెప్పింది. 2023 నాటికి రెవెన్యూ గ్రోత్ చాలా పడిపోయింది. 201419 మధ్య రూ. వందలో రూ.59 ఖర్చు పెట్టాం. అదే 201924 మధ్య రూ.వందలో రూ.22.54 మాత్రమే ఖర్చు పెట్టారని నీతిఆయోగ్ తెలిపింది. ఏపీ పరిస్థితి మెరుగుపర్చేందుకు కృషి చేయాలని, విద్యాప్రమాణాలు పెంచే స్టార్స్ కార్యక్రమంలో ఏపీని కూడా చేర్చాలని కేంద్రాన్ని కోరాం. నదుల అనుసంధానానికి నిధులు ఇవ్వాలని కోరాం'' అని వివరించారు.

## ఢిల్లీలో అక్రమ నివాసం ఉంటున్న 16 మంది విదేశీయుల డిపోర్టేషన్

**ఢిల్లీ:** దేశ రాజధానిలో అక్రమంగా మకాం వేసిన కొంతమంది విదేశీయులను భారత ప్రభుత్వం వెనక్కి పంపించింది. వీసా గడువు ముగిసినప్పటికీ ఢిల్లీలోని ద్వారకా ప్రాంతంలో నివాసం ఉంటున్న 16 మందిని గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. వీరిలో బంగ్లాదేశ్‌కు చెందిన వారు ఐదుగురు, నైజీరియా తొమ్మిది, గినియా, ఉజ్బెకిస్థాన్‌లకు చెందినవారు ఒకరు చొప్పున ఉన్నట్లు తెలిపింది. వీరిని డిటెన్షన్ కేంద్రాలకు తరలించి అక్కడ నుంచి వారి స్వదేశాలకు పంపించినట్లు పేర్కొంది. ఇందులో బంగ్లాదేశ్‌కు చెందిన ఓ కుటుంబం ఉండగా.. వీరిలో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపింది.



## నేడు స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటాపై మీడియా సమావేశం



**విశ్వంభర, హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో వైశ్యుల వాటా పై సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో వైశ్యులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్త ఓ ప్రకటనలో తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి మందకృష్ణ బహిరంగ లేఖ



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలు ఉన్నాయన్నారు. లోపాల వల్ల కొన్ని కులాల హక్కులు ప్రమాదంలో పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నివేదికపై చర్చించి సూచనలు ఇచ్చేందుకు సీఎంను కలవాలనుకుంటున్నట్లు లేఖలో తెలిపారు. సాధ్యమైనంత త్వరలో సీఎం విలువైన సమయాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

## తెలంగాణలో రాగల మూడు రోజులపాటు అధిక ఉష్ణోగ్రతలు: వాతావరణ శాఖ



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో సాధారణం కన్నా రెండు నుంచి నాలుగు డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. మెదక్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు వాతవారణ శాఖ అధికారి రవీంద్రకుమార్ వెల్లడించారు. హైదరాబాద్‌లో 32 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు. మూడు రోజులపాటు తూర్పు, ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు నాలుగు డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఈ ఏడాది ఒకటి, రెండు డిగ్రీల హెచ్చుదల కనిపిస్తోందని చెబుతున్నారు.

## హైదరాబాద్‌లో 'మృతదేహానికి చికిత్స'

### ఘటనపై మంత్రి దామోదర రాజనర్సింహ సీరియస్


**విశ్వంభర, హైదరాబాద్:** నగరంలోని మదీనాగూడ సిద్ధార్థ ఆస్పత్రి తీరుపై తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో రెండు రోజులు మృతదేహానికి చికిత్స చేసినట్లు మీడియాలో వచ్చిన కథనాలపై మంత్రి స్పందించారు. మంత్రి దామోదర ఆదేశాల మేరకు ఆరోగ్యశాఖ అధికారులు ఆస్పత్రికి చేరుకొని తనిఖీలు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అధికారులు, వైద్యులు బృందం ఆస్పత్రిలో తనిఖీలు చేస్తున్నారు.

## బీటెక్ విద్యార్థినిపై అత్యాచారం..

### నిందితులకు 14 రోజుల రిమాండ్

**విశ్వంభర, విజయవాడ:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాల వద్ద ఇంజినీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పరిటాల గ్రామానికి చెందిన నిందితులు షేక్ గాలి సైదా అలియాస్ సిద్ధూ, షేక్ హుస్సేన్, చింతల ప్రభు కుమార్‌ను నందిగామలోని పీడీఎం కోర్టులో హాజరు పరిచారు. ఈ వ్యవహారంలో నిందితులకు జడ్జి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు వీరిని సబ్ జైలుకు తరలించారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన రాజస్థాన్ మాజీ డిప్యూటీ సీఎం



**విశ్వంభర, హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజస్థాన్‌మాజీ డిప్యూటీ సీఎం సచిన్‌పైలట్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్ఛం అందించారు. అయితే ఉదయమే రాజస్థాన్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సచిన్‌పైలట్‌ను కాంగ్రెస్‌నేతలు కలిశారు. హైదరాబాద్‌శివారు రా మోజీ ఫిలింసిటీలో రాజస్థాన్‌టెంపుల్ నిర్మించినట్లు తెలిసింది. సదరు ఆలయాన్ని వీక్షించేందుకే సచిన్‌పైలట్ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలోనే సచిన్‌పైలట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ప్రభుత్వ విప్‌ఆదిశ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

### శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో

# సామాన్య భక్తులకే పెద్దపీట..

### అధికారులకు ఏపీ మంత్రుల ఆదేశం

విశ్వంభర, శ్రీశైలం : మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైల మహాక్షేత్రానికి వచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని దేవస్థానం అధికారులను, జిల్లా అధికారులను ఏపీ మంత్రుల బృందం ఆదేశించింది. భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకునే సమయంలో తొక్కిసలాట లేకుండా సంతృప్తికరంగా దర్శించుకునేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. సోమవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్‌రూంలో ఏపీ మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అనగాని సత్య ప్రసాద్, వీ అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ జీ రాజకుమారి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, దేవదాయశాఖ కమిషనర్ కే రామచంద్రమోహన్, ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సీవిష్ణు చరణ్, ఉత్సవాల అధికారి చంద్రశేఖర్ ఆజాద్, ఈఓ ఎం శ్రీనివాసరావుతో కలిసి మహాశివరాత్రి ఏర్పాట్లపై విస్తృత సమీక్షా సమావేశం నిర్వహించారు. వసతుల కల్పనా ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి తొక్కిసలాటలు లేకుండా భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనమయ్యేలా పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఆ మేరకు వసతులు కల్పించాలని దేవస్థాన అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. పలు దేవాలయాల బ్రహ్మోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, వైభవంగా నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది 30 శాతం అధికంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలన్నారు.




రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రతి భక్తునికి స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హోల్డింగ్ ఏరియా, పార్కింగ్ ప్రాంతాలు సక్రమంగా గుర్తించి పార్కింగ్ ప్రాంతం నుండి ఉచితంగా మినీ వాహనాల ఏర్పాట్లు, దేవాలయం వద్దకు భక్తులను చేర్చేలా ఉండాలని సూచించారు. 11 రోజుల మహాశివరాత్రి కార్యక్రమాలలో క్యూ లైన్ నందు భక్తులకు పాలు, మంచినీరు, బిస్కెట్లు అల్పాహారం పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. పసిపిల్లలు కలిగిన వారికి క్యూ లైన్‌లో ఉన్న మహిళలకు పాలు బిస్కెట్లు అందిస్తామని తెలిపారు.

మహాశివరాత్రి పర్వ దిన వేడుకలు జరిగే 24, 25, 26,27 తేదీల్లో క్యూలైన్లలో వచ్చిన భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం అంద జేయాలని దేవస్థానం అధికారులను మంత్రి రామనారాయణ రెడ్డి ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు ఆరు డ్రోన్ కెమెరాలను పోలీసు అధికారులకు ఇచ్చేందుకు దేవదాయశాఖ సిద్ధంగా ఉందని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా ఎస్పీకి సూచించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పర్యవేక్షించేందుకు అవసరమైన మోటార్ వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

40 కి.మీ మేర పాదయాత్రతో వచ్చే భక్తులకు స్థానిక చెంచుగూడాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి మంచినీరు, బిస్కెట్లు తదితర వసతులు కల్పించాలని అటవీశాఖ అధికారులను మంత్రి రామనారాయణ రెడ్డి ఆదేశించారు. అటవీ చెక్‌పోస్టులను, దేవదాయశాఖ చెక్ పోస్టులలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఉచితంగా వాహనాలను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ,పోలీస్, దేవదాయ శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రముఖుల దర్శనాలకు టైంస్లాట్ ఏర్పాటు చేయాలన్నారు. ఎంఎల్ఏ రాజశేఖర రెడ్డి సూచనలు ఆహ్వానించదగినవని అన్నారు.

ఈ సమావేశంలో ముందుగా దేవస్థానం ఈఓ ఎం శ్రీనివాసరావు పవర్‌పాయింట్ ప్రెంజెటేషన్ ద్వారా శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను విపులంగా వివరించారు. సోమవారం ఉదయం దేవదాయశాఖ కమీషనర్, రామచంద్రమోహన్, జిల్లా కలెక్టర్ జీ రాజకుమారి, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఎస్ ఎస్ చంద్రశేఖర అజాద్ తదితరులు భక్తుల క్యూలైన్లు, పాగాలంకరణ ఏర్పాట్లు, కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## శుద్ధ జలాలు లేవు.. కానీ, సైకిల్ ట్రాక్‌లా?: సుప్రీం కోర్టు



**ఢిల్లీ:** సైకిళ్ల కోసం దేశంలో ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేయాలంటూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఈ అభ్యర్థనపై కాస్త మండిపడింది. మురికివాడలోని ప్రజలకు తాగేందుకు శుద్ధ జలాలు లేవని.. అలాంటిది సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్‌లు కావాలని కోరుకుంటున్నారా అంటూ వ్యాఖ్యానించింది. అనేక రాష్ట్రాల్లో రోడ్లపై సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్‌లు ఉన్నాయని.. దేశవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని కల్పించాలంటూ ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం.. "ఒకసారి మురికివాడకు వెళ్లి చూడండి. వారి పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోండి. కనీస సౌకర్యాలు ఉన్నాయో లేవో చూడండి. ప్రజలకు ఇళ్లు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాల వద్ద డబ్బు లేదు. తాగేందుకు శుద్ధ జలాలు లేవు. అలాంటిది సైకిల్ ట్రాక్‌ల గురించి పగటి కలలు కంటున్నారు" అని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది.

"మనం ఎలాంటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. వాటిపై ఒకసారి పరిశీలన చేసుకోవాల్సి అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉద్దేశాన్ని గుర్తు చేసుకోండి. తాగేందుకు సరైన నీటి సౌకర్యం లేదు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. కానీ, మీకు మాత్రం సైకిల్ ట్రాక్‌లు కావాలా..?" అంటూ సుప్రీం కోర్టు ప్రశ్నించింది.

## అర్చకుడు రంగరాజన్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఫోన్



**విశ్వంభర, హైదరాబాద్:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై దాడి ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిస్పందించారు. ఈ మేరకు రంగరాజన్‌కు ఫోన్ చేసి పరామర్శించారు. ఘటనపై ఆరా తీసిన సీఎం.. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

**రంగరాజన్‌పై దాడిని ఖండించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన పూజారిపై జరిగిన దాడిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అర్చక వృత్తిలో ఉన్న వ్యక్తిపై దాడి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో దాడులకు స్థానం లేదన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ దాడిని తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**అర్చకుడు రంగరాజన్‌పై దాడి వెనుక కారణాలేంటో నిగ్గుతేల్చండి: పవన్**

అమరావతి: చిలుకూరు ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై జరిగిన దాడిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌స్పందించారు. ఈ దాడి దురదృష్టకరమన్నారు. ఇది ఒక వ్యక్తిపై కాదు.. ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్పందించారు.

"చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధానార్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యా. ఇది దురదృష్టకరమైన ఘటన. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. దీన్ని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలి. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు.. పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమంటూ వెళ్లిన ఒక మూక ఆయనపై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలేంటో పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి" అన్నారు.

"సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ గారు నాకు అందించారు. టెంపుల్ మూమెంట్ అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో తెలియజేశారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. ఆయనపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి" అని పేర్కొన్నారు.

## చివరిరోజు నామినేషన్ల వెల్లువ


విశ్వంభర, హైదరాబాద్ : రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఘట్టం సోమవారం ముగిసింది. చివరి రోజు కావడంతో దరఖాస్తులు వెల్లువెత్తాయి. అత్యధికంగా కరీంనగర్‌నిజామాబాద్‌ఆదిలాబాద్‌మెదక్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి 51 మంది నామినేషన్లు వేయగా, ఇదే నియోజకవర్గం ఉపాధ్యాయ స్థానానికి 8 మంది నామినేషన్లు దాఖలుచేశారు. మొత్తం గ్రాడ్యుయేట్ స్థానానికి 100, టీచర్స్ స్థానానికి 17 నామినేషన్లువచ్చినట్లు రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి తెలిపారు. నల్లగొండవరంగల్ ఖమ్మం టీచర్స్ నియోజకవర్గం నుంచి చివరి రోజు 18 నామినేషన్లతో కలిపి మొత్తం 23 నామినేషన్లు వచ్చినట్టు రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి వెల్లడించారు. మూడు స్థానాలకు కలిపి మొత్తం 140 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా, అదేరోజు సాయంత్రం బరిలో ఉండే అభ్యర్థుల సంఖ్య తేలనున్నది. 27న పోలింగ్ జరుగనున్నది. కాగా, నామినేషన్ల దాఖలుకు సోమవారం చివరిరోజు కాగా వందలాది మంది అనుచరులతో తరలివచ్చి అభ్యర్థులు నామినేషన్ల వేశారు.

కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఘర్షణ..

నామినేషన్ల చివరిరోజు కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ పట్టభద్రుల అభ్యర్థి వీ నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయడానికి మంత్రులతో కలిసి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అదే సమయంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేసి వెనుదిరిగారు. కలెక్టరేట్ ప్రధాన ద్వారం దాటుతుండగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వాహనంలోకి వెళ్తుండగా పోలీసులు అడ్డు చెప్పారు. అక్కడే ఉన్న రవీందర్‌సింగ్ జోక్యం చేసుకుని తమ వాహనాలు అనుమతించకుండా, మంత్రుల వాహనాలు ఎలా అనుమతించారంటూ పోలీసులను ప్రశ్నించారు. దీంతో కొద్దిసేపు పోలీసులు, రవీందర్‌సింగ్ మద్దతుదారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది.

## హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం..

### కూల్చివేతలపై సీరియస్ వార్నింగ్



**విశ్వంభర, హైదరాబాద్:** కూల్చివేతల్లో ఎందుకంత హడావుడి చేస్తున్నారని, నోటీసులిచ్చి తగిన వివరణ ఇచ్చే దాకా ఆగకుండా కూల్చాల్సిన అవసరం ఏముందని హైడ్రా అధికారులను హైకోర్టు ప్రశ్నించింది. సెలవు దినాలలో కూల్చివేతలు చేపట్టడమేంటని ప్రశ్నించింది. ఎన్నిసార్లు చెప్పినా మారరా అని హైడ్రా అధికారులపై హైకోర్టు మండిపడింది. హైడ్రాపై ఇక కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక చేస్తున్నట్లు హైకోర్టు జస్టిస్ లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడాలోని ఆదివారం పలు అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. ఈ కూల్చివేతలు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ బాల్‌రెడ్డి అనే వ్యక్తి అత్యవసరంగా హైకోర్టులో హౌస్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశాడు. పిటిషన్‌ను జస్టిస్ కే లక్ష్మణ్ నేతృత్వంతలోని బెంచ్ విచారించింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ శుక్రవారం నోటీసులు ఇచ్చి శనివారమే వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశించారన్నారు. ఆ తర్వాత వివరణ తీసుకోకుండానే హడావుడిగా ఆదివారమే కూల్చివేతలు చేపట్టారని తెలిపారు. నోటీసులు జారీచేశాక ఆధారాలు సమర్పించి, వివరణ ఇవ్వడానికి గడువు ఇవ్వలేదని అలోపే కూల్చివేతలు చేపట్టడం దారుణమన్నారు.




## తిరుమలను దర్శించుకున్న ఏపీ హైకోర్టు సీజే

**విశ్వంభర, తిరుమల :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ధీరజ్ సింగ్ ఠాకూర్ తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. నిన్న తిరుమల శ్రీ పద్మావతి విశ్రాంతి గృహానికి చేరుకున్న ఆయనకు టీటీడీ అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. సోమవారం తెల్లవారుజామున జస్టిస్ తిరుమలలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు పూజలు అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశ్వీరచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు శాలువాతో సన్మానించారు.

**తిరుమలలో భక్తుల రద్దీ..**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 84,536 మంది భక్తులు దర్శించుకోగా 25,890 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.67 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 27 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 15 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వెల్లడించారు.

## ఎన్నికల కోడ్‌తో ఆర్టీసీ కార్మికుల చర్చలు వాయిదా



**విశ్వంభర, హైదరాబాద్:** ఆర్టీసీ కార్మికుల డిమాండ్లపై చర్చలకు పిలిచిన ప్రభుత్వం ఎన్నికల కోడ్‌పేరుతో చర్చలు వాయిదా వేసింది. సోమవారం కార్మిక భవన్ వెళ్లిన కార్మిక సంఘాల నేతలు రెండు గంటల పాటు వేచి చూడక తప్పలేదు. చర్చలకు హాజరైతామని చెప్పిన ఆర్టీసీ యాజమాన్యం అటువైపు రాకపోవడంపై జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఎన్నికల కోడ్ ఉందని తెలిసిన ఎందుకు చర్చలకు ఆహ్వానించారని, మండలి ఎన్నికల నోటిఫికేషన్ ఇంతకు ముందే వచ్చిన సంగతి వారికి తెలియదా అంటూ ప్రశ్నించారు. ఉద్దేశ్యం పూర్వకంగా ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని, ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత చర్చలు తేదీలు ఖరారు చేస్తామని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు మూడు రోజుల్లో చర్చలకు రాకుంటే సమ్మె బాట తప్పదని సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఉద్యోగులను బెదిరింపులకు గురి చేయాలనే కుట్రలు చేస్తుందని, తాము ఇచ్చిన డిమాండ్లు అమలు చేసేవరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ స్కిల్‌యూనివర్సిటీకి నిధులు ఇవ్వలేం




**ఢిల్లీ:** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు నిధులు ఇవ్వలేమని కేంద్రం స్పష్టం చేసింది. సోమవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి స్కిల్‌యూనివర్సిటీ అంశాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తోందని ఎంపీ తెలిపారు. అయితే ఇందుకోసం తగిన నిధులు సమకూర్చే ప్రతిపాదన ఏదైనా కేంద్ర ప్రభుత్వం నుంచి ఉందా? అని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. ఎంపీ చామల ప్రశ్నకు బదులిచ్చిన కేంద్రమంత్రి జయంత్ చౌదరి.. స్కిల్ యూనివర్సిటీకి తాము నిధులు ఇవ్వలేమని స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే స్కీమ్‌ఏదీ కూడా కేంద్రం పరిధిలో లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇతర స్కీమ్ల ద్వారా క్రెడిబిలిటీ కలిగిన సంస్థలకు సహకారం అందిస్తామని కేంద్రమంత్రి తెలిపారు.

విశ్వంభర V3 NEWS

# తెలుగుతల్లి కంఠాభరణం.. గాన గంధర్వుడు.. స్వర మాంత్రికుడు

- తరాలెన్ని మారినా తెలుగు పాటకు మా'స్టారు' ఘంటసాల
- నేడు ఆయన వర్ధంతి



రంగస్థల బాణీలు తెలుగు సినిమా పాటల్నీ, పద్యాల్నీ శాసిస్తున్న దశలో ఆయన నేపథ్య గాయకుడిగా అడుగుపెట్టారు. రస, భావాలను, రాగ, తాళాలను లాలిత్యంతో సమన్వయం చేస్తూ గళం విప్పారు. శాస్త్రీయ సంగీతాన్ని ఆలంబనగా చేసుకుంటూనే దేశీ కళారూపాల్ని అక్కున చేర్చుకుని, సినిమా పాటను వినూత్నమైన పోకడతో జనానికి చేరువ చేశారు. ఆయన కృషి ఫలితంగా 1945 నుంచి 1974 వరకు సుమారు మూడు దశాబ్దాల తెలుగు పాట తన పేరును 'ఘంటసాల'గా మార్చుకుంది. ఆయన ప్రభావం కొన్ని తరాల గాయకుల మీద బలమైన ముద్రను వేసింది. ఈ లోకానికి వీడ్కోలు పలికినప్పుడు ఘంటసాలకి కేవలం యాభై రెండేళ్లు! ఆయన గంధర్వ లోకానికి శాశ్వతంగా తరలిపోయి, నేటికి 51ఏళ్లు! తెలుగు సినిమా పాటపై ఏ నాటికీ చెదరని ఘంటసాల ఆనవాళ్లు! ఈనేపథ్యంలో నేడు ఆయన వర్ధంతి సందర్భంగా విశ్వంభర ప్రత్యేక కథనం..

ఆయన పాట వినని తెలుగువాడుండడు. ఆయన తెలుగువారి స్థిరాస్తి. ఘంటసాల మాస్టార్ గురించి,ఆయన స్వర మాధుర్యం గురించి కొత్తగా చెప్పుకోవడానికి ఏముంటుంది? ఇప్పటికే చాలా మంది పండితులు ఘంటసాలకు అక్షర స్వరాభిషేకం చేశారు. అయితే ఘంటసాల గాయకులుగా ఎంతటి లబ్ధ ప్రతిష్టులో సంగీత దర్శకుడిగా కూడా అంతటి ప్రతిభావంతులు.

గుడివాడకి చేరువలోని చౌటుపల్లి..1922 డిసెంబరు 4.. 'తరంగ' గానంలో పేరు మోసిన కుటుంబంలో జన్మించిన ఘంటసాలకి రాగ, తాళాలు తోబుట్టువులయ్యాయి. ఆయన బాల్యం వాటితోనే మొదలై, తండ్రి వీపు మీద మృదంగాన్ని పలకరిస్తూ వారి భుజం మీద ప్రయాణించింది. భజన కీర్తనలలో ఆయన లయ విన్యాసాలకు అనుగుణంగా ముచ్చటైన అడుగులు వేస్తూ 'భళా' అనిపించుకుని, 'బాల భరతుడు' అని ప్రశంసలందుకున్నారు. కౌమార దశలో స్త్రీ పాత్రలు వేస్తూ, నాటకాల్లో అద్భుతంగా పాటలు, పద్యాలూ పాడేవారు ఘంటసాల! ఆ నేపథ్యంలోనే శాస్త్రీయ సంగీతాన్ని నేర్చుకోవాలన్న తపన ఘంటసాలలో మొదలైంది.

ఆర్థిక పరిస్థితులు సహకరించకపోవటంతో ఉంగరాన్ని అమ్మేసి విజయనగరం చేరుకున్నారాయన. నీడ కోసం, కూడు కోసం నిత్య సమస్యల్ని ఎదుర్కొంటూనే, పట్రాయని సీతారామ శాస్త్రి వంటి పండితుల వద్ద సాధన చేశారు. సరస్వతి అనుగ్రహించింది కానీ, లక్ష్మీ కటాక్షం మోహం చాటేసింది. అలాగా 1942'క్విట్ ఇండియా' ఉద్యమం పిలిచింది. జైలు శిక్ష వేసింది. బయటకు వచ్చాక 1944లో సావిత్రితో మూడు ముళ్ల బంధం ఘంటసాల జీవితాన్ని మలుపు తిప్పింది. తమ అత్తవారి ఊరు పెద పులివర్రుకి చెందిన సుప్రసిద్ధ సినీ రచయిత సముద్రాల రాఘవాచార్యుల సలహా ఘంటసాలకి చెన్నపట్నం వైపు తోవ చూపించింది. ఏ తల్లి మొదటి కబళం ఆయన జోలిలో వేసిందో, ఆమె వాత్సల్య పూరితమైన భిక్ష ఆయనకు అష్టైశ్వరాలతో కూడిన భవిష్యత్తును ప్రసాదించిందో కానీ తెలుగువారికి మాత్రం కమనీయ స్వరాన్ని ప్రసాదించింది. అంతకు మించిన స్వరకల్పన పాండిత్యాన్నీ ఇచ్చింది. గాయకుడిగా ఆ పాటల టంకసాల ఎంత ప్రసిద్ధుడో ఓ స్వరకర్తగా కూడా అంతే సుప్రసిద్ధుడు. నేపథ్యగాయకుడిగా ఘంటసాల సినీరంగంలో అడుగుపెట్టిన తొలినాళ్లలో ఆయనకు పెద్దగా పోటీ లేదు. అప్పుడున్నవాళ్లు కొద్ది మందే! ఎం.ఎస్.రామారావు, మాధవపెద్ది, పిఠాపురం..వగైరా వగైరా.. పైగా అప్పుడప్పుడే ప్లేబ్యాక్ మొదలైంది. కానీ సంగీత దర్శకుడిగా మాత్రం చాలా పోటీ వుంది. సాలూరి రాజేశ్వరరావు, సి.ఆర్.సుబ్బరామన్, పెండ్యాల నాగేశ్వరరావు, గాలి పెంచలనరసింహారావు, ఓగిరాల రామచంద్రరావు, సుసర్ల దక్షిణామూర్తి.. వీరంతా స్వర సామ్రాట్టులు. వీరితో నెగ్గుకురావడం అంత సులభమైన పని కాదు.. కానీ ఘంటసాల తట్టుకుని నిలబడగలిగారు. లేకపోతే అన్నేసి చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించ గలిగేవారా? శ్రోతలను ఆకట్టుకోగలిగేవారా? శాస్త్రీయ సంగీతంలో అపారమైన ప్రతిభ కలిగినా.. ఆ పాండిత్యాన్ని తన పాటల్లో ఏనాడు జొప్పించలేదు. ప్రజలకు కావాల్సిన సంగీతమే అందించారు. ఆ మాటకొస్తే గాయకుడే సంగీత దర్శకుడైతే పాటకు సరికొత్త అందాలు సమకూరుతాయి. ఓ షావుకారు, ఓ పాతాళభైరవి, ఓ చిరంజీవులు, ఓ రహస్యం.. ఎన్నన్ని చెప్పగలం. శతాధిక చిత్రాల్లో ఏ ఆణిముత్యాన్ని ఏరగలం? ఏ బాణిముత్యాన్ని పరిచయం చేయగలం? ఎన్ని రాగాలను పరిచయం చేశారు? ఎన్ని రాగమాలికలను సృష్టించారు? ఎన్ని ప్రయోగాలు చేశారు? ఏమని చెప్పగలం? ఎంతని చెప్పగలం?

ఇక పాతాళభైరవిలో అయితే వన్నె తరగని సంగీతాన్ని అందించారు. ఈ సినిమాతోనే హేమండ్ ఆర్గాన్ వాయిద్యాన్ని ఘంటసాల ప్రవేశపెట్టారు. 1948లో ప్రముఖ హిందుస్తానీ సంగీత విద్వాంసుడు ఉస్తాద్ బడే గులాం అలీఖాన్ మద్రాసుకు వచ్చి అనేక కచేరీలు చేశారు. ఆయన గాత్ర విన్యాసానికి ముగ్ధులైన ఘంటసాల ఆయన్ను తన ఇంటికి పిలిపించుకుని ఓ రెండు రోజులు ఆతిథ్యమించిన హిందుస్తానీ రాగాల సాధన చేసుకున్నారు. పాతాళభైరవి పాటల్లో ఆ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది.1963లో విడుదలైన లవకుశను ఎవరైనా మర్చిపోతారా? సంగీత దర్శకునిగా ఘంటసాల నిజీవితంలో లవకుశ ఓ కలికితురాయి. ఈ సినిమాలో ప్రతి పాట, పద్యం మహాద్భుతం . ఈ సినిమాలో, పి. లీల, పి. సుశీలలతో పాడించిన శ్రీరాముని చరితమును తెలిపెదమమ్మా పాట శివరంజనిలో స్వరపరిచారు. పాట మొత్తంలో మామూలుగా శివరంజని రాగంలో వాడని అన్య స్వరాలు ఉపయోగించటం వల్ల ఈ పాటని మిశ్రశివరంజని అని అనుకోవచ్చు. సాధారణంగా విషాద, కరుణ రసాలకు శివరంజని రాగాన్ని వాడుతుంటారు. ఘంటసాల బందిపోటు సినిమాలో వగలరాణివి నీవే పాటకు శివరంజని రాగాన్ని గమ్మత్తుగా వాడారు. శివరంజని రాగంలో లేని ని స్వరాన్ని అందంగా ఈ పాటలో ఉపయోగించారు ఘంటసాల. ఘంటసాల ప్రతిభావ్యుత్పత్తులకు నిదర్శనం రహస్యం సినిమా. సంగత దర్శకుడిగా ఘంటసాల విజృంభించిన సినిమా అది. ఎన్నో ప్రయోగాలు చేశారు అందులో. శంకరాభరణం, హంసధ్వని, మధ్యమావతి, కాంభోజి, అఠాణా, కేదారగౌళ, వసంత, రీతిగౌళ, శహన, సరస్వతి, హిందోళం, నాదనామక్రియ, కన్నడ, సామ, సౌరాష్ట్ర వంటి ఎన్నో రాగాలను ఆయన ఉపయోగించారు. ఒక సినీ నిర్మాత ఇళయరాజాను తను తీసే సినిమాలో ప్రతి పాట సూపర్ హిట్ కావాలని కోరాడట! దానికి ఇళయరాజా ఓ నవ్వు నవ్వి---ఆ ప్రతిభ ఒక్క ఘంటసాల గారికే వుందండి.. మేముంత వారి ముందు అన్నాడట విన్రమంగా.. ఇది చాలదూ ఘంటసాల ప్రతిభావ్యుత్పల్తులేపాటివో చెప్పడానికి.పెళ్లి చేసి చూడు సినిమా టైటిల్స్‌లో ఘంటసాల పేరుకు బదులుగా ఇంట ఇంటనూ గంట గంటకూ ఎవ్వరి కంఠం వింటారో ఆ ఘంటసాలవారే చిత్రానికి నాదబ్రహ్మలండి అని రాసారు పింగళి నాగేంద్రరావు. అప్పుడాయన ఏ ఉద్దేశంతో రాసారో కానీ.. అది సత్యమైంది. ఇందులో ఏడు కొండల వాడా వెంకటారమణ అనే పాట వుంది. తెలుగులో చక్రవాకం ఆధారంగా చాలా పాటలే వచ్చాయి. అయితే ఏ పాట కూడా ఈ స్థాయిని చేరుకోలేదంటే అది ఘంటసాల ప్రతిభే. కళ్యాణి, భీంప్లాస్, రాగేశ్వరి, భాగేశ్వరి, మాండ్, సింధుభైరవి, హంసానంది, హంసధ్వని, హిందోళం.. ఇవన్నీ ఘంటసాలకు ఇష్టమైన రాగాలు. ఘంటసాల స్వరపరచిన పాటల్లో చాలా మట్టుకు ఈ రాగాలే వినిపిస్తాయి. హిందోళం ఎప్పుడు ఉపయోగించినా అందులో పంచమం పలికించడం ఆయన సరదా.కన్యాశుల్కము సినిమానే తీసుకుంటే---గాయకుడిగా ఘంటసాల పాత్రలో పరకాయ ప్రవేశం చేస్తాడు. గిరీశం పాత్ర స్వభావాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకున్నారు కాబట్టే చిటారు కొమ్మను మిఠాయి పొట్లం పాటను అంత భావస్ఫురకంగా పాడగలిగారు. మాయాబజార్ ఘంటసాలను సంగీతదర్శకుడిగా శిఖరాగ్రాన నిలబెట్టింది. ఈ సినిమాకు ముందు రాజేశ్వరరావుగారిని అనుకున్నా.. కారణాంతరాల వల్ల ఆ అవకాశం ఘంటసాలకు దక్కింది. ఇందులో పాటలన్నీ ఒక ఎత్తు. అహనా పెళ్ళియంట పాట ఒక ఎత్తు.. సుశీల పాడిన ఈ పాటలో ఘంటసాల గొంతు కూడా కంగున మోగుతుంది. శంకరాభరణం, హరికాంభోజి రాగాల మిశ్రమంతో స్వరపరిచిన ఈ పాట గాయకురాలిగా సుశీలకు ఓ మైలురాయిగా నిల్చిపోయింది. కళ్యాణి, భీంప్లాస్, రాగేశ్వరి, భాగేశ్వరి, మాండ్, సింధుభైరవి, హంసానంది, హంసధ్వని, హిందోళం.. ఇవన్నీ ఘంటసాలకు ఇష్టమైన రాగాలు. ఘంటసాల స్వరపరచిన పాటల్లో చాలా మట్టుకు ఈ రాగాలే వినిపిస్తాయి. ఏ రాగంలో పాడామన్నది ప్రధానం కాదు.. భావాన్ని పలికించడానికి రాగాన్ని, స్థాయిని, మూర్ఛనను ఎలా వాడుకున్నారన్నదే ప్రధానం. ఈ విద్య ఘంటసాలకు మాబాగా తెలుసు. సంగీత దర్శకుడిగా ఆయన కనబరచిన ప్రతిభ గాయకుడిగా ఆయన సాధించిన విజయం కారణంగా కాస్త మరుగున పడివుండవచ్చు. జనరంజకం కోసం రాగాలను మిశ్రమం చేయడంలో తప్పులేదనుకునేవారు మాస్టారు. చెవులకు ఇంపుగా.. వినసొంపుగా వుండాలన్నదే ఆయన అభిమతం. హిందుస్తానీ సంప్రదాయంలో ఈ సౌలభ్యం ఎక్కువ. అందుకే హిందుస్తానీ రాగాలను వాడుకున్నప్పుడు ఆయన పాటలను లలితంగా..మధురంగా కంపోజ్ చేశారు. పెళ్లి చేసి చూడులో ఎవరో ఎవరో పాటకు చారుకేశి వంటి కర్ణాటక రాగాన్ని అతి సమర్థంగా వాడిన ఆయనే లలితసంగీతానికి పనికిరావనుకునే రంజని, భైరవి వంటి కర్ణాటక రాగాలను అద్భుతంగా వాడారు. మధుకోన్స్ రాగంలో స్వరపర్చిన ఊహలు గుసగుసలాడే అన్న పాట విన్నాక ఘంటసాలకు హిందుస్తానీ సంగీతంతో పరిచయం తక్కువని ఎలా అనుకోగలం? ఘంటసాల ఓ వంద సినిమాలకు పైగా సంగీతాన్ని అందించారు. సినిమాలు విజయవంతం అయ్యాయో లేదో కానీ పాటలు మాత్రం జనరంజకాలు అయ్యాయి. దటీజ్ ఘంటసాల.

1969 నుండి ఘంటసాల తరచు అనారోగ్యానికి గురయ్యేవాడు. 1970లో అతనికి పద్మశ్రీ అవార్డు లభించింది. 1971లో ఐరోపాలో, అమెరికాలో ప్రదర్శనలు ఇచ్చి సంగీతప్రియులను రంజింపచేసాడు. 1972లో రవీంద్రభారతిలో ప్రదర్శన ఇస్తున్నపుడు గుండెనొప్పి అనిపించడంతో హాస్పిటల్లో చేరాడు. అప్పటికే మధుమేహంతో బాధపడుతూ ఉన్నాడు. చాలారోజులు చికిత్స అనంతరం హాస్పిటల్ నుండి డిశ్చార్జి అయ్యాడు.

అప్పుడే ఆయనకు భగవద్గీత పాడాలన్న కోరిక కలిగింది. భగవద్గీత పూర్తిచేసిన తర్వాత సినిమా పాటలు పాడకూడదు అనుకున్నాడు. 1973లో భక్త తుకారాం, జీవన తరంగాలు, దేవుడు చేసిన మనుషులు మొదలైన హిట్ చిత్రాలకు పాటలు పాడాడు. 1974 నాటికి అతను ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. చివరికి 1974 ఫిబ్రవరి 11న ఆస్పత్రిలో కన్నుమూశారు.

## బీసీలకు అధికారం
# దూరం చేసింది ఎవరు?

అణగారిన కులాలకు అధికారాన్ని దూరం చేశారన్న దానిపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.ముఖ్యం బీసీ లను అణిచి వేస్తున్నారని బీసీ ను అన్ని విధాలా అనగతొక్కుతున్నారని రెడ్ల పై తన అక్కసునంత కొంతమంది బీసీ నేతలు గా చెప్పబడుతున్న నేతలు రెడ్లపై ఆరోపణలు చేయడం అసభ్య పరుష పదజాలంతో బూతు పురాణం ఎత్తుకోవడం ఎంత వరకు సబబు . మన భారత రాజ్యాంగం గూర్చి గొప్పగా చెప్పుకునే సంఘాలు నేతలే చట్ట బద్ధంగా ఓట్ల ప్రక్రియా ద్వారా ఎన్నుకున్న ప్రభుత్వాల పై అక్కసు వెళ్లగక్కడం కుసంస్కారమే. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎన్నికలద్వారా కుల,మతాలకు అతీతంగా ఎన్నిక కబడే స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను భారత రాజ్యాంగం ఇచ్చింది.చట్టబద్ధంగా ఎన్నికైన వ్యక్తులను సమూహాలపై విమర్శ చేస్తే అది భారత రాజ్యాంగాన్ని అవమాన పరచినట్టే.జనాభాలో 50 శాతం పైగా ఉన్నామని చెప్పుకుంటున్న సంఘాలు విశాల బీసీ ప్రజా రాశులను ఏకీకృతం చేయడంలో విఫలం అయినట్టు కాదా? అన్న వర్తమాన నిజం పై ఆత్మ విమర్శ చేసుకోవాలి.బీసీలంటే కేవలం ఓట్ల సీట్ల పంచాయితీ గా మార్చి న ఘనత బీసీ సంఘాలది కాదా? ఏ రాజకీయ అధికార పీటల పై పోరాటం చేస్తున్నామో ఆపార్టీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడటం, వాటి కార్యాలయాల చుట్టూ సీట్ల కోసం పడిగాపులు కాయడం అవకాశవాదం కదా?. బీసీ ఉద్యమానికి నిర్దిష్టమైన సిద్ధాంతం ఇప్పటి వరకు రుజువు కాలేదు.సుమారు వందకుపైగా ఉన్న బీసీ కులాల లో కెవలం మూడు,నాలుగు కులాల డిమాండ్లు మాత్రమే ఎజెండాగా ఉండటం బీసీ ఉద్యమం లో ఉన్న పెద్ద లోపం.ఎదిగిన బీసీ కులాలు అత్యంత వెనుకబడి కులాలను ఏనాడైనా పట్టించు కున్నాయా?వాటి డిమాండ్లు,వారి జీవితాల్లో తొంగి చూసిన దాఖలాలు కనిపించవు.

అస్పష్ట సిద్ధాంత తప్పుడు సూత్రీకరణలతో ఎవరి పై యుద్ధం చేసి ఎవరిని బలి పీఠం ఎక్కిస్తారో బీసీ నేతలు ఆలోచించారా?.. బీసీల సాంస్కృతిక చారిత్రిక అంశాలపై ఇప్పటి వరకు లోతైన అధ్యయనం జరుగలేదు. ఎన్నో ఆర్థిక,సాంస్కృతిక, రాజకీయ అసమానతలు ఉన్న బీసీల మధ్య ఉమ్మడి భావన భావజాలం బలపడలేదు.ఇన్ని స్వయం కృత లోపాలు ఉన్న బీసీ సంఘాలో ఇతర కులాల పై అక్కసు కక్కడం తిరోగమన చైతన్యం. ఈదేశం లోని బడుగు బలహీన వర్గాలు కోసం ఎంతోమంది త్యాగదనుల తత్వశాస్త్రం ఏమాత్రం పరిచయం లేని రోజుల్లోనే గొప్ప గొప్ప బీసీ నేతలు పుట్టుకొచ్చారు.ప్రజలందరితో మన్ననలు అందుకొని గొప్ప నేతలుగా కీర్తించపడ్డారు.తమిళ నాడు నుండి అన్నాదురై,కామరాజు నాడర్,కరుణ నిది.కర్ణాటక దేవరాజు అర్స్ బంగారప్ప వీరప్ప మొయిలీ తెలుగు నేల నుండి శివశంకర్,నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు వచ్చిన అచ్చాలు,మల్లికార్జున్ రాజారాం. కొండ లక్ష్మణ్ బాపూజీ,ఉత్తరాదిన కర్పూరి ఠాకూర్ ములాయం,లల్లు, లాంటి ఉద్దండ నేతలు ఎదిగివచ్చారు. వారు ఎవరు ఇతర కులాలను నిందించలేదు.పైగా వారికున్న చిత్త శుద్ధి,ఆచరణ తో అగ్ర కులాలను గూడ తమ నాయకత్వం కింద పని చేయించారు.చరిత్ర పై అవగాహన లేని వారు చరిత్ర నిర్మాణం చేయలేరు.ముఖ్యంగా తెలంగాణ రెడ్లు అనగారిని వర్గాల కోసం ఎంతగానో శ్రమించారు త్యాగాలు చేశారు.

సురవరం ప్రతాప రెడ్డి నుండి రావి నారాయణ రెడ్డి వరకు బడుగుల ఎట్టి బతుకులను విముక్తి కోసమే త్యాగాలు చేశారు.బీంరెడ్డి నర్సింహ రెడ్డి, బద్దం ఎల్లా రెడ్డి,అరుట్ల కమల దేవి,మల్లు స్వ రాజ్యం బందూకు ఎత్తి పట్టింది బడుగుల విముక్తి కోసమే అని గ్రహించాలి.బీసీలో చైతన్యం రగల్చడం,సమీకరించడం, ఓటు చైతన్యాన్ని జాగృతం చేయడం లో బీసీ సంఘాలు విఫలం అయ్యాయి.



- దొమ్మాట వెంకటేష్
ఫ్రీలాన్ జర్నలిస్ట్

# సకల కళల సవ్యసాచి దోరవేటి



**నేడు దోరవేటి జన్మదినం సందర్భంగా..**

సాహిత్యం పట్ల ప్రేమ, తపన ఉన్నవారి అభివ్యక్తి అనేక రూపాలలో వ్యక్తమవుతుంది. అది కథ కావచ్చు, నవల కావచ్చు, గేయం కావచ్చు, పద్యం కావచ్చు. ఇలా అనేక ప్రక్రియలలో సాహితీ సృజన చేస్తున్న సాహితీకారులు అరుదుగా కనిపిస్తారు. అటువంటివారిలో విశిష్టులు దోరవేటి. రంగారెడ్డి జిల్లా ధారూర్ వీరి స్వగ్రామం. ఇది మండల కేంద్రంగా ఉన్నది. ధారూర్ పూర్వనామం దోరవీడు. తన జన్మస్థలం అయిన దోరవేటిని తన కలంపేరుగా మార్చుకున్న పల్లె ప్రేమికుడు దోరవేటి. వీరి అసలు పేరు ఉప్పరి చెన్నయ్య. దోరవేటి గానే సాహితీలోకానికి సుపరిచితులు.

ఉప్పరి అడివయ్య ఈశ్వరమ్మ దంపతులకు 112 1961న రంగారెడ్డి జిల్లా ధారూర్ లో చెన్నయ్య జన్మించారు. దోరవేటి నిరుపేద కుటుంబంలో జన్మించారు. రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ కుటుంబ భారాన్ని మోశారు.

దోరవేటికి బాల్యంలోనే ఈతకొట్టడం, అడవుల్లో తిరగడం, క్రమం తప్పకుండా బడికి వెళ్లడం ఇష్టమైన పనులు. బాల్యం నుండే పురాణాలు, సాహిత్యం పట్ల మక్కువ ఎక్కువ. ఇవి అతని బాల్యంపై చెరగని ముద్ర వేశాయి. తెల్లవారుజామునే నిద్రలేవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటి క్రమశిక్షణ ఆనాడే అలవడింది.

దోరవేటి గారి తండ్రి అడివయ్య జానపద కళాకారుడు కావడం వలన పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడే ఆ కళారూపాలలో పురాణేతిహాసాలను ఆసక్తిగా గమనించి ఆకళింపు చేసుకున్నారు. ఆ ప్రభావమే ఆయనను సాహిత్య కళారంగాల వైపు ఆకర్షితులను చేసిందని చెప్పవచ్చు.

సుమారు నాలుగు దశాబ్దాల ఉపాధ్యాయ జీవితం దోరవేటి గారిది. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయుడుగా, అధ్యాపకుడిగా, శిక్షకుడిగా వివిధ సంస్థలకు తన సేవలను విస్తృతంగా అందించారు. వికారాబాద్లో ఉద్యోగంలో ఉన్ననాడే స్థానిక బాలకేంద్రంలో పిల్లలకు లలిత సంగీతం, నృత్యంలో శిక్షణ నిచ్చారు. పాఠశాల విద్యార్థుల అవసర నిమిత్తం తాను బోధించే చిత్రలేఖనంతో పాటు తెలుగు, ఆంగ్లం, గణితం మొదలైన విషయాలు బోధిస్తూ క్రికెట్, ఫుట్బాల్, బ్యాడ్మింటన్ వంటి ఆటల్లో, సంగీత నృత్య నాటక కళల్లో శిక్షణను ఇచ్చేవారు. ఒక్కమాటలో చెప్పాలంటే తన ఉద్యోగ జీవితాన్ని సర్వమూ విద్యార్థులకు అంకితం చేసిన వృత్తి ప్రేమ ఆయనది. పాఠశాలకు సకాలంలో కంటే ముందు చేరుకోవడం, అందరికంటే చివరన వెళ్ళడం వృత్తి జీవనమంతా కొనసాగించారు. ప్రార్థన సమయానికి బడికి చేరుకోలేకపోతే సగంరోజు సెలవు పెట్టుకొని విధులు నిర్వర్తించేవారు. ఆయన అంకిత భావానికి ఇంతకన్నా నిదర్శనాలు అవసరంలేదు. అందుకే విద్యార్థులు మొదలు అధికారుల దాకా అందరికీ ఆయన ప్రియమైన వ్యక్తి అయ్యారు.

చిత్రలేఖనోపాధ్యాయుడుగా ఉంటూనే తనకున్న తెలుగు బోధనానుభవం, సాహిత్యాభి నివేశనం కారణంగా మొదట జిల్లాస్థాయిలో, తర్వాత రాష్ట్ర స్థాయిలో రిసోర్స్ పర్సన్ గా మారారు. ఈ నేపథ్యంలోనే (2004లో) వరంగల్ (జుజులో), పదోన్నతి (2010లో) సాధించారు. పాఠ్యపుస్తక రచయితగా ఎంపికయ్యారు.

మరొకపక్క పత్రికల ద్వారా (ఈనాడు, వెలుగు, సాక్షి) విద్యార్థులకు, ఉపాధ్యాయ శిక్షణ అభ్యర్థులకు అవసరమైన సమాచారాన్ని 2001 నుండి 2012 వరకు సుమారు పన్నెండు సంవత్సరాల పాటు అందజేశారు. టి.వి., రేడియో (SIET State Institute of Education Teaching) రూపొందించి ప్రదర్శించారు. (కవల పిల్లలు 8వ తరగతి, పిలుపు 9వ తరగతి, దమ్మపదం 9వ తరగతి, తామసి 10వ తరగతి, వ్యాకరణాంశాలు, తెలుగు పద్యాలు బోధన విధానం, సీత ఇష్టాలు బుర్రకథ (7వ తరగతి). చిన్నప్పుడే 8వ తరగతి మొ.వి). వీటిలో తాను పనిచేస్తున్న పాఠశాల పిల్లలకు కూడా అవకాశం కల్పించి, వాళ్ళకు మరచిపోలేని స్మృతులను నిలిపారు.చిత్రలేఖనంలో కూడా వీరి శిష్యులు జాతీయ, దక్షిణ భారత, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఎన్నో బహుమతులతో పాటు ప్రశంసలను, గుర్తింపును పొందారు. వీరు రాసిన 'అమ్మ' పాట ఆకాశవాణి శ్రోతల మనసులు గెలుచుకోవడమేగాక 'పాడుతా తీయగా కార్యక్రమంలో ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం ప్రశంసలందుకున్నది. వీరి లలిత గీతాలు, నృత్యాలు, నృత్య రూపకాలు వీరికేగాక శిష్యులకు కూడా మంచిపేరు తెచ్చిపెట్టాయి. 1993లోనే పాడరా ఓ భరతవీర ! అనే దేశభక్తి గీతాల క్యాసెట్ (ఆడియో)ను, జానపద గేయాల క్యాసెట్టు విడుదల చేశారు.

దోరవేటి బహుముఖ ప్రజ్ఞాశాలి. కవిగా, కథకుడిగా, నవలాకారుడిగా, చిత్రకారునిగా, నాట్య చార్యునిగా, గాయకుడిగా, తబల వాయిద్యకారునిగా, వేణునాదంలోను, క్రీడాకారునిగా ఇలా అనేక కళల్లో దోరవేటికి ప్రవేశం ఉన్నది. చాలా కళల్లో నిపుణత్వం సాధించారు. దోరవేటి చిన్నతనం నుండే కళలపట్ల అభిరుచి పెంచుకున్నారు. చిన్నప్పటినుంచి చిత్రలేఖనం అలవడింది. సంగీతం, జానపద కళల్లో ప్రవేశానికి ఇంటి వాతావరణం తోడు అయ్యింది. తన తండ్రి భాగవతం నేర్పే పంతులు కావడం, భాగవతం అనేక కళల సమాహారం కావడం వల్ల ఆయా పాత్ర పోషించడం, పాటలు పాడటం, లయబద్ధంగా అడుగులు వేయడం చిన్నప్పటి నుంచే అలవడ్డాయి. ఆ తర్వాత కాలంలో పద్మశ్రీ నటరాజ రామకృష్ణ వద్ద ఆంధ్ర నాట్యంలో ప్రాథమిక శిక్షణ పొందారు. ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ దయానంద్ గారి వద్ద సంగీత శిక్షణ పొందారు. విద్యాపీఠం ఘోష్ ద్వారా వేణువు పట్ల ఆసక్తి పెంచుకున్నారు. ఎంతో సాధనచేసి అద్భుతమైన వేణుగానంలో పరిణతి సాధించారు, దోరవేటికి ఆటలు అంటే ఎంతో మక్కువ. ప్రత్యేకించి క్రికెట్ పట్ల ఎక్కువ ఆసక్తి చూపుతారు. దాంతోపాటు బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ ఆటల్లో ఎంతో ప్రావీణ్యం సంపాదించారు. ఆరుపదుల వయస్సు దాటినా నేటికీ క్రమం తప్పకుండా ఈ ఆటలు ఆడుతుండటం విశేషం. దోరవేటికి చిత్రకళ పట్ల ప్రత్యేక ఆసక్తి. తాను పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతిలో ప్రవేశించి నప్పుడు బొమ్మలు గీయడానికి తనకంటూ ప్రత్యేకమైన నోటు పుస్తకం లేకపోవడంతో పాత నోటు పుస్తకాల నుండి పేపర్లు చించి అన్నీ కలిపి ఒక నోట్సులాతయారుచేసుకొని ఆ నోటు పుస్తకానికి ముఖచిత్రంగా అప్పటి నోట్లపై ఉండే చిత్రాన్ని అచ్చుకంటే అందంగా చిత్రించారు. ఇది ఆ పాఠశాలలోని ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. దోరవేటిలోని ప్రతిభను గుర్తించిన ఆనాటి డ్రాయింగ్ మాస్టారు రామాచారి దోరవేటిచే డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు రాయించారు. దానికి కొనసాగింపుగా ఇంటర్లో మరో చిత్రకళ ఉపాధ్యాయుడు సిద్దప్ప శిక్షణలో పర్స్పెక్టివ్ పేపర్లో కూడా ఉత్తీర్ణత సాధించి చిత్రకళ ఉపాధ్యాయునిగా కొలువుకు కావలసిన అర్హత పొందారు. ప్రముఖ కవి కోటం చంద్రశేఖర్ ఇంటర్లో దోరవేటి సహాధ్యాయి. చంద్రశేఖర్ గారి నాన్నగారే శ్రీ సిద్ధప్ప గారు. వీరే పర్స్పెక్టివ్ డ్రాయింగ్లో శిక్షణ నిచ్చారు. అనంతరం శిశుమందిర్లో ఉపాధ్యాయుడిగా చేరిన దోరవేటి నాటి నుండి నేటివరకు ఎందరో విద్యార్థులను గొప్ప చిత్రకారులుగా తయారుచేశారు. దోరవేటి కూడా ఉపాధ్యాయ వృత్తితో పాటు కమర్షియల్ ఆర్టిస్టుగా కూడా పనిచేశారు. సైన్బోర్డ్స్, బ్యానర్స్, పాంప్లెట్స్ వంటివి వాటర్, ఎనామిల్ కలర్స్తో చేసేవారు. అనేక పుస్తకాలకు ముఖచిత్రాలు, లోపలి బొమ్మలు వేశారు. కాపు రాజయ్య ప్రేరణతో గ్రామీణ జీవితంపై పెయింటింగ్ వేశారు. తాను రాసిన పుస్తకాలకు తానే ముఖచిత్రాలు, లోపలి బొమ్మలు వేసుకున్నారు. ప్రభుత్వ పాఠ్యపుస్తకాలకు రచయితగా 2009 2010 కాలంలో ఉర్దూ తెలుగు పాఠ్య పుస్తకాలకోసం చిత్రకారునిగా సేవలు అందించారు. అప్పటి తెలుగు పాఠ్యపుస్తకాలకు ముఖచిత్రాలు గీశారు.

దోరవేటి హరికథ, బుర్రకథ, ఒగ్గుకథ, సంవాదం, అభినయ గేయం, రూపకం, ఏకపాత్రాభినయం వంటి కళలను ప్రదర్శించి రంగస్థల కళాకారుడిగా పేరు పొందారు. గుంటూరులో జరిగిన సరస్వతి విద్యాపీఠంలో ఆచార్య శిబిరంలో దోరవేటి శకుని ఏకపాత్ర అభినయం అందరి ప్రసంశలు పొందడమే కాక ప్రథమ బహుమతి తెచ్చిపెట్టింది.


అదే శిబిరంలో బుర్రకథ అద్భుతంగా ప్రదర్శించారు. ఇట్లా శకుని, కర్ణ, భరతమాత, అల్లూరి సీతారామరాజు, చాళుక్య, వివేకానంద, పిట్టలదొర, రైతు, తెలంగాణ తల్లి, భాగ్యరెడ్డి వర్మ, బలి చక్రవర్తి వంటి పౌరాణిక, చారిత్రక సమకాలీన సమాజ పాత్రలను తాను స్వయంగా రచించి తన విద్యార్థులచేత ప్రదర్శింపచేశారు. వివేకానంద, సోదరి నివేదిత, వరకట్నం, బడిమానేయకు అనే గేయ నాటికలు రచించి విద్యార్థుల చేత ప్రదర్శింపచేశారు. భువన విజయం, కైలాస సభ రూపకాలను రచించి ప్రదర్శింపచేశారు. వీరు రచించిన అజరామరం నాటకం రంగారెడ్డి వికారాబాద్ హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే కాక దేశ రాజధాని ఢిల్లీలో కూడా ప్రదర్శింపబడి పలువురు ప్రశంసలు అందుకుంది. ఇటీవల బ్రహ్మచారి శివ శంభో సినిమాలలో మాటలు పాటలు రచయితగానే కాక శివ శంభో సినిమాకు సంగీత దర్శకుడిగా, అలాగే నటుడిగా తమ ప్రతిభాపాటవాలను కనబరిచారు.

ఈవిధంగా నవరసాలను ఒలికిస్తూ దోరవేటి నటుడిగా, నాట్యచారునిగా సుప్రసిద్ధులు అయ్యారు. దోరవేటి బాల్యం నుండే సాహిత్యం, కళలపై ఆసక్తి కలిగినవారు. తన చిన్నతనంలో పుస్తక పఠనం ప్రధాన వ్యాపకంగా ఉండేది. పాఠశాల గ్రంథాలయంలో ప్రేమ్చంద్, శరత్ సాహిత్యం ఎక్కువగా చదివేవారు. మరోపక్క ఎదురింటి రామచంద్రారావు గారు పురాణాలు, కావ్యాల్లోని పద్యాలు, కథలు వినిపించటం దోరవేటి సాహిత్యం వైపు మళ్లడానికి ప్రేరణగా నిలిచాయి.

దోరవేటి ఎనిమిదవ తరగతి చదివే రోజుల్లోనే 'గజదొంగ గంగన్న' అనే 200 పేజీల నవలను రాశారు. ఇంటర్మీడియట్లో ఉండగా 'వక్రరేఖలు' అనే పేరుతో మరొక నవల రాశారు. 1986 ప్రాంతంలో 'గురుకులం' అనే మరో నవల రాశారు. ఈ మూడు నవలలు అముద్రితాలు. చదువుకునే రోజుల్లోనే భక్తిగీతాలు మొదలైన పాటలు రాసేవారు. దోరవేటి రాసిన తొలికథ 'కల' ఆంధ్రప్రభ (వారపత్రిక)లో 1992లో అచ్చు అయ్యింది. ఆ తర్వాత మాధవుడు అనే కథ రాశారు. మాధవుడు కథలో కథానాయకుడు తన ఆత్మీయ స్నేహితుడైన కడియాల మధుసూదనరావు, సరస్వతీ విద్యాపీఠం ఉపాధ్యాయుడిగా ఉన్నప్పుడు రంగస్థల కళలకు కావలసిన స్క్రిప్టన్నీ సొంతంగా రాసుకోవడం అలవాటైంది. అనంతరం వీరు రాసిన గేయాలను హృదయస్పందన పేరుతో సంపుటిగా ప్రకటించారు. ప్రముఖ అష్టావధాని శ్రీ మలుగ అంజయ్యతో కలిసి 'శ్రీ సాయి శతక సంకీర్తనావళి' 1999లో ప్రకటించారు. తర్వాత 1999 లోనే అమృతఝరి కథలు, 2000 సం. లో జరజూస్కో కథలు, నేస్తం శతకం, 2003లో కాపాడే దేవతలు కథలు, 2005లో 'కానుక' కథలు, 'అంజలి' సాలంకృత ఖండకావ్యం 2006లో 'నాన్నకు జేజే' కథల సంపుటి/ కథలు, 2006లో అంజలి సాలంకృత ఖండకావ్యం, 2007లో సంబంధం కథలు, పద్యం రసనైవేద్యం విమర్శ వ్యాసావళి, బూచాడొచ్చాడు నవల, 2009లో బసవ పంచశతి కావ్యం, 2011లో పల్లెకథలు, చదవేస్తే వ్యంగ్య వ్యాసావళి, 2012లో ఆచార్యదేవోభవ, 2014లో భారతీయ కళలు, శరణు బసవ, మనకవులు మహాకవులు, 2015 లో మరో శివాజీ, అసమాన వీరుడు అనురాగ దేవత, అంజలి 2, వాగ్గేయకారుడు శ్రీశ్రీశ్రీ రాకమచర్ల వేంకటదాసులవారి జీవితచరిత్ర, 2016లో జీవనది, చరితార్థులు, సాంబశివ శరణం, 2019లో సాగర్ల సత్తయ్య (ఈ గ్రంథ రచయిత) సంపాదకత్వంలో దోరవేటి బాలసాహిత్యం కథలు, గేయాలు, పద్యాలు మీకోసం అనే గ్రంథంగా సంకలనం చేయబడ్డాయి. దోరవేటి సాహిత్య సాంస్కృతిక ప్రస్థానంపై డా. రాయరావు సూర్యప్రకాశ్ సంపాదకత్వంలో విపంచి అనే సంకలనం వెలువడింది. 2020లో దోరవేటి శ్రమదేవోభవ ఖండకావ్యాన్ని వెలువరించారు. ఇవికాకుండా ఆంధ్రప్రభ పత్రిక 'పయనమెచటికోయి' అనే ధారావాహిక 2006 ఆగస్టు నుండి అక్టోబర్ వరకు డైలీ సీరియల్గా ప్రచురితమయ్యింది. మరొక ధారావాహిక 'కలల కాసారం' వెలుగు మాసపత్రికలో ప్రచురితమయ్యింది.

'శంఖారావం' ధారావాహికను 20082009 మధ్య కాలంలో సందీపని పత్రిక ప్రచురించింది. జాగృతి పత్రిక 5 వారాల ధారావాహికగా 'బూచాడొచ్చాడు' బాలల నవలను ప్రచురించింది. 2008 2009 కాలంలో భారతీయ పరిరక్షణ పత్రికలో 'నవభారతం' ధారావాహిక ప్రచురించబడింది. ఈవిధంగా కవిగా, కథకుడిగా, నవలా కారుడిగా, వ్యాసకర్తగా దోరవేటి తన సాహిత్య ప్రస్థానాన్ని కొనసాగించారు.

దోరవేటి కవి, రచయిత మాత్రమే కాక అవధానిగా కూడా ప్రసిద్ధులు. గేయావధానంతో పాటు అష్టావధానం వంటి వినూత్నమైన అవధానాలు చేశారు. దూరదర్శన్ 'పద్యాల తోరణం' కార్యక్రమంలో, ఈటీవి 'స్మైల్ రాజా స్మైల్' కార్యక్రమంలో పాల్గొని ప్రేక్షకుల మన్ననలందుకున్నారు. గేయావధానంలో ఏ లయ చెప్పినా ఆ లయలో పాటను ఆశువుగా చెప్తారు. ఇచ్చిన అంశంపై పాట పేరడి, రాగానికి అనుకూలంగా పాట, దత్తపదులతో పాట, అప్రస్తుత అంశాలకు వివరణ, పద్యాన్ని పాటలుగా చెప్పడం, ఆశువుగా పాట వినిపించటం మొదలైనవాటిలో చక్కని ప్రావీణ్యతను కనబరుస్తారు. దోరవేటి మలుగ అంజయ్య అవధానితో కలిసి వికారాబాద్, పెద్దెముల్, మంచాల, పరిగి ప్రాంతాలలోనే కాకుండా వరంగల్, హైదరాబాద్లలో జంటగా అవధానాలు చేశారు. దోరవేటి 2004లో ఉపాధ్యాయ పండిత శిక్షణ తీసుకుంటున్న సమయంలో వరంగల్ వేయి స్తంభాల గుడిలో మిత్రులు మలుగు అంజయ్యావధానితో కలిసి చేసిన అష్టావధానం పలువురి ప్రశంసలు అందుకుంది. ఇటీవలికాలంలో కరోనా కారణంగా కాలు బయటపెట్టలేని పరిస్థితిలో కూడా జూమ్ ఆన్లైన్ వేదికగా 4 అష్టావధానాలు చేశారు. అనంత సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులుగా ఎందరో కవులను కళాకారులను తీర్చిదిద్దుతున్న గౌరవేటి తెలుగు సాహిత్యంలో అరుదైన బహుముఖ ప్రజ్ఞాశాలి.



- డాక్టర్ సాగర్ల సత్తయ్య
7989117415

## బెదిరింపులకు గురి చేస్తున్న

# గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్




**విశ్వంభర, యాదాద్రి భువనగిరి జిల్లా :** రామన్నపేట మండలం, జనంపల్లి గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై విద్యార్థినుల తల్లిదండ్రులు అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. ప్రతి రెండో ఆదివారం తల్లిదండ్రులతో మీటింగ్ నిర్వహించకుండా, స్కూలుకు రాకుండా విద్యార్థుల పర్యవేక్షణ చేయవలసిన ప్రిన్సిపాల్ కాస్త సామాజిక కోణంలో తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆదివారం జరిగిన ధర్నా కార్యక్రమంలో తల్లిదండ్రులు తెలిపారు. ఈయనపై గ్రామవాసులు చెప్పిన వివరాల ప్రకారం ప్రతి సంవత్సరం అడ్మిషన్ల పేరుతో గ్రామంలో కొంతమంది బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని, ఒక్కొక్క అడ్మిషన్ కు 40 వేల నుంచి 60 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు పేర్కొనడం జరిగింది. ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆ ప్రిన్సిపాల్ తనకున్న పలు కుబడిని ఉపయోగించుకొని తాను అడ్మిషన్స్ అలా చేయడం లేదని గత నాలుగు సంవ త్సరాల నుండి తన యొక్క ప్రాబల్యాన్ని చూపించుకుం టూ, బెదిరించుకుంటూ "నేను సీతయ్యను నా ఇష్టం వచ్చిన టైం కు నేను పాఠశాలకు వస్తా, నా ఇష్టం వచ్చిన టైం కు నేను పాఠశాల నుంచి వెళతా, అంతా నా ఇష్టం" అన్నట్లు ప్రవర్తిస్తున్నాడు. డబ్బులు ఇచ్చిన వారిని తాత్కాలిక ఉపాధ్యాయులుగా నియమిస్తూ వారి జీతంలో 20 శాతం కోత విధిస్తూ, ఎవరైనా ఎదురు తిరిగితే వారిని విధుల నుంచి తొలగించడం చేస్తున్నాడని తల్లి దండ్రులు తెలిపారు. వాస్తవానికి పాఠశాలలో బాత్రూంల సమస్య, వాచ్ మ్యాన్ సమస్య, కోతుల సమస్య, నాణ్యమైన భోజనం లేని సమస్య, పాఠశాల ప్రాంగణం కబ్జాకు గురైన సమస్య, తీవ్రస్థాయిలో ఉన్నప్పటికీ, గ్రామానికి చెందిన ఒక అటెండర్ ద్వారా మిగతా వారిని బెదిరింపులకు గురి చేస్తున్నాడు. ఆయన అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు అంతా తానై ఏ సమస్య వచ్చినా, తన ముందుకు వేసుకుంటూ ముందుకు వస్తున్నాడు. రామన్నపేటకు ఎంతో కాలం తర్వాత ఒక గొప్ప నాయకుడు దొరికిండు అన్న సమయంలో ఎంతో శ్రమకోర్చి ఈ ప్రాంతానికి గురుకుల పాఠశాల తీసుకువచ్చిన వ్యక్తి యొక్క ఆశయాలను ఆ గ్రామంలో ఉన్న కొంతమంది బ్రోకర్లు ఆయన యొక్క పేరును అన్ని విధాల వాడుకొని పాఠశాలలను నేడు బజారుకు ఈడుస్తున్నారని పేర్కొన్నారు. .

## ఉపాధ్యాయులకు సన్మానం



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** పాఠశాల నుండి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు పూర్వ పాఠశాలలో విద్యార్థులు సోమవారం ఘనంగా సన్మానించారు. మండల పరిధిలోని మల్కాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయులు ప్రసూన శేఖర్ గౌడ్, శ్రీనివాస్, పాండురంగం, కిషోర్‌లకు సన్మానించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విటల్ మాట్లాడుతూ చేసిన సేవలే ఉపాధ్యాయులకు గుర్తింపునిస్తాయని ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానం చేస్తున్నారంటే ఈ ఉపాధ్యాయులు ఎలా విద్యా బోధన చేశారో అర్థం అవుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు సుష్మ,ఉపాధ్యాయులు స్రవంతి, ఆనంద్,సుదీర్,ప్రవీణ్,కాశీరాం ఉన్నారు.

## వాహనాల వేలం




**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, ఆమన్‌గల్, మాడుగుల, తలకొండపల్లి, కడ్తాల్ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహ నాల వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసక్తి కలిగిన వారు మంగళవారం ఉదయం 10-30 గంటలకు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో నిర్వ హించే కార్యక్ర మంలో ధారావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొన గలరని బద్యనాథ్ చౌహాన్ ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ తెలిపారు.

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు

## చేతుల మీదుగా వీ3 న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**విశ్వంభర, హనుమకొండ:** వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు హనుమకొండలోని తన నివా సంలో వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దిన పత్రికల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాల నుండి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియపరుస్తూ ముందుకు సాగుతూ వెళ్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మారుమూల గ్రామాల నుండి ఎన్నో విషయాలను ప్రజలకు ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు తెలియపరుస్తూ నిజాన్ని నిర్భయంగా వెల్లడిస్తూ వస్తున్నది వి.త్రీ న్యూస్ ఛానల్, విశ్వంభర పేపర్ రానున్న రోజుల్లో ప్రజలను పొందుతూ ప్రభుత్వానికి అనుసంధానంగా ఉంటూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ముందుకు సాగాలని వీత్రి న్యూస్, విశ్వాంభర యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, తిరుపతి, మాజీ జెడ్పిటిసి సింగులాల్, 56వ డివిజన్ అధ్యక్షులు కొంక హరిబాబు, పాల్గొన్నారు.

## స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లో ఘనంగా ఫేర్‌వెల్




**విశ్వంభర, హనుమకొండ:** హసన్పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో SPR స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లో ఫేర్వెల్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జొన్న విత్తుల రామలింగేశ్వర రావు విచ్చేశారు. ఎస్‌పిఆర్ స్కూల్ డైరెక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ 2009లో 135 మంది విద్యార్థులతో స్థాపించిన ఈ స్కూల్ నేడు 16 సంవత్సరాల కాల వ్యవధిలో 1600 మంది విద్యార్థులతో సాగుతుందని అన్నారు. విద్యార్థుల భావితరాల భవి ష్యత్తుకై విద్యార్థులలో ఉండే ప్రతిభ తెలుసుకొని విద్యార్థులను తీర్చిదిద్దడంలో మా SPR స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ స్కూల్ ఎప్పుడు ముందుంటుందని, 16 సంవత్సరాలు ఆ నమ్మకంతో పనిచేయడం వల్లనే తల్లిదండ్రులు నమ్మి మా ఎస్పిఆర్ స్కూలు ను ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థినిలు సాంస్కృతిక ఆటపాటలతో అందరి అలరించారు. ఈ కార్యక్రమంలో SPR స్కూల్ చైర్మన్ శ్రీపతి రెడ్డి ప్రిన్సిపల్ శేషగిరిరావు ఉపాధ్యాయులు హాస్టల్ సిబ్బంది విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో రైతుల నిరసన

## కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, నర్సంపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నల్లబెల్లిలో రైతుల నిరసన కార్యక్రమంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్దిసుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నది భరోసా లేని బ్రతుకైంది. వ్యవ సాయ కూలీలను బానిసలుగా చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ బీఆర్ఎస్ ఆద్వర్యంలో ఏక కాలం లో 179 గ్రామ పంచాయితీల్లో రైతన్న నిరసనగళం కర్షకులను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కారుపై తమ గళం విప్పి గర్జించిన రైతులు రైతు కూలీలురుణమాఫి, రైతుభరోసా బోనస్, రైతుకూలి సాయం పేరుతో రైతన్నకు డోకా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, రోడ్లపైకి వచ్చి రేవంత్ సర్కారుపై మెరుపు నిరసన రైతులు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రత్యక్షంగా నిరసనలో పాల్గొన్న 20 వేల మంది రైతులు సర్కారు అసమర్థతను నిలదీసేందుకు కదంతొక్కిన 179 పల్లెలు హామీలు అమలు చేయ్ లేదంటే దిగిపో అంటూ రైతులు గర్జించారు.

## అవోపా బ్యాంక్ మెడికల్ చెకప్ క్యాంప్




**విశ్వంభర, ఎల్బీనగర్:** అవోపా బ్యాంక్ మెన్ చాప్టర్ వారు ఎల్బినగర్, చింతల కుంటలోని ప్రసిద్ధ నాసా హాస్పిటల్ (మెడిసిస్ హాస్పిటల్) సహకారంతో మెడికల్ చెకప్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌లో రూ. 15,000 విలువైన సుమారు 63 రకాల మెడికల్ పరీక్షలను కేవలం రూ. 1,600 లకు చేయించుకోవచ్చు. పరీక్షల తర్వాత అనుభవజ్ఞులైన డాక్టర్లచే ఉచిత కన్సల్టేషన్ సదుపాయం కూడా అందుబాటులో ఉంది. ఈ క్యాంప్ ఈ నెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించబడుతుంది. ఈ సమయంలో ఏ రోజు అయినా ఎవరైనా పరీక్షలు చేయించుకోవచ్చు. అయితే, ఈ సదుపాయాన్ని పొందడానికి 15వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ముందస్తు నమోదు తప్పనిసరి. రిజిస్ట్రేషన్ కోసం -పి.కె. బాలాజి, సెక్రటరి- 9949098406 -పి.వి. రమణయ్య, ప్రెసిడెంట్ వ్యక్తులను సంప్రదించటకు కోరారు.

## మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ శ్రేణుల భరోసా



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల మండల కేంద్రానికి చెందిన మూడ నర్సమ్మ కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఉదయం మృతిచెందారు. స్థానిక బీఆర్ఎస్ నేతలు మాజీ జడ్పీటీసీ దశరత్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ఇతర నేతలతో కలిసి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ 5,000/- మాజీ వైస్ ఎంపీపీ 5,000 మరియు మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి 5,000/- చొప్పున వారి కుటుంబానికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ రైతు డైరెక్టర్ మంగళ పల్లి నర్సింహ్మా మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా వాలీబాల్ ప్రీమియర్ లీగ్




**విశ్వంభర, ఆమనగల్లు:** మండల కేంద్రంలో ఇండియన్ ప్రీమియర్ క్రికెట్ లీగ్ విధానంతో ఆమనగల్లు వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు వాలీబాల్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వహించారు. రెండు రోజులు నిర్వహించిన ఈ టోర్నమెంటులో మొత్తం పది జట్లు హెూరా హెూరిగా పాల్గొనగా విన్నర్ గా స్ట్రైకర్స్ జట్టు మొదటి స్థానంలో, రన్నర్ గా లోకల్ స్టార్స్ జట్టు నిలిచాయి. టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, వాలీబాల్ సీనియర్ క్రీడాకారుడు మనోహర్ రెడ్డి హాజరై గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినూతన తరహాలో వాలీబాల్ ప్రీమియర్ లీగ్ నిర్వహించడం సరికొత్తగా ఉంది, ఇలాంటి టోర్నమెంటులతోనే ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు లండన్ జగన్ (జె.ఎస్), పవన్ కళ్యాణ్, ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేష్, ఏనమల రమేష్, కోరే మహేందర్, ఆర్గనైజర్లు గోరటి దేవేందర్, కోరే రవి, సురేష్, చాంద్ పాషా, గౌస్, భరత్, మల్లేష్, వెంకట్, క్రీడాకారులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనతో స్టూడెంట్స్‌కు అవగాహన

- మెడికల్ ఆఫీసర్ సురేష్
- పిహెచ్సిని సందర్శించిన మోడల్ విద్యార్థులు



**విశ్వంభర, ఇనుగుర్తి:** క్షేత్ర పర్యటనలతో విద్యార్థులకు ఆయావిషయాలపై అవగాహన పెంపొందుతుందని మం డల మెడికలాఫీసర్ డా. సురేష్ అన్నారు. కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ స్టూడెంట్స్ ప్రిన్సిపాల్ నవీన్ ఆదేశాల మేరకు హెల్త్ కేర్ ప్రవళిక ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన కోసం ఇనుగుర్తి పిహెచ్సి ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన కల్పించారు. అంతకు మునుపు విద్యార్థులు ఆసుపత్రిలో పలు విభాగాలను చూసి వాటి గురించి వైద్య ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఎఎన్ఎం కవిత టెటనస్ ధనుర్వాతం గురించి విద్యార్థులకు విషదపరిచారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది హరిత, సంధ్య ఉపాధ్యాయులు ప్రవళిక సురేందర్ పాల్గొన్నారు.

## కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కుడా చైర్మన్



**విశ్వంభర, వరంగల్ :** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో గీసుగొండ, సంగెం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15,16,17 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని ఊకల్ క్రాస్ రోడ్‌లోని ఎస్.ఎస్.గార్డెన్స్‌లో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం సాహసోపేతమైనది అని ఈ సందర్భంగా అభివర్ణించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల, డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, మండల, డివిజన్ గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ డిపార్ట్మెంట్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై స్పందించండి: చెరుకుపల్లి వెంకటరెడ్డి

- స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



**విశ్వంభర, మహేశ్వరం:** బడంగ్పేట్ కార్పొరేషన్‌లో గత కొంతకాలంగా వివిధ డివిజన్లో ఓపెన్ స్థలాలు పార్కు స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయనీ బీజేపీ బడంగ్ పేట్ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి ఆరోపించారు. . సాక్షాత్తు ప్రభుత్వ అధికారులే వాటికి అక్రమ పద్ధతిన ఇంటి అనుమతులు ఇస్తున్నారు. టి పి ఓ మున్సిపల్ రికార్డుల ప్రకారం అట్టి స్థలాలను ఓపెన్ పార్కు స్థలాలుగా చూపుతోనే, మరో పక్క వాటికి ఇంటి నిర్మాణ అనుమతులు ఇస్తున్నారు. 31వ డివిజన్లో మున్సిపల్ కాలనీ లేఔట్ లో 5100 గజాలు, బాలాజీ నగర్ లేఔట్ లో 400 గజాలు, 30 వ డివిజన్ ఎం సి ఆర్ కాలనీలో 2000 గజాలు, 23వ డివిజన్ మారుతి నగర్ లేఔట్ లో 2200 గజాలు, 19వ డివిజన్లో గాయత్రి హిల్స్ లేఔట్ లో 400 గజాలు, 18వ డివిజన్ అయోధ్య కాలనీ లేఔట్ లో 1600 గజాలు మొత్తం దాదాపు 11,500 గజాల ఓపెన్ స్థలాలు ,పార్కు స్థలాలను ఇటీవల కాలంలో కొందరు ఆక్రమించుకొని, అక్రమ పద్ధతిన ఇంటి నిర్మాణ అనుమతులు పొంది నిర్మాణ కట్టడాలు చేపడుతున్నారు. వీరందరూ సామాన్య అమాయక ప్రజలు కాదు. పెద్దపెద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారులు. కోట్లు విలువ చేసే స్థలాలను కొందరు అధికారుల ప్రోత్సాహంతో కాజేస్తున్నారు ఇట్టి విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా ప్రభుత్వ అధికారులు తగిన విధంగా స్పందించుటలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు వచ్చిన రాకపోయినా కనీసం పార్కు స్థలాలైన కాపాడితే కోట్ల విలువైన ఆస్తిని కార్పొరేషన్ ప్రజలకు అందించిన వారవుతారని పత్రికాముఖంగా తమరికి విన్నవించుకుంటున్నాము. కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ 1, 2 అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి, తర్రి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయ స్థాయిలో

## ప్రతిభ సాధించిన నారాయణ విద్యార్థులు



**విశ్వంభం,** నేషనల్ స్పేస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "లివ్ ఇన్ వెల్త్ స్పేస్ కాంటెస్ట్‌లో హైటెక్ సిటీ నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. నాసా పర్యవేక్షణలో జరిగే ఈ పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా, కెనడా, బల్గేరియా, అమెరికా, రోమేనియా లాంటి 11 దేశాలకు చెందిన 90,000 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. హైటెక్ సిటీ బ్రాంచ్ 8వ తరగతికి చెందిన పూజిత, గాన శ్రీప్రజ్ఞ, శ్రీవక్షిణి, అభిషేక్ రాజ్, హితేష్ విజేతలుగా నిలిచారు. తమ సృజనాత్మకతకు, పరిశోధనను జోడించి మార్షియన్ బయాసిస్" అనే ప్రాజెక్టని రూపొందించి, ఈ విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా, ప్రిన్సిపాల్ రోహిణి మాట్లాడుతూ, అంతరిక్షంలో వ్యవసాయం అనే అంశం పై విద్యార్థులు ఆలోచించిన తీరు ప్రశంసనీయమని తెల్పారు. ఓ.యం. గోపాల్ రెడ్డి. విజేతలను, వీరికి సహయ సహకారాలు అందించిన ఉపాధ్యాయ బృందాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ.యం శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి.యం. రోహిణి, వైస్ ప్రిన్సిపాల్ వంశీ, పావని, ప్రకాశ్, సెల్వి, అహ్మదు పాల్గొన్నారు.

### తెలంగాణ బీసీ మహాసభ

## డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**విశ్వంభర, షాద్‌నగర్ :** తెలంగాణ బీసీ మహాసభ నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ బీసీలు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో రాణించాలని అన్నారు. మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, జాతీయ అఖిల భారత బీసీ సంఘటన్ సమితి జాతీయ అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ బీసీ కులాలను చైతన్య పరచాలని సబ్బండ కులాల ఆలోచన కార్యాచరణతో ముందుకు సాగుతున్నారని అన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్ కల్పన కోసం నిరంతరం బిసి మహాసభ పోరాటం చేస్తుందని అన్నారు. తెలంగాణలో 60 శాతం ఉన్న బీసీలు సామాజిక న్యాయం ఆత్మగౌరవం రాజ్యాధికారం దిశగా బీసీ మహాసభ మును మందు మరెన్నో కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మానపాటి ప్రదీప్ కుమార్, కటికే కృష్ణాజి, క్యూసెట్ శ్రీనివాస్, ఏవీఎం శ్రీధర్ వర్మ, మంగ అశోక్, కొడిచెర్ల యాదయ్య, మాధవాచారి, వేణుగోపాల్, పాలాది శ్రీనివాస్ , క్యాత్ర మోని మల్లేష్, కొంకళ్ళ చెన్నయ్య ముదిరాజ్, చెంది తిరుపతి రెడ్డి, దంగు శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**విశ్వంభర,పరిగి:** మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో పరిగి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మూల సత్యనారాయణ రెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ 8లక్షల రూపాయలతో సి సి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో దశలవారీగా గ్రామంలోని ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలంతా భాగస్వాములు కావాలని, అభివృద్ధికి సహకరించాలని కోరారు. త్వరలోనే ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద మంజూరైన ఐదు లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అండర్ డ్రైనేజీ పనులు కోసం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జంగయ్య, కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి, శ్రీనివాస్, అంజిలయ్య, విజయ్ కుమార్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## సుంకిశాలలో ఘనంగా రేణుకా ఎల్లమ్మ కళ్యాణం



**విశ్వంభర, యాదాద్రి భువనగిరి జిల్లా :** వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో సోమవారం రోజున మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు శివయ్య-లక్ష్మీ నివాసంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ పండగ ఒగ్గు కళాకారులచే అంగరంగ వైభవంగా చేపట్టారు. ఉదయం 10 గంటలకు పుట్ట కమ్ముట కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు పుట్ట బంగారం తెచ్చే కార్యక్రమం ఉంటుంది. మంగళవారం ఉదయం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం జరుగుతుందని, కావున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రియతమ నాయకులు, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి విచ్చేస్తున్నారని, కావున శ్రీ రేణుక ఎల్లమ్మ పండుగకు ప్రతి ఒక్కరు పాల్గొని ఎల్లమ్మ తల్లి ఆశీర్వాదాలు పొందగలరని మాజీ సర్పంచ్ చెరుకు శివయ్య-లక్ష్మి దంపతులు కోరుతున్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**విశ్వంభర, పెద్ద శంకరంపేట** : బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు ఒక్కరోజు విద్యాబుద్ధులు నేర్పారు. జిల్లా కలెక్టర్ పూజ, డిప్యూటీ కలెక్టర్‌గా రాగవి, డిఈఓగా రాధిక, డిప్యూటీ డిఇఓగా అయోష, ఎంఈఓ నాగలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా కీర్తన, ఉపాధ్యాయులుగా సరళ, మానస, అఖిల, శ్రీవల్లి, వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయులు నాగవేణి, రాధిక, అశ్విని, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

## అపోలో డయాలిసిస్ క్లినిక్ ప్రారంభం



**విశ్వంభర, వరంగల్** : అపోలో హెల్త్, లైఫ్ స్టైల్ లిమిటెడ్ కు అనుబంధంగా ఉన్న అపోలో డయాలసిస్ క్లినిక్స్ తన కొత్త డయాలిసిస్ కేంద్రాన్ని వరంగల్ జిల్లా మూడో డివిజన్ ఆరేపల్లిలోనీ అపోలో రీచ్ ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ ప్రారంభించింది. తదనంతరం వైద్యులు మాట్లాడుతూ మూత్రపిండ సమస్యలు (కిడ్నీ సమస్యలు) ఎదుర్కొంటున్న రోగులకు అత్యుత్తమ డయాలిసిస్ వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. డా. నిర్మల్ పాపయ్య ఎం.డి. డీఎమ్ సీనియర్ నెఫ్రోలజిస్ట్, సంపత్ రావు, చైర్మన్ ఎన్ఎస్ఆర్ గ్రూప్ హాస్పిటల్లో అపోలో డయాలిసిస్ క్లినిక్ ను ఏర్పాటు చేయడం గర్వించదగిన విషయం అని అన్నారు. అధునాతన కిడ్నీ చికిత్సను అందించడంలో భాగస్వామ్యం కావడం మాకు ఆనందంగా ఉందని అన్నారు. సుధాకర్ రావు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థుల అద్భుత ప్రదర్శన



**విశ్వంభర, హైదరాబాద్** : ఆదివారం హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ అధ్యర్యంలో జరిగిన నాలుగోవ ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే అండ్ కుంగ్‌ఫు ఛాంపియన్ షిప్ - 2025లో షాద్‌నగర్‌కు చెందిన న్యూ పవర్ కుంగ్‌ఫు అకాడమీ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబర్చి మెడల్స్, సర్టిఫికెట్స్, కప్ గెలుపొందారు. ముఖ్య అతిథులుగా సినీ యాక్టర్స్ భానుచందర్, గౌతమ్ నంద పాల్గొని గెలుపొందిన విద్యా ర్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందచేసిన అభినందించారు. న్యూ పవర్ కుంగ్‌ఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్, అహ్మద్ ఖాన్‌లు భానుచందర్, గౌతమ్ నందలను శాలువతో సన్మానం చేశారు.

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలి: ఎల్లారెడ్డి



**విశ్వంభర, పరిగి** : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని తొండపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉండి జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కృషి చేశారని, పరిగి నియోజకవర్గ ప్రజలకు తన సొంత డబ్బులతో అంబులెన్స్ ఏర్పాటు చేశారని, తన నివాసం వద్ద హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేసి పేదలకు మెరుగైన వైద్యం అందే విధంగా కృషి చేశారన్నారు.

## పంటల నమోదు ప్రక్రియ



**విశ్వంభర, నాగారం**: నాగారం మండలంలో 2024-2025 యాసంగి సీజన్ లో 18,500 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేశారని అంచనా వేయడం జరిగింది. ఇందులో భాగంగా సాగుచేసిన పంటల వివరాలను క్షేత్రస్థాయిలో పంటలను సందర్శించి వ్యవసాయ విస్తరణ అధికారులు అంతర్జాలంలో నమోదు చేయడం జరుగుతుంది. ఇట్టి పంటల నమోదు కార్యక్రమంను వర్ధమానుకోట గ్రామంలో పి కృష్ణకాంత్ మండల వ్యవసాయ అధికారి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి శ్వేత మరియు రైతులు ఆకుల వెంకన్న, బిక్షం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నేరుగా విత్తే వరి పద్ధతిపై రైతులకు శిక్షణ



**విశ్వంభర, త్రిపురారం:** వ్యవసాయంలో అత్యాధునిక పరిజ్ఞానాన్ని రైతులకు అందిస్తూ వరి సాగులో వ్యయాన్ని తగ్గించి అధిక దిగుబడులు రాబట్టడంలో కృషి విజ్ఞాన కేంద్రం కంపసాగర్ వారి పరిజ్ఞానం, ప్రోత్సాహకాలు రైతులకు ఎంతగానో దోహదపడుతున్నాయి. కృషి విజ్ఞాన కేంద్రం రైతులను ప్రోత్సహిస్తూ అధిక లాభాలను అర్జించడంలో భాగంగా నేరుగా విత్తే వరి విధానం పై శిక్షణ కార్యక్రమం ను సోమవారం రోజున నీలాయిగూడెం గ్రామం, రైతు వేదిక లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, కంపసాగర్ ప్రొగ్రామ్ కో ఆర్డినేటర్..ఎస్ .శ్రీనివాసరావు, నేరుగా విత్తే వరి విధానం గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, శాస్త్రజ్ఞులు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీలో రూ.1.2 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం



**విశ్వంభర, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం** : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఛాంద్ర విలాస్, సిల్వర్ లీఫ్, అపర్ణ పాల్మ్ గ్రోవ్స్, రాయల్ పార్క్-2 మరియు వడ్డేర బస్తీ ప్రాంతాల్లో రూ.1.2 కోట్లతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను విప్ ఎమ్మెల్యే వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, ప్రజలకు మెరుగైన పారిశుధ్య నీటి పారుదల సౌకర్యాలను అందించడానికి ప్రజలకు అధునాతన వసతులు అందించేందుకు తాను అన్నివిధాల కృషి చేస్తున్నానని అన్నారు. అనంతరం త్వరితగతిన ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## వికలాంగులకు స్వయం ఉపాధి కల్పించండి



**విశ్వంభర, ఆమనగల్లు:** వికలాంగుల సమస్య గురించి ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రాములు నాయక్‌ని బీడీఐఎస్ రాష్ట్ర నాయకులు వారి కార్యాలయంలో కలిసి రాష్ట్రంలో వికలాంగుల సమస్యలపై చర్చించడం జరిగింది. దానిలో భాగంగా వికలాంగులకు పెన్షన్స్, స్వయం ఉపాధి విషయంలో తప్పకుండా తన వంతుగా కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. బీడీఐఎస్ రాష్ట్ర అధ్యక్షులు పాత్లావత్ రమేష్ నాయక్ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మురళి నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చిగురింత పారిజాతకు సత్కారం



**విశ్వంభర, బడంగ్పేట్** : శ్రీ సాయి బాలాజీ హోమ్స్ పేస్2 బడంగ్పేట్ అభినందన సభను నిర్వహించారు. 2006 సంవత్సరంలో చిగురింత నరసింహారెడ్డి రాజకీయం సర్పంచ్ గా మొదలై 2014 సంవత్సరంలో కార్పొరేషన్ వైస్ చైర్మన్ గా అంచెలంచలుగా ఎదుగుతూ ,ప్రజాసేవలో తరిస్తూ తనలో సగమైన ,సహ ధర్మచారిని సైతం ఎలాంటి బేషజాలు చూడక 31వ వార్డు కార్పొరేటర్ గా నిలబెట్టి గెలిపించారు. 2020 సంవత్సరంలో కార్పొరేటర్ ఎన్నికైన అతి చిన్న వయసులోనే మేయర్ గా ఎన్నికయి తనదైన శైలిలో ప్రజాసేవలో, ప్రజల మధ్య ఉంటూ 24/7 ప్రజలకు అండగా ఉంటూ రోడ్లు ,డ్రైనేజీ సిసికెమెరా ,పరిశుభ్రత మరియు విద్యుత్ దీపాల వెలుగులు నిరంతరం అందిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో ముందు ఉంటూ బోనాలు, వినాయక చవితి దసరా మరియు శ్రీరామనవమి పండుగలకు తమ వంతు సహాయం అందిస్తూ జాతీయ పర్వదినాలను ఘనంగా నిర్వహిస్తూ తమ దేశభక్తిని చాటుకుంటూ ప్రజల్లో సంతోషాలను నింపుతూ శాంతిభద్రతలకు రక్షణలో కీలకపాత్ర పోషిస్తూ, కాలనీ ప్రజలకు సుఖశాంతులను కల్పిస్తూ పారిజాత 2020బి2022 స్వచ్ఛత అవార్డు కింద క్లీన్ అండ్ గ్రీన్ అవార్డు ,ఇంటర్నేషనల్ మేయర్ ఇండియా నుండి ఇద్దరు మేయర్లు ఎంపికైన ఒక్కరిలో మనం బడంగ్ పేట్ మేయర్ ఉండడం కూడా ఒక గొప్పగా చెప్పుకోవచ్చు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కి 89 కోట్లు కేటాయించడం కూడా ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. మేం పదవిలో లేకపోయినా మిగులు బడ్జెట్తో మా యొక్క పూర్తికాలాన్ని సంతృప్తిగా పూర్తి చేశామని ప్రజలకు వివరించారు. కాలనీ ప్రెసిడెంట్ బద్దం రాములు గౌడ్, జనరల్ సెక్రెటరీ చంద్రపాల్ రెడ్డి కోశాధికారి పరమేష్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ మల్లికార్జున శర్మ, కృష్ణ కులకర్ణి ,రమేష్ రెడ్డి ,గోపి ,సంపత్ మరియు కాలనీ సభ్యులంతా కలిసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 29

# రంగరాజన్‌పై దాడి హేయమైన చర్య



**విశ్వంభర, షాద్‌నగర్:** ఒక బ్రాహ్మణ కుటుంబంపై జరిగిన దాడిని హేయమైన చర్యగా అభివర్ణిస్తూ, రామరాజ్యం పేరుతో దాడి చేసిన దుండగులను పట్టుకొని వెంటనే కఠినంగా శిక్షించి మళ్లీ ఇలాంటి పొరపాట్లు ఎవరూ చేయకుండా ఆ బ్రాహ్మణ కుటుంబం జోలికి ఎవరు రాకుండా పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ బ్రాహ్మణ సమాఖ్య పరిషత్ తాలూకా అధ్యక్షుడు రాజుల వెంకటేశ్వర్ రావ్, షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు వావిలాల సుజీవన్, తాలూక అధ్యక్షులు రామసత్య నారాయణ, పట్టణ అధ్యక్షులు వంగీపురం ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ లోని మొయినాబాద్ లో ఉన్న చిలుకూరు బాలాజీ ఆలయం ఎంత పేరు ప్రాముఖ్యత ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆలయాన్ని ప్రతిరోజు వేలాదిగా భక్తులు దర్శించుకుంటారు. ఇక్కడ వెంకటేశ్వర స్వామిని వీసా బాలాజీగా చెప్తుంటారు. ఇక్కడి స్వామివారిని పిలిస్తే పలికే దైవంగా భావిస్తారు. ఇక్కడికి భారీగా తరలివచ్చి. ప్రదక్షిణలు చేసి తమకు వీసా తొందరగా రావాలని మొక్కులు మొక్కుకుంటారు. చాలాప్రఖ్యాత ఆలయంగా పేరు తెచ్చుకున్న ఈఆలయ ప్రధాన పూజారీ సౌందర్య రంగ రాజన్ మరి యు అతని కుటుంబం పై కొంత మంది దాడులు చేశారు. అతని కుటుంబం పై జరిగిన దాడిని ఖండిస్తూ, దాడిచేసిన దుండగులను పట్టుకొని పోలీసులు వెంటనే శిక్షించాలని, ఇలాంటి చర్యలు మరొక్కసారి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆ కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలని అధికారులకు కోరారు.

## బీజేపీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ లక్ష్యంతో పనిచేస్తుంది



**విశ్వంభర, కరీంనగర్** : బిజెపి మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్కా విశ్వాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ నినాదం, లక్ష్యంతో పనిచేస్తుందని, కాంగ్రెస్ మాత్రం బీసీ హిందు, బీసీ ముస్లింల పేరిట విడగొట్టే మత రాజకీయాలు చేస్తుందని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మండిపడ్డారు. సోమవారం కరీంనగర్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మొదటి నుండి మత రాజకీయాలపై ఆధారపడిందని, అందుకే మైనార్టీలను ఓటు బ్యాంకుగా మలుచుకోవడానికి అనేక రాజకీయాలు చేసిందన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి హయాంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు, నేడు కులగణన పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హిందూ బీసీ, ముస్లిం బీసీ లు పనికిమాలిన రాజకీయ అడుగుల్లో భాగమేనన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అనే కొత్త పదాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు తీసుకువచ్చి హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు. బీసీల్లో ఎన్నో ఉపకులాలు ఉన్నాయని, ముస్లింలలో ఎన్నో ఉపకులాలు ఉన్నాయని, ఎవరి అర్హతలను బట్టి వారు బీసీ జాబితాలో ఉంటారన్నారు. బిజెపి ప్రభుత్వం హిందూ, ముస్లిం లని వేర్వేరు రాజకీయాలు ఏక్కడ చేయలేదని, కనీసం పథకాలు కూడా పెట్టలేదని, అందర్నీ సమాన దృష్టితో చూస్తూ ప్రభుత్వ పథకాలను అందిస్తుందన్నారు. పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, జిల్లాఅధ్యక్షుడు సమీపరివేజ్, జిల్లా ప్రధానకార్యదర్శులు మహమ్మద్ సమ్యుల్లా అహ్మద్, సయ్యద్ షహీదాద్, మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షదాబ్ పాల్గొన్నారు.

## తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగింది

### కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదు



**విశ్వంభర, భూపాలపల్లి:** తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే అత్యంత పారదర్శకంగా జరిగిందని, కులగణన సర్వేను మళ్లీ చేయా లన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం రోజు న భూపాలపల్లి నియోజక వర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అవగాహన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అంతకు ముందు మొగుళ్లపల్లి ఎంట్రన్స్ లోని రావిచెట్టు నుండి బస్టాండు సెంటర్ వరకు కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించగా, ఆ ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని చౌరస్తాలో జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందన్నారు. కులగణన సర్వేను మళ్లీ చేయాలన్న కేటీఆర్ వ్యాఖ్యలను బీసీ సమాజం క్షమించదని, 2014లో భారాసా సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

## కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే విజయం మనదే



**విశ్వంభర, భూపాలపల్లి** : రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి అన్ని గ్రామాల సర్పంచ్, ఎంపీ టీసీ, జడ్పిటిసి పదవులను కైవసం చేసుకోవాలని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మొగుళ్ళపల్లి మాజీ జడ్పిటిసి జోరుక సదయ్యలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం రోజున మొగుళ్లపల్లి మండలంలోని ఇప్పలపల్లి, గణేష్ పల్లి, గుండ్లకర్తి గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి కొడారి రమేష్ యాదవ్, జోరుక సదయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## రాష్ట్రీయ బాలల స్వస్థత కార్యక్రమం



**విశ్వంభర, మహబూబాబాద్:** సోమవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ అధ్యక్షతన రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పై సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఆర్ బి ఎస్ కే రాష్ట్రీయ బాల స్వస్థత కార్యక్రమం జిల్లాలోని స్కూల్స్ మరియు అంగన్వాడి సెంటర్లలో పిల్లలందరినీ స్క్రీనింగ్ చేసి జిల్లాలో గల డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కి పంపించి వారికి చికిత్స అందించాలని, అదేవిధంగా డైక్ సెంటర్లో ఫిజియోథెరపిస్ట్ దంత వైద్య నిపుణులు, సైక్రియాట్రిస్ట్, సోషల్ వర్కర్, వినికిడి సంబంధించిన నిపుణులు, పిల్లలందరికీ వైద్య సేవలు అందించాలని, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిఫరల్ అయిన కేసులు అన్నింటిని విధిగా సేవలు అందించాలని అన్నారు.

## వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామంలో కొత్తూరు పార్వతమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుని అట్టి బిల్లును స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికి అందజేశారు. వారి సహకారంతో మంజూరైన 17,500 రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్ స్థానిక నాయకులతో కలిసి కొత్తూరు పార్వతమ్మకు అందించారు. వెల్జాల్ ఉప సర్పంచ్ అజీజ్ స్థానిక నాయకులు ఏం యాదయ్య, ఏ శ్రీనివాస్ గౌడ్ చిలకం ఆంజనేయులు, బి.రవీ కుమార్, బుషమోని చంద్రమౌళి, భయ్య నిరంజన్, కొత్తూరు చెన్నయ్య, శీలం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాస్‌లైన్ సదస్సును జయప్రదం చేయండి



**విశ్వంభర, మహబూబ్ బాద్** : ఈ నెల ఫిబ్రవరి 28న సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలో అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని నేడు జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యాలయం ఈ నెల ఫిబ్రవరి 28న జరిగే చలో న్యూఢిల్లీని జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజుకు రోజు పెరిగిపోతున్న మత ఉన్మాదం, పతనం అవుతున్న లౌకిక విలువలు, ఫెడరల్ స్ఫూర్తి కి కలుగుతున్న అపార నష్టాల పై ఫిబ్రవరి 28న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదరికం, నిరుద్యోగం, అవినీతి పెద్ద ఎత్తున పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే మైనా ర్టీ మతస్థలను, నిమ్న కులస్తులను వేధింపులకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టించడం లేదని పైగా వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు.

## విశ్వంభర దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**విశ్వంభర, సంస్థాన్ నారాయణ పురం**: వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రికల క్యాలెండర్ ను మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన నాయకుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజల సమస్యలపై వెలికి తీసి కథనాలను అందిస్తున్న వీత్రీ న్యూస్ ఛానల్ , విశ్వంభర దినపత్రిక ను అభినందించారు. రాజకీయ సమస్యలపై ప్రతిరోజు వార్తలను సేకరించి ప్రచురిస్తున్న మీడియా అని పేర్కొన్నారు, రానున్న రోజుల్లో వీత్రీ న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రిక అంచలంచలుగా ఎదిగిపోవాలని కోరారు. మీడియా యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్ శికిలమెట్ల ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగ స్వామి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, బిఆర్ఎస్ నాయకులు శ్రీరాములు నరసింహ, సింగర్ సుక్క రామ్ నరసయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, నాయకులు రసాల వెంకటేష్, ఉప్పల ఆంజనేయులు, సాంస్కృతిక కళాకారుడు పాశం రాములు, బిజెపి నాయకులు దాసోజు వెంకటాచారి, ఉప్పల రాజయ్య, దూసరి వెంకటేష్, విడమ్ సాయి కిషోర్, గొల్లూరి శివ, నల్లబోతు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాలు ఆవిష్కరణ



**విశ్వంభర, మహబూబాబాద్:** మున్సి పాలిటీ పరిధిలోని శనీగపురం గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ చేశారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి . అంతేకాకుండా 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలి. సేవాలాల్ సేన నేడు శనిగాపురం సేవాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15న జిల్లాలోని 18 మండలాల్లో సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు, భోగ్ భండారో కార్యక్రమము నిర్వహిస్తున్నామని, దానికి సంబంధించిన కరపత్రాలను నేడు ఆవిష్కరించడం జరిగిందని అన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ అందజేత



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల మండల కేంద్రానికి చెందిన చుక్కని నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందినాడు. నరేష్ కుటుంబాన్ని ఆదుకునే క్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, జైపాల్ యాదవ్ సహకారంతో 60,000/- (అరవై వేల రూపాయల) ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. స్థానిక బీఆర్ఎస్ నేతలు మాజీ జడ్పీటీసీ దశరత్ నాయక్,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు తావివ్వకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ఉంటామని,సమాజ శ్రేయస్సే తమ ధ్యేయమని తెలిపారు. మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ రైతు డైరెక్టర్ మంగళ పల్లి నర్సింహ్మా, మాజీ వార్డు సభ్యులు రామచంద్రయ్య, మూడ అశోక్,మూడ రవి తదితరులు పాల్గొన్నారు.

# మానవ తప్పిదాలే ముఖ్యమైన సమస్యలు

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐఐటీ హైదరాబాద్ సాంకేతిక అధికారి డాక్టర్ ఎం.వి. సత్యానంద్

**విశ్వంభర, సంగారెడ్డి :** విమానయాన భద్రతలో పెరుగుతున్న విమాన ట్రాఫిక్, మానవ తప్పిదాలు, ప్రమాదాల ప్రాబల్యం వంటి ముఖ్యమైన సమస్యలు కీలక భూమిక పోషిస్తున్నాయని, వాటిని అధిగమించేలా మనం సాంకేతికను అభివృద్ధి చేసుకోవాలని ఐఐటీ హైదరాబాదులోని టిహాన్ లో విశిష్ట సాంకేతిక అధికారి డాక్టర్ వెంకట సత్యానంద్ ముట్నూరి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ విభాగం ఆధ్వర్యంలో 'ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, అడ్వాన్స్ డ్ ఎయిర్ మొబిలిటీ' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తక్కువ, అధిక ఎత్తులో ఉన్న ఎయిర్ స్పేస్ ఆపరేషన్ లకు సంబంధించిన డయాగ్నస్టిక్స్, ప్రోగ్నో స్టిక్స్ పద్ధతులపై విలువైన



అంతర్దృష్టులను అదించారు. ఎయిర్ క్రాఫ్ట్ స్ట్రక్చరల్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్ క్రాఫ్ట్ సిస్టమ్ హెల్త్ మేనేజ్మెంట్, ఎయిర్ ట్రాఫిక్, అర్బన్ ఎయిర్ మొబిలిటీ, అడ్వాన్స్ డ్ ఎయిర్ మొబిలిటీ వంటి కీలక రంగాలను డాక్టర్ ముట్నూరి విశదీకరించారు. అత్యంత సరళేతర విమానాల అప్సెట్ ప్రవర్తనను సంగ్రహించడం, నిజ సమజంలో ప్రమాద ప్రాంతాలను అంచనా వేయడం వంటి సమర్థవంతమైన ఎయిర్ ట్రాఫిక్ నిర్వహణకు చాలా అవసరమని ఆయన స్పష్టీకరించారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, ఇతర అధ్యాపకులతో కలిసి సత్కరించారు. డాక్టర్ నికుల్ జాని ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయగా, మాజీ విభాగాధిపతి డాక్టర్ వి.హిమబిందు వందన సమర్పణతో ముగిసింది. 36

### ఘనంగా జన్మదిన వేడుకలు



**విశ్వంభర, మహబూబాబాద్:** మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఉమా మురళి నాయక్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 26వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, నాయకులు మాట్లాడుతూ మీరు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య సురేష్ , పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ బట్టు దేవ్ సింగ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం వెంకన్న, రమణ బోయిన వీరన్న ,పొన్నబోయిన మాధవి పాల్గొన్నారు. 58

## భారతీయులపై అమెరికా దుర్మార్గపు పోకడలను ఖండించాలి

### పెట్టుబడిదారీ రాజ్యానికి దేశ ప్రతిష్ఠను తాకట్టు పెట్టిన మోడీ




**విశ్వంభర, హైదరాబాదు :** అమెరికా నుండి 104 మంది భారతీయ పౌరులను అమెరికా నుండి బహిష్కరించిన అమానవీయ, ఆమోద యోగ్యం కాని విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ, అమెరికా సైనిక విమానంలో సంకెళ్లు వేసుకుని, పరిమిత కదలికతో వ్యక్తులను సుదీర్ఘ ప్రయాణం చేయమని బలవంతం చేయడం మానవ గౌరవం ,ప్రాథమిక మానవ హక్కులను ఉల్లంఘించడమేనని, ఇటువంటి ప్రవర్తన శోచనీయం, తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ కూడలి వరకు వినూత్న పద్ధతిలో చేతులకు సంకెళ్లు వేసుకొని, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫ్లెక్సీను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు సంయుక్తంగా మాట్లాడుతూ భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. "మోదీ అమెరికా సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు. 'హౌడీ మోదీ', 'నమస్తే ట్రంప్' వంటి కార్యక్రమాల స్పాన్సర్లు 104 మంది భారతీయులు స్వదేశానికి పంపేందుకు గౌరవప్రదమైన ప్రయాణాన్ని ఏర్పాటు చేయలేకపోయారని, గొలుసులతో బంధించి, చేతులకు బేడీలు వేసి అత్యంత క్రూరంగా వ్యహరించారు అని ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. దౌత్యపరంగా ఇది మోదీ సర్కారు

## జయపురి కాలనీ అక్రమ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదు



**విశ్వంభర, హైదరాబాదు :** పోచారం మున్సిపాలిటీలోని ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన ఉన్న సర్వీస్ రోడ్డుకు ఆనుకుని ఉన్న జయపురికాలనీ సర్వే నెంబర్ 563, 55లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, రోడ్లు, పార్కు స్థలాల కబ్జాలపై పలువురు కాలనీ ప్లాట్ల యజమానులు సోమవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు,ప్లాట్ల యజమానులైన సీనియర్ పాత్రికేయుడు మామిడి సోమయ్య, అడ్వకేట్ ఏనుగు రామారావు, జగదీష్ కుమార్, లలిత, శ్రీనివాస్ తదితరులు హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 1968లో ఘట్కేసర్ గ్రామ పంచాయతీ అనుమతితో చేసిన 56.35 ఎకరాల జయపురి కాలనీ లే-అవుట్ పై ఇటీవల కన్నేసిన కొందరు భూకబ్జాదారులు, రియల్టర్లు,స్థానిక రాజకీయ నాయకులు కాలనీలోని పబ్లిక్ రోడ్లను, పార్కు స్థలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఫిర్యాదు చేశారు. తాము ఆ కాలనీ లే-అవుట్‌లో 2004-2005లో ప్లాట్లు కొనుగోలు చేశామని, భూకబ్జా దారులు పబ్లిక్ రోడ్ల ఆక్రమణలతో పాటూ తమ ప్లాట్లను కూడా కబ్జా చేస్తూ కాలనీలోకి తమను రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై తాము స్థానిక మున్సిపల్ కమీషనర్ కు, పోచారం పోలీసులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని, దీంతో ఆక్రమణలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రోడ్లు, పార్కులను, పేదల ప్లాట్లను ఆక్రమించి చేపట్టిన అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వారు హైడ్రా కమీషనర్ ను కోరారు.

### ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి కూలీలను

## వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి



**విశ్వంభర, రామన్నపేట:** ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి కూలీలను వ్యవసాయ కూలీలుగా గుర్తించి, ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, ఎల్లంకి గ్రామానికి చెందిన డా.నకరికంటి అశోక్ కోరారు. భారతదేశంలో ప్రజలు జీవనోపాధి లేక ఎంతో మంది చనిపోతున్నందువల్ల అప్పటి ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చి ప్రజలను ఆదుకోవడం జరిగిందని, ఉపాధి హామీ ద్వారా ఎంతో మంది వ్యవసాయ కూలీలు ఉపాధిలో పనిచేసే ప్రజలు జీవన ఉపాధి పొందారని, ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారిని 2023 నుంచి 20 రోజులు పని చేస్తేనే ఉపాధి హామీ కూలీలను గుర్తించి వ్యవసాయ కూలీలుగా డబ్బులు ఇస్తానని చెప్పడం అంటే వ్యవసాయ కూలీలు నష్టపోవడమేనని అన్నారు. ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి తగిన న్యాయం చేయడానికి ప్రభుత్వం పునరాలోచన చేసి ఉపాధి కూలీలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ ప్రభుత్వ మార్క్



**విశ్వంభర, హైదరాబాదు:** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన పదేళ్ల కాలంలో ఉపాధ్యాయ నియామకాల భర్తీని నాటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందే తడవుగా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు ఉపాధ్యాయ పదోన్నతులు కల్పించమన్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని ఆయన తెలిపారు. గడిచిన పదేళ్ళలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం వ్యవధిలోనే పురోగతి సాధించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో దుద్దిళ్ల శ్రీదర్ బాబు,పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ,జూపల్లి కృష్ణారావు, దామోదర్ రాజ నరసింహా,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి ఆయా జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ధర్నా చౌక్‌లో ప్రజా సంఘాల భారీ ధర్నా



**విశ్వంభర, హైదరాబాదు :** ఇందిరా పార్కు ధర్నా చౌక్‌లో ప్రజా సంఘాలతో భారీ ఎత్తున ధర్నానిర్వ హించారు. ఆ ధర్నాలో వివిధ ప్రజా సంఘాలతో పాటు తెలంగాణ జానపద పరి రక్షణ జేఏసీ (సిని మా, సకల జానపద కళలు, కళా కారుల సంక్షేమం) సంబంధించిన టీజేపీ జాక్ కళా కారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలం గాణ రాష్ట్రం లోని వివిధ జానపద కళలు, కళాకారుల సంక్షేమం కోసం 500 కోట్ల రూపాయల బడ్జెట్ కేటా యించి తెలంగాణ జానపద డవలప్ మెంట్ కార్పొరేష న్ ఏర్పాటుచేయా లని. ప్రతి కళా కారునికి పెన్షన్ ఇవ్వాలని, గృహ వసతి, బస్ పాస్, జీవిత భీమా పథ కాన్ని అమలు చేయాలని, కళల పోషణ కోసంవారి ప్రదర్శనలు ప్రభు త్వం ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రూప్‌కు వేష భూషనాల కొనుగోలుకు 50 వేల రూపాయలు కేటా యించాలని అన్నారు.

## చిత్తు చిత్తుగా కాంగ్రెస్ పార్టీని ఓడించాలి



**విశ్వంభర, హైదరాబాదు:** త్వరలో జరగనున్న జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చితు చిత్తుగా ఓడించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని అందరి బ్రతుకులను రోడ్డుపాలు చేసిందని, అందరూ ఐక్యతతో కలిసి ఉండి సమస్యలను సాధించుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఆర్ఎంపి పి.ఎం.పిల మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు మాజీ మంత్రి హరీష్ రావు మద్దతు గా ధర్నాకు హాజరై సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఆర్ఎంపి, పిఎంపిలపై బిఆర్ఎస్ హయాంలో ఎలాంటి కేసులు లేవన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో భయబ్రాంతులకు గురిచేసి, అక్రమ కేసులు పెడుతున్నారు అని మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అందరి బ్రతుకులు రోడ్డున పడ్డాయి.మ్యానిఫెస్టోలో ట్రైనింగ్ ఇచ్చి, సర్టిఫికెట్ ఇస్తామన్నారు.

## సాఫ్ట్ బాల్ పోటీలకు గోవిందారం పాఠశాల విద్యార్థి ఎంపిక



**విశ్వంభర, భీమారం:** జగిత్యాల జిల్లా భీమారం మండలం గోవిందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన బండపల్లి జశ్వంత్ 7వ తరగతి విద్యార్థి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లక్ష్మీరాం నాయక్ ప్రకటించారు. మెదక్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నాడని వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్ తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు అష్ఫాక్ హుస్సేన్ ఉపాధ్యాయని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు. ప్రధాన ఉపాధ్యాయులు మాట్లా డుతూ గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయికి ప్రాతినిధ్యం వహించడం గొప్ప విషయం అని తెలియజేశారు. జాతీయస్థాయిలో కూడా గొప్ప ప్రదర్శన చేయాలని జశ్వంత్‌కి షూ ప్రధానం చేశారు.

## దాడిచేసినవారిని తక్షణమే అరెస్టు చేయాలి



**విశ్వంభర, హైదరాబాదు :** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ పై రామరాజ్యం పేరిట వీరరాఘవ రెడ్డి అనే నేరగాళ్ళ ముఠా దాడిని అన్నమయ్య కళాక్షేత్రం, హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ తీవ్రంగా ఖండిస్తోంది. దీనికి సంబంధించి సోమవారం మధ్యాహ్నం హెచ్ పి ఈ జాతీయ నాయకుల బృందం రంగరాజన్ ను కలిసి పరామర్శించి ఆయనకు మద్దతు ప్రకటించారు. కలియుగ రామరాజ్య స్థాపనకోసం ఓ ప్రైవేటు సైన్యాన్ని తయారు చేస్తున్న తమకు సహకరించకుంటే తీవ్ర పరిణామాలుంటాయని రంగరాజన్ ని బెదిరిస్తూ, నోటికొచ్చిన దుర్భాషలాడిన ఆ గుంపులోని ఉన్మాదుల్ని తక్షణమే అరెస్టు చేసి, కఠినాతి కఠినంగా శిక్షించాలని జాతీయ జాతీయ అధ్యక్షులు ఖదిజ్ఞాసి త్రినాథ దాస్, అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ విజయశంకర స్వామి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంబంధిత అధికార యంత్రాంగం ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నాను. భారతీయ జనతాపార్టీ రంగరాజన్‌కు అన్నిరకాలుగా అండగా నిలబడుతుందని అన్నారు.

## కురుమ సంఘం ప్రధాన కార్యదర్శిగా కడల భాస్కర్ కురుమ



**విశ్వంభర, మహేశ్వరం :** మహేశ్వరం మండలం కురుమ సంఘం అధ్యక్షులుగా పోల్కం బాలయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా కడల భాస్కర్ కురుమ నూతన కమిటీకీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానందం కురుమ, జిల్లా అధ్యక్షులు సిద్ధల దశరథ్ కురుమ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పోల్కం బాలయ్య కురుమ ఉపాధ్యక్షులుగా పాండు, యాదయ్య, రఘుపతి మహేశ్వరం మండలం కురుమ సంఘం ప్రధాన కార్యదర్శిగా కడల భాస్కర్ కురుమ కోశాధికారిగా సురేష్, సహయ కార్యదర్శిగా కృష్ణ, రాజు, సలహా దారులుగా వెంకటేష్, రాయప్ప, ముత్యం, కృష్ణయ్య, మల్లేష్, బాల్రాజ్ లాలయ్య, కార్యవర్గ సభ్యులుగా శేఖర్, సురేష్, సాయిలు, గణేష్ తదితరులు ఎన్నుకున్నారు.

## బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



**విశ్వంభర, సంగారెడ్డి:** పటాన్‌చేరు నియోజకవర్గంరామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టా, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసం తప్పుడు నివేదికలు: ఆకుల శ్రీనివాస్



**విశ్వంభర, హైదరాబాద్:** పాతబస్తీ ఉప్పుగూడ డివిజన్ సాయిబాబా నగర్‌లో ఆకుల శ్రీనివాస్, బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీనివాస్ విలేకరుల సమావేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. ముఖ్యమంత్రి బీసీల పట్ల సవితి ధోరణి చేస్తున్నారని ఆరోపించారు. తెరాస ప్రభుత్వం ఇచ్చిన దానికి అనుగుణంగా కుల గణన సర్వే లో భాగంగా దాదాపు 20 లక్షల మంది పేర్లు గల్లంతు అయ్యాయి. కావున కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేకూరేలా చూడాలి లేకుంటే పెద్ద ఎత్తున అన్ని సంఘాలు ఏకమై బీసీలకు అన్యాయం జరగకుండా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సరిత, తిరుపతి శివ కుమార్, బిక్షపతి. హేమంత్ చారి, గుర్రం ఆంజనేయులు, లింగం, సత్య నారాయణ, మహమ్మద్ నాదిం. ప్రవీణ్ కుమార్. శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిపల్లి విద్యార్థి ఎన్ఎంఎంఎస్‌కు ఎంపిక



**విశ్వంభర, ఇనుగుర్తి :** ఇనుగుర్తి మండలంలోని కోమటిరెడ్డి హై స్కూల్ 8వ, తరగతి విద్యార్థి గుర్రం ప్రవీణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వ నేషనల్ మీన్స్‌కం మెరిట్ స్కాలర్షిప్(ఎన్.ఎం.ఎం.ఎస్)కు ఎంపికయ్యాడు. ఎఎంపిసి చైర్మన్ కొట్టం చామంతి యాకమూర్తి, ఉపాధ్యాయులు సోమవారం విద్యార్థిని శాలువాతో సన్మానించి అభినం దించారు. స్థానిక సోషల్ టీచర్ రుద్రపాటి రాజయ్య ప్రవీణ్ కుమార్‌కు వాచ్ బహుకరించి స్వయంగా చేతికి తొడిగి కితాబిచ్చారు.ఎన్నెంఎంఎస్ ఇంచార్జ్ మ్యాస్ టీచర్ ఇల్లెందుల నరేందర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పోటీ పరీక్షల దానికి సహకరించిన హెచ్ఎం జ్యోతి,తనతో పాటు స్పెషల్ క్లాసులతో శిక్షణ ఇచ్చిన గోలిశ్రీనివాస్ రెడ్డి, రుద్రపాటి రాజయ్య, సట్లరంగయ్యలను అభినందించారు.

## శిథిలావస్థలో ఉన్న శివాలయం కూల్చివేత



**విశ్వంభర, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో గల 200 ఏళ్ల నాటి శివాలయం పూర్తిగా శిథిలావస్థలో ఉన్నది. ఆ శివాలయం పునర్నిర్మాణానికై మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ భర్త రత్నాకర్ రెడ్డి గ్రామస్తుల సహకారంతో శిధిలావస్థలో ఉన్న శివాలయాన్ని కూల్చివేసి, నూతన శివాలయం పునర్నిర్మాణానికై కంకణ బద్ధుడైనాడు. కాగా సోమవారం రోజున శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు నూతన శివాలయానికి భూమి పూజ చేసి, శంకుస్థాపనలు చేశారు. శివాలయం గుడి నిర్మాణానికైఎంతో శ్రమిస్తున్నకసిరెడ్డిరత్నాకర్ రెడ్డిని గండ్రసత్యనారాయణ రావు అభినందించారు.

## ప్రజాస్వామ్యంలో రాడికల్ మూమెంట్‌కు స్థానం లేదు



**విశ్వంభర, హైద్రాబాద్ :** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ పై దాడిని విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముక్ పగుడాకుల బాలస్వామి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులు, దౌర్జన్యాలకు స్థానం లేదని పేర్కొన్నారు. రాడికల్ మూమెంట్ చెల్లదని హెచ్చరించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యము కల్పించి, అత్యంత క్రమశిక్షణతో దేవాలయాన్ని నిర్వహించడం రంగరాజన్ ప్రత్యేకత అని వివరించారు. సమాజంలో అంటరానితనాన్ని తుడిచివేసేందుకు రంగరాజన్ తీవ్రంగా కృషి చేస్తున్నారని, ఇలాంటి సందర్భంలో వారిపై దాడికి పాల్పడటం అత్యంత హేయమని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన దుండగులను చట్టపరంగా శిక్షించాలని పగుడాకుల బాలస్వామి డిమాండ్ చేశారు. ధర్మం కోసం పనిచేసే సంఘాలు, సంస్థలు చట్టానికి లోబడే పనిచేయాలని.. అప్పుడే రామరాజ్యం సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. దుండగులను చట్టపరంగా శిక్షించి, రంగరాజన్ గారికి రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సోమవారం ఆయన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## రాష్ట్ర విభజన హామీలు అమలు అయ్యేవరకు పోరాడుదాం



**విశ్వంభర, హైదరాబాదు :** కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌ను సవరించే వరకు రాష్ట్ర విభజన హామీలు అమలయ్యే వరకు సమస్యల ఐక్య ఉద్యమాలు నిర్వహిద్దామని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదు ఇందిరాపార్కు వద్ద జరిగిన మహా ధర్నాలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చాడు. జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ అదాని, అంబానీలకు మేలు చేకూర్చే విధంగా రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, మైనారిటీలు, మహిళలకు వ్యతిరేకంగా ఉన్నదని అన్నారు. విద్యా, వైద్య రంగాలను ప్రజలకు దూరం చేసే విధంగా ఉన్నదని, ఉపాధి అవకాశాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని, దీనిని సవరించే వరకు ఐక్యంగా పోరాడుదామని అన్నారు. ఈ కార్యక్రమం లో వీరభద్రమ్, ఎస్ వీరయ్య, జి నాగయ్య, చుక్కా రాములు, జూలకంటి రాంగ రెడ్డి ప్రజాసంఘాల నాయకులు రాష్ట్ర కన్వీనర్ ఎస్ వీరయ్య పాలడుగు భాస్కర్, టి సాగర్, ఆర్ వెంకట్ రాములు, మల్లు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బండ ప్రకాష్‌ను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు



**విశ్వంభర, బోడుప్పల్ :** మేడిపల్లి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ దేవేందర్ నగర్ కాలనీ శ్రీ పెద్దమ్మ తల్లి కమిటీ సభ్యులు దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం సభ్యులు,మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దొంతరబోయిన కృపాసాగర్ ఆధ్వర్యంలో సోమవారం దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం నాయకులు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. వారు సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కుక్కల రాజు,ప్రధాన కార్యదర్శి ఎల్ల బిక్షపతి, ఉపాధ్యక్షుడు కుక్కల వెంకటేష్,గుండవేని శ్రీనివాస్,కోశాధికారులు కుక్కల స్వామి,హనుమంతు రాజు,సంయుక్త కార్యదర్శి బండారి రాజు,సాంస్కృతిక కార్యదర్శి ఈగ సాయికిరణ్, ముఖ్య సలహాదారులు ఎల్ల మల్లేష్,ముత్యాల సత్తయ్య, పంగ శ్రీను పాల్గొన్నారు.

విశ్వంభర
V3 NEWS

# స్థానిక సంస్థల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి : హరీశ్‌రావు




**విశ్వంభర, హైదరాబాద్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద ఆర్‌ఎంపీ, పీఎంపీలు నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చింది ఏముంది.. చేసిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలు ఎవరు వచ్చినా ప్రతి రోజు సీఎం కలుస్తడు అంటడు అని.. 15 నెలలు అయినా ఎవరికీ కలువలేదన్నారు. కోడంగల్ వాళ్లను కూడా రానివ్వని పరిస్థితి నెలకొందన్నారు. మీ సత్తా చూపే సమయం వచ్చిందని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. కలిసి ఉండాలని.. విడిపోయి ఉండొద్దన్నారు. అప్పుడే బలం ఉంటుందన్నారు. **బుద్ధి చెప్పేందుకు కంకణం కట్టుకోవాలి..** కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేందుకు కంకణం కట్టుకోవాలని.. రేవంత్ రెడ్డి గాల్లో ఉన్నడని.. గాలి మోటర్లు, విమానాల్లో తిరుగుతున్నన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటే బలమని.. వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో ఆర్‌ఎంపీ, పీఎంపీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి, ప్రశ్నిస్తా నిలదీస్తానన్నారు. ఇప్పటికే అరెస్టు చేసిన వారి మీద వెంటనే విడుదల చేయాలని.. అక్రమ కేసులు ఎత్తివేయాలని బీఆంఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఏ జిల్లాలో ఎక్కడ ఇబ్బంది వచ్చినా మీకు బీఆర్ఎస్ జెండా అండగా ఉంటదన్నారు. ఓట్లప్పుడు ఎన్నో మాటలు చెప్పిండని.. అధికారంలోకి వచ్చాక మాట మార్చుతున్నాడని మండిపడ్డారు. అడిగితే ఉల్టా కేసులు పెట్టి జైల్లో వేస్తున్నడని.. పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నారు. **ఏ పని కావాలన్నా 30శాతం కమిషన్..** 30 పర్సెంట్ గవర్నమెంట్ అని ఎమ్మెల్యేలు చెబుతున్నారని.. ఏ పని కావాలన్నా 30శాతం కమిషన్ కావాల్సిందేనన్నారు. పోలీసు వాళ్లకు జీతాలు రావడం లేదని.. ఆరోగ్య భద్రత పని చేస్తలేదని విమర్శించారు. పోలీసులు, ఆటో డ్రైవర్లు అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఇబ్బంది పెడుతుందని.. ఉద్యోగస్తులకు డీఏలు పెండింగ్, రిటైర్మెంట్ అయిన వారికి బెన్ఫిట్స్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. మాటల గారడీ, అంకెల గారడీ అని అందరికి అర్థం అయ్యిందదన్నారు. ఎంఎటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదామని చూస్తున్నరన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయి ప్రచారం చేసిండు. 80 స్థానాల్లో 77కి డిపాజిట్లు గల్లంతయ్యాయని విమర్శించారు. ఇక్కడ పని చేసి వేరే రాష్ట్రాల్లో వెళ్లి ప్రచారం చేసుకోవాలని.. తెలంగాణలో ఏ ఊళ్లకు పోయినా నీ పాలన గురించి చెబుతారు రేవంత్ రెడ్డి అంటూ చురకలంటించారు. **ఉపన్యాసాలు దంచుడు కాదు..** కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో ఉపన్యాసాలు దంచడం కాదు.. గల్లీకి పోదాం రా రేవంత్ రెడ్డి అంటూ సవాల్ విసిరారు. వడ్ల బోనస్ పైసలు ఇప్పటికీ వేయలేదు. 440 కోట్లు పెండింగ్ ఉన్నాయన్నారు. మన నెత్తి కొట్టి మనకు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి కొత్తగ చేసిందేం లేదన్నారు. ఒకే ఏడాదిలో లక్షా 47వేల కోట్ల అప్పు చేసిండని.. ఒక ప్రాజెక్టు కట్టింది లేదు.. ఓ కాళేశ్వరం కట్టింది లేదు.. చెరువు చెక్ డ్యాం నిర్మించింది లేదన్నారు. రేవంత్ ఒకే ఏడాదిలో రూ.1.47లక్షల కోట్లు అప్పు చేశాడని విమర్శించారు. కోటీశ్వరులను చేస్తానని పైసా ఇవ్వలేదు.. ఒక్క రూపాయి వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని.. మహిళలను కోటీశ్వరులను చేస్తానని పైసా ఇవ్వలేదన్నారు. ఎవరూ ధైర్యం కోల్పోవద్దని.. కష్టం వస్తే పోరాడాలని.. సమస్యను పరిష్కారం చేసుకోవాలన్నారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు 20ఏండ్ల క్రితం ప్రభుత్వ జాగాలో, ప్రభుత్వ పైసలతో భవనాలు కట్టించి, మీ ఆత్మగౌరవం కాపాడామన్నారు. అసెంబ్లీలో నేను, బయట మీరు పోరాటం చేయండి.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సురుకు పెట్టాలన్నారు. ఓట్ల రూపంలో కర్రు కాల్చివాత పెట్టాలన్నారు. ప్రజలు ఎంత కోపంగా ఉన్నరో జిల్లా పరిషత్ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. వైద్యారోగ్య మంత్రివద్దకు తీసుకువెళ్లి మీ సమస్యలకు పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తామన్నారు.

## పెద్దగట్టు జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వాహనాల మళ్లింపు



విశ్వంభర, సూర్యాపేట జిల్లా: తెలంగాణ రాష్ట్ర రెండవ అతిపెద్ద జాతర దురాజుపల్లి పెద్దగట్టు జాతర ఫిబ్రవరి 16వ తేదీ నుండి జరగనున్న సందర్భంగా జాతీయరహదారి 65 పై సూర్యాపేట జిల్లా పోలీస్ వాహనాల మళ్లింపు కు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగినదని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయరహదారిపై వాహనాల మళ్లింపు, జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్ స్థలాలకు సంభందించి రూట్ మ్యాపు లను సిద్దం చేయడం జరిగిందన్నారు. జాతర సందర్భంగా రోజు మూడు విడతల్లో 24 గంటలు పోలీసు బందోబస్తు నిర్వర్తిస్తాం అన్నారు. ప్రజలు , భక్తులు, వాహనదారులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని అన్నారు. తేది: 16-02-2025 రోజు తెల్లవారుజాము నుండి జాతీయరహదారి 65 పై వాహనాల మళ్ళింపు ఆంక్షలు ఉంటాయి. వాహనాల మళ్లింపులను వాహనదారులు గమనించాలని కోరారు.

## మేం రాజకీయాల నుండి తప్పుకుంటాం: డాక్టర్ దిడ్డి సుధాకర్



**విశ్వంభర, హైదరాబాదు:** సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 10-02-2024 నాడు మెదక్, జహీరాబాద్ నియోజకవర్గం నుంచి దాదాపు 15 మంది సభ్యులు ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఆప్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ.. సామ దాన భేద దండోపాయాలని ఉపయోగించి ఆమ్ ఆద్మీ పార్టి ని అష్ట దిగ్బంధనం చేసినా రెండు కన్నా తక్కువ శాతం ఓట్లతో ఓడిపోవడం జరిగింది. నైతిక విజయం మా పార్టి దే. అరవింద్ కేజ్రీవాల్ పై చేసిన ఆరోపణలు 6 నెలల్లో ప్రూవ్ చేయండి. మేం రాజకీయాల నుండి తప్పుకుంటాం లేదా మీ ప్రభుత్వం రాజీనామా చేయాలి... ఛాలెంజ్ చేశారు. పార్టీలో చేరిన ఒక్కొక్కరు వేల మందితో సమానం అని.. మును ముందు భారతదేశం అంతట పార్టీ విస్తరించి 2029 ఎన్నికల్లో కేజ్రీవాల్ ను ప్రధాని చేసే దిశగా పనిచేస్తామన్నారు. బిజెపి కుల, మత రాజకీయలు చేయడం మానాలన్నారు. మాజీ కోర్ కమిటీ మెంబర్ రాము గౌడ్, డాక్టర్ అన్సారి, డాక్టర్ లాక్ష్యా నాయుడు, జావిద్ షరీఫ్, రాజేశ్వర్, ఉమా రాణి,సుందర్‌జేమ్స్,నిజాముద్దీన్, సుల్తాన్, దర్శనం రమేష్, కొడంగల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పోలీసులు పిడిఎస్ బియ్యం పట్టివేత..

- 50 బస్తాల రైస్, బొలెరో స్వాధీనం..
- 4గురిపై కేసు నమోదు, ఎస్సై రమేష్ బాబు.



**విశ్వంభర, నెల్లికుదురు:** అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బిర్యాని నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని వావిలాల క్రాస్ రోడ్డు వద్ద పిడిఎస్ రైస్ తో వెళ్తున్న బొలెరో వాహనం అడ్డగించి పట్టుకున్నాం. పరిశీలించగా 50 బస్తాల(25 క్వింటాల్)ప్రజా పంపిణీ వ్యవస్థకు చెందిన బియ్యం లభ్యమయ్యాయి. బొలెరో తో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకుని బానోతు రామ్మ,గుగులోతు ప్రశాంత్, కావటి శ్రీనివాస్, మార్త యుగంధర్ అనే నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

## గంజాయి పట్టుకున్న కేసముద్రం పోలీసులు



**విశ్వంభర, మహబూబాబాద్:** 10.02.2025 న ఉదయం 1100 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఉప్పరపల్లి క్రాస్ రోడ్ దగ్గర ముగ్గురు వ్యక్తులు అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నారని పక్కా సమాచారం రాగా అట్టి విషయంలో కే సముద్రం ఎస్సై మురళీదర్ తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని పట్టుకుని విచారించగా వివరాలు తెలిపారు . బానోత్ హరినాధ్, గుగులోత్ చరణ్, లునవత్ ప్రవీణ్ కుమార్ ట్రైన్ లో వెళ్లి ఒడిస్సాకు చెందిన నబీన్ ప్రధాన్ అను వ్యక్తి వద్ద నాలుగు కిలోల గంజాయి (విలువ రూ. 100000)కొనుక్కొని ట్రైన్ లో మహబూబాబాద్ వచ్చి అక్కడి నుండి కేసముద్రం వచ్చి, వాహనం కోసం ఎదురు చూస్తుండగా , పోలీస్ వారు పట్టుకొని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. నాలుగో వ్యక్తి నబీన్ ప్రధాన్ పరారిలో ఉన్నట్లు , ఇట్టి కేసులో ప్రతిభ కనబర్చిన రూరల్ సీఐ సర్వయ్య ని, కేసముద్రం ఎస్సై మురళీధర్, పిసి లు నరేష్, రామకృష్ణ,చంద్రయ్య,మధులనుమహబూబాబాద్‌జిల్లాఎస్పీసుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

## మండల గౌడ సంఘం నాయకుల ఆర్థిక సహాయం




**విశ్వంభర, మహబూబ్నగర్ :** మూసాపేట మండలం నందిపేట గ్రామానికి చెందిన బుచ్చన్న గౌడ్ గత పది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన దశదిన కర్మ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘం మూసాపేట మండల సంఘం నాయకులు పాల్గొని బుచ్చన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు .బుచ్చన్న గౌడ్ ఆత్మ ఎక్కడున్నా ఆయన ఆత్మ శాంతించాలని కోరుతూ.. మండల గౌడ సంఘం నుండి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల నగదును అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బుచ్చన్న గౌడ్, నల్ల తిరుపతయ్యగౌడ్ ,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కోశాధికారి శరత్ చందర్ గౌడ్, గౌడ నాయకులు విజయ్ కుమార్ గౌడ్, చంద్రయ్య గౌడ్ తదితరులు ఉన్నారు.

## సింధు హాస్పిటల్‌ను ప్రారంభించిన: ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు గారు



**విశ్వంభర, భద్రాచలం :** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే వెంకటరావు అన్నారు. సోమవారం పట్టణంలలోని బ్రిడ్జి రోడ్డునందు నూతనంగా ఏర్పాటు చేసిన సింధు చెవి ముక్కు ,గొంతు, స్కిన్, జనరల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. అనంతరం డాక్టర్స్ ఒపి కన్సల్టేషన్ రూంలను ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ పి.రాజశేఖర్ , డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి , జనరల్ వార్డ్‌లను డాక్టర్ అక్కినేని లోకేష్ , ఫార్మసీ ను బి.ది కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పరిమి సోమశేఖర్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మహమూద్ పాషా అవసరమైన వారికి ఎండోస్కోపీ పరీక్ష ఉచితంగా చేశారు ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ జె శ్రీను నాయక్ హాస్పిటల్ నిర్వాహకులు ఈ ఎన్ టి సర్జన్ డాక్టర్ మహమ్మద్ పాషా, డాక్టర్ ఈ ఉదయ్, ప్రముఖ డాక్టర్ ఎల్‌సురేష్ కుమార్ కంటి వైద్యులు డాక్టర్ నారాయణ, సభ్యులు మురళి హాస్పిటల్ నిర్వాహకులు కొప్పుల.మురళి నాగరాజు పాల్గొన్నారు.

## సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**విశ్వంభర, భద్రాచలం :** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక సరోజిని బుద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ నేతృత్వంలో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ గారు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్ గారు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. గొప్ప సేవ గుణం కలిగినటువంటి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా,సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా సరోజిని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని. మంత్రి పొంగులేటి గారి కార్యాలయం ఇన్చార్జిగా ఉన్నటువంటి దయాకర్ రెడ్డి సమస్యలతో కార్యాలయానికి వచ్చే ప్రజలను ఆప్యాయమైన పలకరింపుతో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తీరుస్తుంటారు.

## అభాగ్యులకు అండగా జాంబవ మహాసేన



**విశ్వంభర, రామన్నపేట:** మండలంలోని నీర్నెముల గ్రామంలో గతవారం 2వ తేదీన అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన చిప్పలపల్లి రామక్క కుటుంబానికి 12,600 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి అండగా నిలుస్తామని జాంబవ మహాసేన నాయకులు అన్నారు. జాంబవ మహాసేన ఎల్లప్పుడూ నిరుపేదలకు అండగా నిలుస్తుందని వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పిస్తుందని అన్నారు.



రాజస్థాన్ మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ ను హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు డా. సంపత్ కుమార్ పాల్గొన్నారు.
విశ్వంభర, హైదరాబాదు

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి



**విశ్వంభర, బషీర్ బాగ్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు చేయాలని టీఎస్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కే.ఆర్ రాజ్ కుమార్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రవీందర్, వెంకట్, శ్రీనివాస్, లలిత్, ఎన్ వి నాయుడు, బాలాపూర్, శ్రీహరి గౌడ్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల అనాథ ఆశ్రమం నిర్వహించడం అభినందనీయం



**విశ్వంభర, సూర్యాపేట :** వృద్ధుల అనాథ ఆశ్రమం నిర్వహించడం అభినందనీయమని డీఎస్పీ రవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ రోడ్డులో అమ్మనాన్న గ్రామ సేవా సమితి ఆనాథ ఆశ్రమం ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులను పట్టించుకోలేని రోజుల్లో ఇలాంటి అనాథ ఆశ్రమం ఏర్పాటు చేసి చేరదీయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు పెద్దపోలు నిర్మల, పుల్లయ్య గౌడ్, బైరు రమేష్, అహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష



**విశ్వంభర, హైదరాబాదు:** గనులు, ఖనిజాభివృద్ధి శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి: సిఐ గణేష్.



**విశ్వంభర, నెల్లికుదురు:** త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవడానికి సహకరించాలని తొర్రూరు సిఐ గణేష్ ప్రజలకు సూచించారు. మండలంలోని మేచరాజు పల్లిలో సోమవారం సాయంత్రం సిఐ, ఎస్ఐ చిర్ర రమేష్ బాబుతో కలిసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గతంలో ఉండి పాడైపోయిన సీసీ కెమెరాలను రిపేర్ చేయించారు. గ్రామస్తుల సహకారంతో మరో 7 చోట్ల కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ఎలక్షన్ల సమయంలో ఎవరైనా దౌర్జన్యాలకు,బెదిరింపులకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో అగ్నిప్రమాదం : భారీగా ఆస్తి నష్టం



**విశ్వంభర, హైదరాబాదు:** పాతబస్తీలో సోమవారం నాడు భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. పాతబస్తీ మదీనా అబ్బాస్ బహుళ అంతస్తుల భవనంలో భారీ మంటలతో ఒక్క సారిగా ఆ ప్రాంతమంతా ఉలిక్కిపడ్డట్టుగా కనిపించింది. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన హైదరాబాద్ పాత బస్తీలోని దివాన్ దేవిడిలో సోమవారం తెల్లవారుజామున సంభవించిన అగ్ని ప్రమాదంతో అక్కడ ఉన్నటువంటి బహుళ అంతస్తుల భవనం నాలుగో అంతస్తులు భారీ మంటలతో పరిసరాలన్నీ ఒక్కసారిగా నల్లటి దట్టమైన పొగతో నాలుగో అంతస్తులోని బట్టల దుకాణం సముదాయాలు ఒక్కసారి మంటలతో నిండిపోయాయి. భారీ ఆస్తి నష్టం జరిగినట్లు అక్కడి పరిస్థితులను చూస్తే తెలుస్తుంది. పోలీసుల పర్యవేక్షణలో జరిగిన అగ్ని ప్రమాదం గురించి ఆస్తి నష్టం గురించి విచారణ కొనసాగుతుంది.

## దొడ్డి కొమురయ్య పాట చిత్రీకరణకు ముహూర్తపు క్లాప్ కొట్టి ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**విశ్వంభర, జనగామ జిల్లా:** కెఎమ్ టివి వ్యవస్థాపకులు ఖాసిం నిర్వహణలో రూపొందుతున్న అమరుల యాదిలో దేవురుప్పుల మండలం, కడవెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య స్తూపం చేయడం జరిగింది. పేద వారికి కావాల్సిన అవసరం అయిన వస్తువులు అందించాడని ముందుంటామని అన్నారు. పాఠశాల ముందు వాహనాలు స్పీడ్ గా వెల్లుతున్నాయని హెడ్ మాస్టర్ మా దృష్టికి తీసుక రాగా వెంటనే మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్స్ నిర్మించామన్నారు.

## శిక్షలు పడితేనే నేరస్తుల్లో భయం ఎక్సైజ్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** నేరాలకు పాల్పడుతున్న నేరస్తులకు శిక్షలు పడితే వారిలో భయం ఏర్పడుతుందని, నేరాలకు పాల్పడాలని భావించేవారికి కూడా నేరస్తులకు పడే శిక్షలు కనువిప్పు కలిగేలా చేస్తాయని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి అన్నారు. అబ్కారీ భవన్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలు కేసుల్లో శిక్షలు పడేలా కృషి చేసిన 29 మంది అధికారులకు కమలాసన్‌రెడ్డి క్యాష్ రివార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ ఫ్రీ స్టేట్‌గా చేయాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు ఓ వైపు ఎక్సైజ్‌శాఖ, మరో వైపు రెవెన్యూశాఖ గంజాయి, డ్రగ్స్, ఎన్‌పీడీఎల్ కంట్రోల్ చేసేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేసులను సరైన నీతిలో విచారించిన సమయంలో నిందితులక శిక్షలు పడుతాయన్నారు. పోలీసుల తరహాలో విచారణ జరిపిన సమయంలో నిందితులకు శిక్షలు పడుతాయన్నారు. పోలీసుల రీతిలో ఎక్సైజ్‌శాఖ పని చేయించడానికి పోలీస్ అకాడమీలో శిక్షణ ఇప్పించే కార్యక్రమం చేపట్టామన్నారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఎక్సైజ్‌శాఖలో తక్కువ కేసుల్లో శిక్షలు పడ్డాయని.. ఈ విషయంలో సరియైన మార్గదర్శం చేయడంతో 2024లో పది కేసుల్లో ఐదేళ్లు, మూడేళ్లు శిక్షలు పడడం మంచి పరిణామమని కమలాసన్‌రెడ్డి పేర్కొన్నారు. గతం ఎలా గడిచినా.. ప్రస్తుతం నమోదు అవుతున్న కేసుల్లో శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. డైరెక్టర్ మార్గదర్శంలో ఎక్సైజ్‌శాఖలో కూడా కేసుల నమోదు నుంచి శిక్షలు పడే వరకు సిబ్బంది తర్ఫీదు పొందారని, సిబ్బందికి క్యాష్ రివార్డులతో ప్రోత్సహించడం ఆనందంగా ఉందని జాయింట్ కమిషనర్ ఖరేషీ అన్నారు. 34 కేసుల్లో ప్రతిభ కనబరిచిన 29 మందికి డైరెక్టర్ చేతుల మీదుగా క్యాష్ రివార్డులను అందించారు. అవార్డులు అందుకున్న వారిలో సంగారెడ్డి, ఖమ్మం, నల్లగొండ ప్రాంతానికి చెందిన ఎక్సైజ్‌శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ, అడిషనల్ ఎస్పీ భాస్కర్, ఎక్సైజ్ సూపరిండెంట్లు ప్రదీప్‌రావు, నంద్యాల అంజిరెడ్డి, డీఎస్పీ తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ రాజ్ ఏఈ

విశ్వంభర, వరంగల్ : ఇంటి నిర్మాణం అనుమతి కోసం లంచం తీసుకుంటూ పంచాయతీ రాజ్ ఏఈ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..వరంగల్ జిల్లా సంగెం మండలం కుంటపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి నిర్మాణం అనుమతి కోసంమండలానికి చెందిన పీఆర్ ఏఈ రమేష్‌ను కలిశాడు. అందుకు ఏఈ రూ.10వేలు లంచం డిమాండ్ చేశాడు. చేసేదేమి లేక సదరు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు సోమవారం హనుమకొండ సుబేదారిలో బాధితుడి నుంచి పది వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పోలీసుల కస్టడీకి మస్తాన్ సాయి.. రెండో రోజుల విచారణకు అనుమతి



**విశ్వంభర, మణికొండ:** డ్రగ్స్ కేసుతో పాటు, అమ్మాయిల అశ్లీల వీడియోల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మస్తాన్ సాయికి రాజేంద్రనగర్ కోర్టు పోలీసు కస్టడీ విధించింది. ఈ కేసులో ఇప్పటికే పలు కీలక విషయాలు వెల్లడవ్వగా.. వీటిపై మరింత లోతుగా తెలుసుకునేందుకు మస్తాన్ సాయిని విచారణ జరపాలని నార్సింగి పోలీసులు భావించారు. ఐదు రోజుల కస్టడీకి మస్తాన్ సాయిని అప్పగించాలని నార్సింగి పోలీసులు కోరారు. అయితే దీనిపై విచారణ జరిపిన రాజేంద్ర నగర్ కోర్టు రెండు రోజులు మాత్రమే కస్టడీకి అనుమతినిచ్చింది. రాజేంద్రనగర్ కోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీన మస్తాన్ సాయిని నార్సింగ్ పోలీసులు కస్టడీలోకి తీసుకోనున్నారు. ఈ నెల 15వ తేదీ వరకు మస్తాన్ సాయి పోలీసుల కస్టడీలో ఉండనున్నారు. సినీ హీరో రాజ్ తరుణ్ వ్యవహారంలో లావణ్య ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు ఇటీవల మస్తాన్ సాయిని అరెస్టు చేశారు. పావని బౌల్డర్ విల్లాలో ఆయన్ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. అతని ఇంటి నుంచి ఓ హార్డ్ డిస్క్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఫిర్యాదు చేసిన సమయంలో లావణ్య కూడా మరో హార్డ్‌డిస్క్‌ను అందజేసింది. వీటిని పరిశీలించిన పోలీసులు వందలాది మంది అమ్మాయిల అశ్లీల వీడియోలు ఉన్నట్లు గుర్తించారు.

## రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి



**విశ్వంభర, హైదరాబాద్:** చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సౌందర రంగరాజన్‌పై కొంత మంది అతివాద వ్యక్తులు దాడి చేయడం అత్యంత దుర్మార్గమని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని, రోజురోజుకూ రాష్ట్రంలో హింసాత్మక ఘట నలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులపై దాడి ఎవరు చేసినా, ఏ పేరిట చేసినా ప్రభుత్వం ఉపేక్షిం చకూడదని పేర్కొన్నారు.

## ఆదివాసీలను చంపివేయడాన్ని రాష్ట్రపతి అడ్డుకోవాలి

**విశ్వంభర, హైదరాబాద్:** జాపూర్‌లో కొనసాగుతున్న హత్యకాండను , ఆదివాసీలను చంపివేయడాన్ని రాష్ట్రపతి అడ్డుకొవాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సూర్యం సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. చత్తీష్ ఘడ్ రాష్ట్రంలో బిజెపి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసులపై, మావోయిస్టులపై భారీ ఎత్తున హత్యాకాండ ఎడతెరిపి లేకుండా కొనసాగుతున్నదని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో షెడ్యూల్డ్ 5.6 లలో షెడ్యూలు ప్రాంతాల రక్షణకు రాష్ట్రపతికే అన్నిరకాల అధికారాల్ని కట్టబెట్టిందన్నారు. ఈ అమానుష, కిరాతక హత్యాకాండను భారత రాష్ట్రపతి అడ్డుకునేలా ఆదేశాలివ్వాలనీ, మా పార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. జీవించే హక్కును హరిస్తున్న బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫాసిస్టు విధానాలను ఖండించాలని అన్ని వర్గాల ప్రజానీకాన్ని కోరుతున్నాం అని పేర్కొన్నారు.

## మున్నూరుకాపుల పోరుబాట

**విశ్వంభర, ఖైరతాబాద్:** కులగణన సర్వే తప్పుల తడకపై మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో పోరుబాటకు సిద్ధంకావాలని సంఘం నేతలు పిలుపునిచ్చారు. ఈ నెల 17న కలెక్టరేట్ల ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించి, వినతిపత్రాలు ఇవ్వాలని, 23న ఎమ్మెల్యేల ఇండ్ల ఎదుట నిరసనలు చేపట్టాలని తెలిపారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పలువురు వక్తలు పాల్గొని కులగణన సర్వే తప్పులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కుల గణన సర్వేపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మౌనం వీడాలని వారు డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ మాట్లాడుతూ 2014లో27 లక్షలుగా ఉన్న మున్నూరుకాపులు 2024 వచ్చేసరికి 13 లక్షలే ఉన్నట్టు ప్రభుత్వం కులగణన నివేదికలో పొందుపర్చినట్టు చెప్పిందని, ఆ లెక్కలు శుద్ధ తప్పులేనని విమర్శించారు. ప్రస్తుతం మున్నూరుకాపుల సంఖ్య 40 లక్షలకు పైగా ఉంటుందని, ప్రభుత్వ తప్పుడు లెక్కలను నిరసిస్తూ ఈ నెల 17, 23 తేదీల్లో జరిగే నిరసనల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విఠల్ మాట్లాడుతూ ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ దేశమంతా బీసీల సర్వే చేయాలని డిమాండ్ చేస్తున్నారని, కానీ, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఆయన నోటి ద్వారా వచ్చిన బీసీల సమగ్ర కులగణన తప్పుల తడకగా మారితే ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు.

# హిందూ ధర్మం మహాసముద్రం వంటిది

- తెలంగాణలో రామ రాజ్యం పేరుతో రావణ రాజ్యం చేస్తామంటే తీవ్ర చర్యలు
- చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్‌ను పరామర్శించిన మంత్రి కొండా సురేఖ
- దాడికి పాల్పడిన వారి పై చట్ట పరంగా తీవ్ర చర్యలకు ఆదేశం
- భావోద్వేగాలకు లోను కాకుండా సంయమనం పాటించాలని పిలుపు



**విశ్వంభర, హైదరాబాద్:** హిందూధర్మం ఎన్నో నదులను తనలో కలుపుకునే మహాసముద్రం వంటిదని, అదే హిందూ ధర్మం గొప్పతనమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ అన్నారు. రామరాజ్యం పేరుతో తెలంగాణ రాష్ట్రంలో అశాంతిని సృష్టిస్తూ రావణ రాజ్యం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని మంత్రి స్పష్టం చేశారు. కొందరు దుండగుల దాడిలో గాయపడి తీవ్ర విచారంలో వున్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకులు రంగరాజన్ తో పాటు వారి తండ్రి సౌందర రాజన్ ను మంత్రి సురేఖ వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి అన్నివేళలా అండగా వుంటుందని మంత్రి వారి కుటుంబానికి భరోసానిచ్చారు. సీఎస్ రంగరాజన్ పై జరిగిన దాడిని మంత్రి సురేఖ తీవ్రంగా ఖండించారు. సంఘవ్యతిరేక శక్తులు తమ స్వప్రయోజనాల కోసం రాముని పేరుతో రాజకీయాలు చేస్తూ, ప్రశాంతంగా సాగుతున్న తెలంగాణ సమాజాన్ని అశాంతికి గురిచేసే చర్యలను ఉక్కుపాదంతో అణచివేస్తామని తేల్చి చెప్పారు. ఎంతో ప్రాచీనమైన హిందూ ధర్మంలో ఎవరి నమ్మకాలు వారివని, తమ నమ్మకాలను ఇతరుల పై రుద్దడం వారి స్వేచ్ఛను హరించడమేనని మంత్రి అన్నారు. తన జీవిత పర్యంతం ధర్మానికే కట్టుబడి జీవించిన శ్రీరాముని పేరుతో హింసకు పాల్పడటం విచారకరమని అన్నారు. ఈ దాడికి కారకులైన వారిని చట్టబద్ధంగా శిక్షిసామని తేల్చి చెప్పారు. భవిష్యత్ లో ఇలాంటి చర్యలకు పాల్పడితే తీవ్ర చర్యలుంటాయని మంత్రి సురేఖ హెచ్చరించారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్

- కేటీఆర్- కవిత- హరీష్ మధ్య మూడు ముక్కలాట..
- బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది
- ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కి ప్రతిపక్ష హోదా ఎందుకు?
- టీపీసీసీ చీఫ్ హాట్ కామెంట్స్



**విశ్వంభర, హైదరాబాద్:** కేటీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడని, బీఆర్ఎస్‌లో కేటీఆర్ - కవిత - హరీష్‌రావుల మధ్య మూడు ముక్కలాట నడుస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్ చేశారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. సోమవారం గజ్వేల్ రిమ్మన్నగూడ ఎస్ -4 వద్ద టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. కుల గణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రీ సర్వే జరపమని అడిగే అర్హత లేదని తేల్చి చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయ్యిందని విమర్శించారు. ఫామ్‌హౌస్‌కే పరిమితమైన కేసీఆర్‌కి ప్రతిపక్ష హోదా ఎందుకు? అని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను పట్టించుకోకుండా ఫామ్‌హౌస్‌లో సేద తీరుతున్న స్థానిక ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత కేసీఆర్ అంటూ విమర్శించారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్- బీజేపీ దోస్తీ కట్టిందని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడానికి బీఆర్ఎస్- బీజేపీ లోపాయికారి ఒప్పందంతో ఎన్నికలకు వస్తున్నాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీజేపీకి బీఆర్ఎస్ మద్దతిస్తోందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని తెలిపారు. ఇక బీజేపీకి 8 మంది ఎంపీలు ఉంటే బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన నిధులు గాడిద గుడ్డు అని విమర్శించారు. ఇక్కడి బీజేపీ నేతలకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం వారి ఆనవాయితీ అని మండిపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో మొట్ట మొదటిగా తెలంగాణలో కుల గణన సర్వే జరిగిందని హర్షం వ్యక్తం చేశారు

కుల గణన సర్వేతో దేశానికి ఆదర్శంగా నిలిచామని, పారదర్శకంగా కులగణన సర్వే నిర్వహించామన్నారు.

## వారసత్వ కట్టడాలను కొత్త టూరిజం పాలసీలో చేర్చండి : సీఎస్



**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన ప్రదేశాలను, వారసత్వ కట్టడాలను, గుర్తించి ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీలో పొందు పరుచాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న నూతన టూరిజం పాలసీ -2025 పై సీఎస్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎకో, టెంపుల్, హెల్త్ టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేసి తద్వారా పర్యాటకుల సంఖ్యను భారీ ఎత్తున ఆకర్షించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని పలు చారిత్రక కట్టడాల సందర్శనకు వచ్చే పర్యాటకుల కోసం ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు పరిసర ప్రాంతాలలో సందర్శించేందుకు స్కై వాక్ లాంటి ప్రాజెక్టును చేపట్టాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాలలో అమలులో ఉన్న వివిధ టూరిజం పాలసీలను అధ్యయనం చేసి తెలంగాణ రాష్ట్రానికి సరిపడ నూతన టూరిజం పాలసీ-2025ను యువజన, పర్యాటక శాఖ అధికారులు సిద్ధం చేశారు. నూతన పాలసీపై సి.ఎస్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల) కె.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పరిశ్రమలు, ఐటీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డొబ్రియాల్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శులు ఎస్. సంగీత, చంద్రశేఖర్‌రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, టీజీటీడీసీ ఎండీ ప్రకాశ్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాహుల్‌ను డామినేట్ చేసే పర్సనాలిటీ కేజ్రీవాల్ కాదు




**విశ్వంభర, హైదరాబాద్:** ఢిల్లీ మాజీ సీఎం, ఆప్?నేత కేజ్రీవాల్‌కు అహం పెరిగిఎ ఆద్మీ పార్టీ బోల్తా కొట్టిందన్నారు. సోమవారం గాంధీ భవన్‌లో జగ్గారెడ్డి తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై మీడియాతో చిట్?చాట్ చేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్?గాంధీని డామినేట్ చేసేంతా సత్తా కేజ్రీవాల్‌కు లేదన్నారు. ఇకపోతే జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసేంతా శక్తి ఆమ్?ఆద్మీ పార్టీకి లేదని చెప్పారు.ఒంటరిగా వెళ్లి పార్టీని స్ట్రెంత్ చేసుకోవాలని రాహుల్ గాంధీ భావించారని అనుకుంటున్నారని పేర్కొన్నారు. అందుకే ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఒంటరిగానే బరిలో నిలిచిందన్నారు. కొట్లాడడానికి సిద్ధం కావాలని ఢిల్లీ ఎన్నికల ద్వారా రాహుల్ గాంధీ కేడర్‌కి ఒక ఇండికేషన్ ఇచ్చారని భావిస్తున్నామని జగ్గారెడ్డి తెలిపారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, ఇవాళ బీజేపీ గెలిచింది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ పుంజుకుంటుందని జగ్గారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రూ.8,700 కోట్ల రుణాన్ని సమీకరించిన జునిపర్ గ్రీన్ ఎనర్జీ



ముంబయిః పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ 'జునిపర్ గ్రీన్ ఎనర్జీ' ప్రముఖ ఆర్థిక సంస్థల నుంచి దశలవారీ రుణ ఫైనాన్సింగ్‌లో 1 బిలియన్ డాలర్ల(రూ.8,700 కోట్లు) పొందినట్లు ఈ రోజు తెలిపింది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, డీబీఎస్ బ్యాంకు, హెచ్ఎస్‌బీసీ బ్యాంకు, ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్‌సహా ప్రముఖ ఆర్థిక సంస్థల నుంచి రుణాలను పొందినట్లు ఒక ప్రకటనలో 'జునిపెర్ గ్రీన్ ఎనర్జీ' తెలిపింది. ఈ నిధులు పవన-సోలార్ హైబ్రిడ్ పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల కోసం, వాటి అనుబంధ సంస్థల అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని 'జునిపర్ గ్రీన్ ఎనర్జీ' తెలిపింది. జునిపర్ గ్రీన్ ఎనర్జీకి పెద్ద ఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేయడానికి, నిర్వహించడానికి ఈ తాజా రుణ సమీకరణ ఎంతగానో సహాయపడుతుందని సంస్థ సీఈఓ 'నరేష్ మన్సుఖాని' ఒక ప్రకటనలో తెలిపారు. జునిపెర్ గ్రీన్ ఎనర్జీ అనేది ఒక స్వతంత్ర్య పునరుత్పాదక ఇంధన సంస్థ. ఇది సౌర- పవన, హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్టుల్లో ప్రత్యేకత కలిగి ఉంది. సంస్థ మొత్తం 1.1 GWp సామర్థ్యంతో పనిచేస్తోంది.

## ప్రణాళికాబద్ధంగా చదివితే మంచి ఫలితాలు
## బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్



**విశ్వంభర, ఎల్బీనగర్:** విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే మంచి మార్కులు సాధించి పాఠశాలకి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం శివ ప్రకాష్ మిత్రుడు శ్యామల శ్యామ్ జయంతి సందర్భంగా చైతన్యపురి డివిజన్ లోని ఆదర్శ అనాధ శరణాలయంలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి, పండ్లు, బిస్కెట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం కొత్తపేట్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సుమారు వందమంది పదవ తరగతి చదివే విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా శివ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధన కోసం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పై కూడా ఆసక్తి చూపాలని తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం కష్టపడుతున్న తల్లిదండ్రులను ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని శివ ప్రకాష్ కోరారు. కార్యక్రమంలో అజయ్ కుమార్, రాకేష్, రవి యాదవ్, సాయి యాదవ్, కళ్యాణ్, సూర్య, సుబ్బు, గణేష్, తరుణ్, ఆసిఫ్, గని తదితరులు పాల్గొన్నారు.

## మల్‌రెడ్డి రామిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బేర



**విశ్వంభర, ఎల్బీనగర్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్రెడ్డి రామ్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కర్బ న్ఘట్ హనుమాన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ధర్మకర్త, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ ధర్మకర్త తెలంగాణా మాలల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ (బాలన్న)కి పుట్టినరోజు మెమెంటో అందజేసి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. ఎన్టీఆర్ నగర్ ఖిల్లా మైసమ్మ మాజీ చైర్మన్ కందికంటి శ్రీధర్, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో రాడికల్ మూమెంట్‌కు స్థానం



**విశ్వంభర, ఎల్బీనగర్:** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడిని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రసార ప్రముక్ పగుడాకుల బాలస్వామి తీవ్రంగా ఖండిం చారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులు, దౌర్జన్యాలకు స్థానం లేదని పేర్కొన్నారు. రాడికల్ మూమెంట్ చెల్లదని హెచ్చరించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యము కల్పించి, అత్యంత క్రమశిక్షణతో దేవాలయాన్ని నిర్వహించడం రంగరాజన్ ప్రత్యేకత అని వివరించారు. సమాజంలో అంటరానితనాన్ని తుడిచివేసేందుకు రంగరాజన్ తీవ్రంగా కృషి చేస్తున్నారని, వారిపై దాడికి పాల్పడటం అత్యంత హేయ మని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన దుండగులను చట్ట పరంగా శిక్షించాలని బాల స్వామి డిమాండ్ చేశారు. ధర్మం కోసం పనిచేసే సంఘాలు, సంస్థలు చట్టానికిలోబడే పని చేయాలని అప్పుడే రామరాజ్యం సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు.

## ఎస్ఆర్కే పురం మహిళా సంఘం ప్రథమ వార్షికోత్సవం



**విశ్వంభర, ఎల్బీనగర్:** ఆర్కే పురం డివిజన్‌లోని శ్రీ రామకృష్ణాపురం మహిళా సంఘం ప్రథమ వార్షికోత్సవం సోమవారము ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. సత్యశ్రీ మహిళకు క్యాన్సర్ గురించి అవగాహన కల్పించారు. అధ్యక్షురాలు అన్నపూర్ణ, సెక్రటరీ రాధ, కోశాధికారి విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు నీలిమ, శకుంతల, అర్చన, స్వప్న, సురేఖ, మాధవి, శకుంతల, పుష్ప రేఖ, సరిత, రాణి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో సత్తా చాటిన జక్కాపూర్ విద్యార్థులు



**విశ్వంభర-సిద్దిపేట:** ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ జిల్లా స్థాయిలో నిర్వహించిన భౌతిక, రసాయన శాస్త్ర ప్రతిభా పరీక్షల్లో నారాయణరావుపేట మండలం జక్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. ఆన్లైన్ విధానంలో 40మార్కులకు నిర్వహించిన పరీక్షలో 39మార్కులతో కూరాటి లిఖిత మొదటి ర్యాంకు, 38మార్కులతో ఈర్ల సౌమ్య మూడో ర్యాంక్ సాధించారు. ఈనెల 4వ తేదీన మండల స్థాయిలో నిర్వహించిన ప్రతిభాపరీక్షల్లో మొత్తం 26మండలాల నుంచి 78 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జక్కాపూర్ పాఠశాలకు రెండు ర్యాంకులు దక్కడంతో పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రోత్సహించిన భౌతిక, రసాయన శాస్త్రఅల్లాడి లక్ష్మీ నరసయ్య, రాచకొండ రాజేందర్‌లను ప్రధానోపాధ్యాయులు సౌకత్ అలీ అభినందించారు.

## జక్కాపూర్ విద్యార్థుల ప్రతిభ



**విశ్వంభర-సిద్దిపేట:** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్-2024 ఫలితాల్లో నారాయణ రావు పేట మండలం జక్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. పాంశాల నుంచి మొత్తం 13 మంది ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన అశ్విత్ రెడ్డి జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించాడు. జిల్లా స్థాయిలోని 10లోపు ర్యాంకులను ఐదుగురు జక్కాపూర్ విద్యార్థులే సాధించడం విశేషం. ర్యాంకులు పొందిన విద్యార్థులను ఉపాధ్యాయులుతిరుపతి,పద్మ,రాజేందర్,సుభద్రలు అభినందించారు.

## మమ్మల్ని ఎస్సీ గ్రూప్-1లో చేర్చండి..
## చిందు కళాకారుల రిక్వెస్ట్!



**విశ్వంభర, ఖైరతాబాద్:** చిందు వర్గాన్ని ఎస్సీ గ్రూప్-1లో చేర్చి, వర్గీకరణ శాతం పెంచాలని ఎస్సీ అనుబంధ 57 కులాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్, చిందు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లుట్ల పశుపతి కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. చిందు కులస్తులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబాటు తనానికి గురయ్యారని తెలిపారు. గత ప్రభుత్వాలు తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మాదిగ ఉపకులాల్లో అత్యంత వెనుకబడిన చిందులకు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని పశుపతి కోరారు. అలాగే ఉప కులాలకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చిందు యక్షగాన కళా కారులకు ఆదరణ లేక విద్యా, ఉద్యోగ అవకాశాలు లేక జీవితాలు దుర్భరంగా వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిందు యక్షగాన కళాకారుల కళను గుర్తించి వారికి తగిన విధంగా సహయసహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో గడ్డం రాజు చిందు, పిల్లుట్ల శేషాద్రి చిందు , కోల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాకుంభమేళాకు పోటెత్తిన భక్తులు



**○ కాశీలో రాకపోకలపై ఆంక్షలు..!**

**ప్రయాగ్‌రాజ్:** మహా కుంభమేళాకు దేశ, విదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు పోటెత్తుతున్నారు. రోజులు గడుస్తున్నా రద్దీ మాత్రం తగ్గడం లేదు. రోజుకు సగటున 1.44 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానాలు ముగించుకున్న భక్తులు.. కాశీ, అయోధ్యలకు వెళ్తున్నట్లు తెలిపారు. భక్తుల తాకిడి విపరీతంగా పెరుగుతుండడంతో కాశీలోని పలు ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. మరోవైపు, రైళ్లలో సీట్లు దొరకకపోవడంతో ప్రయాణికులు లోకో పైలట్ ఉండే ప్రాంతాల్లో కూర్చునే ప్రయత్నం చేస్తున్న వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ప్రయాగ్‌రాజ్‌లో రైల్వేస్టేషన్ వెలుపల భక్తుల రద్దీ కారణంగా.. ఉత్తర రైల్వే ప్రాంతంలోని లఖ్‌నవూ డివిజన్ ఫిబ్రవరి 9 మధ్యాహ్నం నుంచి 14 అర్ధరాత్రి వరకు ప్రయాణికుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. మహాకుంభ్‌లోని ఎనిమిది రైల్వే స్టేషన్లు ప్రత్యేక రైల్వే సేవలను అందిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ కార్యక్రమం ప్రారంభమై 28రోజులు గడుస్తున్నా.. రద్దీ ఇంకా కొనసాగుతూనే ఉంది. ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో నిండిపోయాయి. దాదాపు 200300 కిలోమీటర్ల మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లే. గంటల కొద్దీ యాత్రికులు వాహనాల్లోనే ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి.

ప్రయాగ్‌రాజ్‌కాన్పూర్, ప్రయాగ్‌రాజ్‌లఖ్‌నవూప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్‌వారణాసిమిర్జాపూర్, ప్రయాగ్‌రాజ్‌రేవా వెళ్లే జాతీయ రహదారుల్లో మూడు రోజులుగా విపరీతమైన రద్దీ కొనసాగుతోంది. పుణ్యస్నానాలు ముగించుకున్న భక్తులు కాశీ, అయోధ్యకు వెళుతుండడంతో ఆయా మార్గాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తుండడంతో రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఇప్పటివరకు త్రివేణి సంగమంలో 44 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని అంచనా.

**కిక్కిరిసిన ప్రయాగ్‌రాజ్ దారులు..**

**'గూగుల్‌లో చూసి వెళ్లండి': మధ్యప్రదేశ్ సీఎం..**

భోపాల్: మహా కుంభమేళాలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. మధ్యప్రదేశ్ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. వాహనాల రద్దీ దృష్ట్యా.. రాబోయే రెండు రోజులపాటు ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ యాత్రికులకు సూచించారు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్‌లో చూసుకుంటూ ముందుకు సాగాలన్నారు.

''ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలతో రివాంచల్‌తోపాటు ప్రయాగ్‌రాజ్‌కు సమీపంలో ఉన్న జిల్లాలపై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగింది. మరో రెండురోజులు ఈ మార్గంలో వెళ్లవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. గూగుల్‌లో చెక్ చేసుకొని.. రద్దీ లేకుంటే ముందుకు సాగాలని కోరుతున్నా. ఆ మార్గంలో ఏమైనా ట్రాఫిక్ ఇబ్బందులుంటే అనువైన ప్రదేశంలో వేచి ఉండండి'' అని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌కు భారీ సంఖ్యలో తరలిరావడం శుభపరిణామమే అయినప్పటికీ వారి సురక్షిత ప్రయాణం, భద్రతపై ఆందోళన చెందుతున్నామన్నారు.

రద్దీకి అనుగుణంగా మహా కుంభమేళాలో ఏర్పాట్లు కల్పించడం సవాలుగా మారిందని, ప్రయాగ్‌రాజ్ యంత్రాంగంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నామని సీఎం యాదవ్ పేర్కొన్నారు. ఈ మార్గాల్లో ప్రయాణించేవారికి నీరు, ఆహారంతోపాటు ఇతర అత్యవసర సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, స్వచ్ఛంద సంస్థలు కూడా సేవలో నిమగ్నమయ్యాయని చెప్పారు.

**గంటలపాటు ట్రాఫిక్‌లోనే..**

ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లే మార్గాలన్నీ వాహనాలతో కిక్కిరిపోతున్నాయి. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్నా, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. దాదాపు 200300 కి.మీ మేర ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్‌లు ఉన్నట్లు ఎంపీ పోలీసులు చెబుతున్నారు. 50 కి.మీ మేర దూరానికే 10 నుంచి 12గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న వాహనాల రద్దీ దృష్ట్యా.. మధ్యప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ట్రాఫిక్‌ను ఎక్కడికక్కడే నిలిపివేశారు.

ఇదిలాఉంటే, జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26తో ముగుస్తుంది. త్రివేణీ సంగమంలో నిత్యం దాదాపు కోటి మంది పుణ్యస్నానాలు ఆచరిస్తున్నట్లు అంచనా. ఇప్పటివరకు దాదాపు 44కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది.



## బిల్లులపై మౌనమా?

## తమిళనాడు గవర్నర్‌కు 'సుప్రీం' ప్రశ్న

**ఢిల్లీ:** తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్. రవి నిలిపివేయడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. ఈ అంశంలో ఆయన తీరు పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసింది. బిల్లులను నిలిపివేసి దీనిపై మౌనం వహించడం ఏంటని ప్రశ్నలు కురిపించింది. ''బిల్లుల అంశంలో ఆయన ఇన్నాళ్లు ఎందుకు మౌనంగా ఉన్నారు..? ప్రభుత్వంతో ఎలాంటి సంప్రదింపులు ఎందుకు జరపడం లేదు..?మళ్లీ ఆమోదం పొందిన బిల్లులను నిలిపివేసి రాష్ట్రపతి పరిశీలనకు ఎలా పంపవచ్చు'' అని గవర్నర్ తరపున అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణిను ప్రశ్నించింది.కాగా.. శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్.ఎన్. రవికి పంపగా వాటికి ఆయన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తన వద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీనిపై 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని తెలిపింది. రెండోసారి ఆమోదించిన బిల్లుల విషయంలో ఆయన తీరు మారడం లేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. ఈ వ్యవహారంపై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్ చేసింది.

## భారతీయ రైల్వేకు అణు విద్యుత్తు..?



**ఢిల్లీ:** భారతీయ రైల్వేకుపెరుగుతున్న విద్యుత్ అవసరాల కోసం అణు విద్యుత్తుతోపాటు ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నట్లు రైల్వేశాఖ వెల్లడించింది. ఇందులో భాగంగా న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, విద్యుత్ మంత్రిత్వశాఖలను సంప్రదించామని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో ఇటీవల పేర్కొన్నారు.రైల్వేకు అణువిద్యుత్ సరఫరాకు సంబంధించిన అంశాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరికా ఘోష్ రాజ్యసభలో లేవనెత్తారు. శిలాజఇంధనం వినియోగాన్ని తగ్గించి అణువిద్యుత్ వినియోగించేలా రైల్వే అభివృద్ధి చేస్తుందా? ఇందులో పురోగతి సాగించిందా? అని అడిగారు. దీనిపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. ''రైల్వేలకు ఏటా పెరుగుతున్న విద్యుత్ అవసరాల దృష్ట్యా ప్రస్తుతమున్న, భవిష్యత్తులో ఏర్పాటయ్యే అణువిద్యుత్ ప్లాంట్ల నుంచి విద్యుత్ సేకరించేందుకు భారతీయ రైల్వే అన్ని మార్గాలను అన్వేషిస్తుంది'' అని రైల్వే మంత్రి పేర్కొన్నారు.అణువిద్యుత్ వినియోగం వల్ల కలిగే చిక్కులు, పర్యావరణంపై దీని ప్రభావంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. అణువిద్యుత్ స్వచ్ఛమైన ఇంధన వనరుగా పేర్కొన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని, తద్వారా కర్బన ఉద్గారాలు తగ్గుతాయన్నారు.

## పటియాలాలో భారీగా ఆయుధాలు..

## ఏడు రాకెట్ల స్వాధీనం..!



**పటియాలా:** పంజాబ్‌లో భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. వీటిల్లో ఏడు రాకెట్లు కూడా ఉండటంతో స్థానికులతోపాటు అధికారులు కూడా ఉలిక్కిపడ్డారు. స్థానికంగా రాజ్‌పురా రోడ్‌లోని ఓ పాఠశాల సమీపంలోని చెత్త కుప్పలోని ఓ సంచిలో ఏవో అనుమానాస్పద వస్తువులు ఉండటంతో పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు అక్కడకు చేరుకొని తనిఖీలు చేయగా ఆయుధ డంపు బయటపడింది. ఈ ఘటనపై ఎస్ఎస్‌పీ నానక్ సింగ్ మాట్లాడుతూ ''ప్రాథమికంగా దర్యాప్తు ప్రకారం ఓ చెత్త వ్యాపారి వాటిని తీసుకొచ్చి ఇక్కడ పడేసి ఉండొచ్చు'' అని వెల్లడించారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం సైన్యానికి కూడా సమాచారం అందించినట్లు వెల్లడించారు. అసలు ఈ రాకెట్ లాంచర్లకు అక్కడకు ఎలా చేరాయి, ఎవరు తీసుకొచ్చారు అనేది దర్యాప్తు చేస్తున్నారు. దీని వెనుక ఉగ్ర కోణాన్ని మాత్రం వారు కొట్టిపారేయలేదు. 2022లో తరన్‌తరన్ జిల్లాలోని సర్హాలీ పోలీస్ స్టేషన్‌పై రాకెట్ లాంచర్‌తో దాడి చేశారు. అక్కడికి సమీపంలోని జాతీయ రహదారి మీదుగా రాకెట్ ప్రొపెల్డ్ గ్రనేడ్‌ను వాడినట్లు గుర్తించారు. నాడు ఈ దాడికి ఓ ఖలిస్థానీ ముఠా కారణమని తేలింది. కానీ, 2023లో ఈ దాడికి సంబంధించి గురుపిందర్ అలియాస్ పిండూను అరెస్టు చేశారు. ఇతడు కెనడాకు చెందిన ఉగ్రవాది లఖ్బీర్ సింగ్‌కు సన్నిహితుడిగా గుర్తించారు.

## అనుచిత వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం..

### యూట్యూబర్ క్షమాపణలు



**ముంబయి:** యూట్యూబర్ రణ్‌వీర్ ఇలాహాబాదియా సోషల్ మీడియా వేదికగా క్షమాపణలు చెప్పాడు. ఒక షోలో అతడు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తంకావడంతో ఎక్స్ వేదికగా స్పందించాడు. ''నేను చేసిన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయి. వాటిలో ఎలాంటి హాస్యం లేదు. కామెడీ చేయడం నా బలంకాదు. ఈ విధంగా నా ఛానల్‌కు ప్రచారం తెచ్చుకోవాలని నేను అనుకుంటున్నట్లు చాలా మంది భావిస్తున్నారు. కానీ నా ఉద్దేశం అది కాదు. నేను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకోవాలనుకోవడం లేదు. నన్ను క్షమించండి'' అని పోస్టు పెట్టాడు. తానింకా మెరుగ్గా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ అనుభవం నేర్పిందని పేర్కొన్నాడు.ఇండియాస్ గాట్ లాటెంట్ షోలో అతడు చేసిన వ్యాఖ్యలు వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పలు చోట్ల పోలీసు ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా స్పందించారు. ''నేను ఆ షో చూడలేదు. కానీ నాకు దాని గురించి సమాచారం అందింది. ఇలాంటి వ్యాఖ్యలు పూర్తిగా అనుచితం. ప్రతి ఒక్కరికి వాక్‌స్వాతంత్ర్యం ఉంటుంది. కానీ మనం ఇతరుల స్వేచ్ఛను అతిక్రమించినప్పుడు అది ముగుస్తుంది. పరిమితులు దాటితే చర్యలు ఉంటాయి'' అని హెచ్చరించారు.రణ్‌వీర్ వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ మాజీ ఛైర్మన్ రేఖా శర్మ తీవ్రంగా స్పందించారు. ఈ మాటలు అసహ్యాన్ని కలిగిస్తున్నాయని, దీనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే రణ్‌వీర్ స్పందన వచ్చింది.

## ఇకపై సాధ్విగా కొనసాగుతా: మమతా కులకర్ణి

**ప్రయాగ్‌రాజ్:** కిన్నర్ అఖాడాలో మహామండలేశ్వర్ పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అలనాటి నటి మమతా కులకర్ణి వెల్లడించారు. ఇకపై సాధ్విగా కొనసాగుతానని తెలిపారు. ఆమెకు ఆ అత్యున్నత స్థానం ఇవ్వడంపై పలువురు గురువులు, అఖాడాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.

అఖాడాలో కులకర్ణి చేరిక తర్వాత అందులోని సభ్యుల మధ్య వివాదాలు చెలరేగాయి. అఖాడాలో చేరిన మొదట్లోనే ఆమె అత్యున్నత స్థానమైన మహామండలేశ్వర్ హోదాను పొందడాన్ని పలువురు వ్యతిరేకించారు. మహా కుంభమేళా పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని, కానీ కొందరు వ్యక్తులు ఇందులో అసభ్యతను ప్రోత్సహిస్తున్నారంటూ ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ మండిపడ్డారు. ఇప్పటి వరకు ప్రాపంచిక సుఖాల్లో మునిగిపోయిన వ్యక్తులు ఒక్కసారిగా సన్యాసులుగా మారిపోయి.. మహామండలేశ్వర్ వంటి బిరుదులను కూడా పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ క్రమంలోనే అఖాడా వ్యవస్థాపకులు అజయ్ దాస్, కులకర్ణి గురువు లక్ష్మీ నారాయణ్ త్రిపాఠి మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. అజయ్‌దాస్ అఖాడా నుంచి బయటకు వెళ్లి, తన కుటుంబంతో నివసిస్తున్నారని.. కిన్నర్ అఖాడా నియమాల ప్రకారం కుటుంబంతో ఉన్నవారికి ఈ విషయంలో నిర్ణయం తీసుకునే అధికారం లేదని త్రిపాఠి పేర్కొన్నట్లు సమాచారం. ఈ విభేదాల మధ్యే ఆమెపై బహిష్కరణ వేటు పడింది. ఈ నేపథ్యంలో ఆ ఆ స్థానం నుంచి వైదొలుగుతున్నట్లు ఆమె తెలిపారు.

90వ దశకంలో బాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న నటి మమతా కుల్‌కర్ణి 2003 తర్వాత సినిమాల నుంచి తప్పుకొని, విదేశాలకు వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే డ్రగ్స్ రాకెట్‌లో ఆమె పేరు వినిపించింది. పోలీసులు నోటీసులు సైతం పంపారు. ఇన్నేళ్ల తర్వాత కుంభమేళా సందర్భంగా భారత్‌కు వచ్చిన ఆమె అందరినీ ఆశ్చర్యపరుస్తూ కిన్నర్ అఖాడాలో చేరి.. తన పేరును 'మాయీ మమతానంద్ గిరి'గా మార్చుకున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా ఆమెను అఖాడాలో చేర్పించిన కిన్నర్ అఖాడా ఆచార్య మహామండలేశ్వర్ డాక్టర్ లక్ష్మీనారాయణ్ త్రిపాఠిని సైతం అఖాడా నుంచి తొలగించారు.



### కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా

## జనగణన చేపట్టాలి: సోనియా

**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం వీలైనంత త్వరగా జనగణన చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ డిమాండ్ చేశారు. 140 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో యూపీఏ హయాంలో తాము జాతీయ ఆహార భద్రతా చట్టం తీసుకొచ్చామని పేర్కొన్నారు. జనగణన జరగకపోవడం వల్ల 14 కోట్ల మంది ప్రజలు జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రయోజనాలు కోల్పోతున్నారని అన్నారు. 2011 జనాభా లెక్కలనే పరిగణనలోకి తీసుకోవడం వల్ల ఇలా జరుగుతోందని తెలిపారు. కాబట్టి భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం త్వరగా జనగణన నిర్వహించాలని కోరారు.




2013 సెప్టెంబరులో తాము రూపొందించిన ఎన్ఎఫ్ఎస్ఏ చట్టం దేశంలోని 140 కోట్ల జనాభాకు పోషకాహార భద్రత కల్పించడంలో ఓ మైలురాయిగా మారిందని అన్నారు. ముఖ్యంగా కొవిడ్ సమయంలో ఈ చట్టం లక్షలాది కుటుంబాల కడుపు నింపిందని గుర్తుచేశారు. త్వరగా జనగణన చేపట్టడం వల్ల ఎన్ఎఫ్ఎస్ఏ కింద ఎందరో పేద ప్రజలు లబ్ధి పొందుతారని అన్నారు. ప్రజలకు ఆహార భద్రత ప్రత్యేక హక్కు కాదని.. ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. రాజ్యసభ సమావేశంలో పాల్గొన్న సోనియాగాంధీ జీరో అవర్‌లో ప్రజల ఆహార భద్రత గురించి ప్రసంగించారు.

స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఎన్డీఏ పాలనలో దేశంలో జనాభా గణన నాలుగేళ్లకుపైగా ఆలస్యమయ్యిందని సోనియా విమర్శించారు. వాస్తవానికి 2021లోనే జనగణన నిర్వహించాల్సి ఉండగా కేంద్ర ప్రభుత్వం దానిని విస్మరించిందని అన్నారు. తిరిగి ఎప్పుడు చేపడతారనే విషయంపై ఇప్పటి వరకు స్పష్టత లేదని అసహనం వ్యక్తంచేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ ఆహార భద్రతా చట్టం దాదాపు 81.35 కోట్లమంది ప్రజలు లబ్ధి పొందారని సోనియా తెలిపారు. గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50శాతం ప్రజలు దీనిద్వారా ప్రయోజనం పొందారన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల ఆహారధాన్యాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది.

## చంద్రయాన్-3 'శివశక్తి' పాయింట్‌కు భూమిపై జీవకోటికున్నంత వయసు!

**బెంగళూర్:** చంద్రయాన్3 మిషన్‌తో భారత ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మారుమోగింది. అప్పగించిన పనిని విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం ఈ మిషన్ చంద్రుడిపై నిద్రాణ స్థితిలోకి వెళ్లిన విషయం తెలిసిందే. అయితే..అందులో అమర్చిన పరికరాలు అందిస్తున్న సమాచారంతో ఇస్రో శాస్త్రవేత్తలు కొత్త ఆవిష్కరణల దిశగా ముందడుగు వేస్తున్నారు.




ఈ మిషన్‌లో భాగంగా విక్రమ్ ల్యాండర్ దిగిన ప్రదేశానికి 'శివశక్తి' అని పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రదేశం భూమిపై జీవం ఆవిర్భవించిన నాటికన్నా పురాతనమైనదని ఇస్రో శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికి దగ్గరగా ఉన్న ఆ ప్రాంత తొలి భౌగోళిక పటాన్ని తాజాగా భారత ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ బృందం రూపొందించింది. దీన్ని విశ్లేషించిన శాస్త్రవేత్తలు.. ఆ ప్రాంతం దాదాపు 3.7 బిలియన్ సంవత్సరాల పూర్వం ఏర్పడిందని అంచనా వేశారు. భూమిపై తొలి జీవ రూపాలు కూడా ఆ సమయంలోనే ఆవిర్భవించడం గమనార్హం. దీనికి సంబంధించిన అధ్యయనం 'సైన్స్ డైరెక్ట్'లో పబ్లిష్ అయ్యింది.

భౌగోళిక మ్యాపింగ్ అనేది ఓ ప్రాథమిక ప్రక్రియ అని ఆ బృందం పేర్కొంది. ఒక గ్రహం ఉపరితల ఆకృతి ప్రాదేశిక, తాత్కాలిక క్రమాలను అర్థం చేసుకోవడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించింది.

**ఈ- వ్యర్థాలు బంగారంగానూ!**

చంద్రయాన్3 మిషన్ ఆగస్టు 23, 2023లో చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన విషయం తెలిసిందే. భారత వైజ్ఞానిక సత్తాను ఇది ప్రపంచానికి చాటిచెప్పింది. దీంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరుకున్న తొలి దేశంగా రికార్డు సృష్టించింది.

ఇక భారత్ ప్రస్తుతం చంద్రయాన్4 ప్రయోగానికి సిద్ధమవుతోంది. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రతిష్ఠాత్మక చంద్రయాన్4 ప్రయోగాన్ని 2027లో చేపట్టనున్నట్లు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ ఇటీవల తెలిపారు. అందులో భాగంగా ఎల్‌వీఎం3 రాకెట్‌ను కనీసం రెండుసార్లు ప్రయోగించి.. చంద్రయాన్4 మిషన్‌కు సంబంధించిన ఐదు భిన్న భాగాలను నింగిలోకి పంపిస్తామన్నారు. వాటిని కక్ష్యలోనే బిగిస్తామని చెప్పారు.

# ఢిల్లీ కొత్త సీఎం 'శీష్ మహల్'లో ఉండరట..!

**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ఢిల్లీకి కొత్త ముఖ్యమంత్రి రానున్నారు. సీఎంను ఎంచుకునే ప్రక్రియను భాజపా ముమ్మరంగా కొనసాగిస్తోంది. ఈ తరుణంలో ఓ వార్త చక్కర్లు కొడుతోంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం..

ఢిల్లీ కొత్త సీఎం శీష్ మహల్‌లో నివాసం ఉండకపోవచ్చని తెలుస్తోంది. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా పనిచేసిన సమయంలో సివిల్ లైన్స్‌లో 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్ బంగ్లాను అధికారిక నివాసంగా ఉపయోగించేవారు. ఆ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా బీజేపీ అభివర్ణించింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని దెబ్బతీశాయి. బీజేపీకి విజయాన్ని కట్టబెట్టాయి. అందుకే విమర్శలకు తావు లేకుండా ఆ బంగ్లాకు దూరంగా ఉండాలని బీజేపీ యోచిస్తున్నట్లు సమాచారం.



**ఆప్‌ను ముంచిన యమున వివాదం..**

ఇదిలాఉంటే.. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్‌పై మాజీ ముఖ్యమంత్రి సాహిబ్‌సింగ్ వర్మ తనయుడు పర్వేశ్ వర్మ విజయం సాధించారు. ఆయనకే సీఎం పోస్టు దక్కే అవకాశాలు ఉన్నట్లు ఇప్పటికే సంకేతాలు వెలువడిన విషయం తెలిసిందే. ఇక ఈ అంశంపై ఆయన భాజపా జాతీయాధ్యక్షుడు జె.పి.నడ్డా , కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో భేటీ అయ్యారు. ప్రధాని సోమవారం నుంచి ఫ్రాన్స్, అమెరికాల్లో పర్యటనకు వెళ్లనుండటంతో ఆయన తిరిగి వచ్చాకే సీఎం ప్రమాణస్వీకారం వేడుకను నిర్వహించాలని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

**ఢిల్లీకి మహిళా ముఖ్యమంత్రి..?**

ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి మహిళను ఎంచుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. అలా ఎవరికైనా అవకాశం ఇవ్వాలనుకుంటే రేఖా గుప్తా, శిఖారాయ్, పూనమ్ శర్మ, బాన్సురీ స్వరాజ్, కేంద్ర మాజీ మంత్రి స్మృతీ ఇరానీలలో ఒకరిని పార్టీ ఎంచుకోవచ్చని తెలుస్తోంది. ఎమ్మెల్యేలను కాకుండా సిట్టింగ్ ఎంపీల్లో ఎవరినైనా సీఎం పీఠంపై కూర్చోబెట్టాలని భావిస్తే మాత్రం హర్ష్ మల్హోత్రా (తూర్పు దిల్లీ ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి), మనోజ్ తివారీ (ఈశాన్య దిల్లీ ఎంపీ)ల్లో ఒకరికి అవకాశం దక్కవచ్చు. డిప్యూటీ సీఎంగా బలహీన వర్గాలకు చెందిన నేతలకు అవకాశం ఇవ్వాలని బీజేపీ యోచిస్తున్నట్లు సమాచారం.

# రోహిత్ ఇదే జోరు కొనసాగిస్తే టీమ్ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ: భారత మాజీ కెప్టెన్




**ముంబయి:** కొన్నాళ్లుగా బ్యాటింగ్‌లో విఫలమవుతున్న టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఎట్టకేలకు ఫామ్ అందుకున్నాడు. ఇంగ్లాండ్‌తో కటక్‌లో జరిగిన రెండో వన్డేలో రోహిత్ (119బీ 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీ బాదేశాడు. 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ అందుకున్న హిట్‌మ్యాన్.. 76 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్నాడు. ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీముంగిట రోహిత్ ఫామ్‌లోకి రావడంతో ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ హిట్‌మ్యాన్ ఇదే జోరు కొనసాగించాలని ఆశిస్తున్నారు. రోహిత్ తిరిగి ఫామ్‌లోకి రావడంపై భారత మాజీ కెప్టెన్ మహమ్మద్ అజహరుద్దీన్ సంతోషం వ్యక్తం చేశారు. హిట్‌మ్యాన్ ఇదే జోరు కొనసాగిస్తే టీమ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'రోహిత్ శర్మ తిరిగి ఫామ్‌లోకి వచ్చినందుకు సంతోషంగా ఉంది. నేను మ్యాచ్ చూడలేదు. కానీ, అతను బాగా బ్యాటింగ్ చేశాడని విన్నాను. సెంచరీ చేసినందుకు అతణ్ని అభినందిస్తున్నాను. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ రాణించాలని కోరుకుంటున్నా. ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్ ఇదే దూకుడు ప్రదర్శిస్తే భారత్ విజేతగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు' అని అజహరుద్దీన్ పేర్కొన్నారు. కటక్ మ్యాచ్ కంటే ముందు రోహిత్ వరుసగా విఫలమవడంతో అతను రిటైర్మెంట్ తీసుకోవాలనే డిమాండ్లు వినిపించాయి. ఈ అజహరుద్దీన్ మాట్లాడారు. 'రిటైర్మెంట్ గురించి మాట్లాడే హక్కు ఎవరికీ ఉండదు. కొన్నిసార్లు ఇలాంటి వ్యాఖ్యలు బాధ కలిగిస్తాయి. రోహిత్ బాగా ఆడాడు. తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. అతను దానిని కొనసాగిస్తాడని ఆశిస్తున్నాను' అని వివరించారు. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఎనిమిది జట్లు పాల్గొనే ఈ టోర్నీలో ఫైనల్‌తో కలిపి 15 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మెగా టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. భద్రతా కారణాలరీత్యా పాక్ వెళ్లడానికి టీమ్ఇండియా నిరాకరించింది. టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నారు. భారత్ ఆడే లీగ్ మ్యాచ్‌లతోపాటు సెమీ ఫైనల్, ఫైనల్ (క్వాలిఫై అయితే) దుబాయ్‌లోనే నిర్వహిస్తారు. టీమ్ఇండియా ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్, 23న పాకిస్థాన్, మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది.

# నాలుగో రోజూ నష్టాల్లో సూచీలు..

### ట్రంప్ షాక్‌తో 6 లక్షలు కోట్లు ఆవిరి




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో వరుసగా నాలుగోరోజూ మార్కెట్లు నష్టపోయాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 700 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 23,400 దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదైన కంపెనీల మొత్తం విలువలో దాదాపు రూ.6 లక్షల కోట్లు హరించుకుపోయి రూ.418 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 77,789.30 (క్రితం ముగింపు 77,860.19) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 77,106.89 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 548.39 పాయింట్ల నష్టంతో 77,311.80 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 178.35 పాయింట్ల నష్టంతో 23,381.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ ఒక పైసా మేర బలపడి 87.49 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జొమాటో, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐసీఐసీఐ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.36 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం దూసుకెళుతోంది. ఔన్సు 2929.50 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. **నష్టాలకు కారణాలు ఇవే..** అమెరికా దిగుమతి చేసుకునే స్టీల్, అల్యూమినియంపై 25 శాతం సుంకం విధించబోతున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఏ దేశాలపై? ఎప్పటి నుంచి? అనే వివరాలు పంచుకోనప్పటికీ దాని ప్రభావం మార్కెట్లపై పడింది. అంతేకాదు తమపై సుంకాలు విధించే వారిపై సుంకాలు తప్పవంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా నష్టాలకు కారణమయ్యాయి. దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. అమెరికన్ డాలర్ బలపడడం, అక్కడి పదేళ్ల బాండ్ల రాబడులు 4.4 శాతం పైనే ఇస్తుండడం ఇందుకు కారణమని అనలిస్టులు చెబుతున్నారు. దేశీయంగా కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు సైతం నిరుత్సాహకరంగా ఉండడం కూడా మార్కెట్ కరెక్షన్‌కు కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

# ఎంసీసీలో ద్రవిడ్, పాంటింగ్ వంటి అనుభవజ్ఞుల అవసరం ఉంది: గావస్కర్

**ముంబయి:** అంతర్జాతీయ క్రికెట్‌కు నిబంధనలు తయారు చేసే ఎంసీసీ (మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్)లో అనుభవజ్ఞులు కొరవడ్డారని మాజీ ఆటగాడు సునీల్ గావస్కర్ అభిప్రాయపడ్డాడు. తాజాగా కటక్‌లో భారత్-ఇంగ్లాండ్ మధ్య జరిగిన రెండో వన్డే సందర్భంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఎంసీసీ కొన్ని సందర్భాల్లో నిబంధనలు ఎందుకు మారుస్తుందో అర్థంకాదన్నారు. "క్రికెట్ చట్టాలను ఎంసీసీ మారుస్తుంది. అంతా దాని చేతిలో ఉంది. అదొక ప్రైవేటు క్లబ్. అంతర్జాతీయ క్రికెట్‌కు సంబంధించిన నిబంధనలు అదే తయారు చేస్తుంది. అక్కడ కచ్చితంగా అంతర్జాతీయ క్రికెట్ ఆడిన అనుభవం ఉన్నవారు ఉండాలని అభిప్రాయపడతాను. కొందరు మాజీ కెప్టెన్లు అక్కడుండాలి. గ్రేమ్ స్మిత్, రాహుల్ ద్రవిడ్ వంటి మాజీ కోచ్‌లు వంటి వారి అవసరం అక్కడుంది. పాంటింగ్ ఉండనే ఉన్నాడు. వీరంతా కమిటీలో ఉండాల్సిన వారు. ప్రస్తుతం కమిటీలోని వారికి అంతర్జాతీయ అనుభవం ఉందని నేను అనుకోవడంలేదు. అంపైరింగ్‌లో అనుభవం కావాలంటే.. సైమన్ టౌఫెల్ ఉన్నాడు. ఏ నిబంధన మార్చాలన్నా దానికో నేపథ్యం ఉండాలి. గతంలో రెండు బౌన్సర్లు.. రోజుకు 90 ఓవర్లు ఇలా మార్చిన ప్రతిదానిలో ఏదో ఒక కారణం ఉంది. కానీ, క్యాచ్ సమయంలో నాన్ స్ట్రైకర్ తర్వాత బంతికి స్ట్రైకింగ్ రాకుండా అడ్డుకోవడంలో ఏ కారణం ఉందో తెలియదు" అని వ్యాఖ్యానించారు. 2022 మార్చి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో బ్యాటర్ బంతిని గాల్లోకి లేపిన సమయంలో.. క్యాచ్ అందుకొనే లోగా.. నాన్‌స్ట్రైకర్ సగం పిచ్ దాటితే.. తర్వాతి బంతిని అతడే ఎదుర్కొనేవాడు. కానీ, ఆ ఏడాది సదరు నిబంధనను తొలగించారు. దీంతో ఔటైన బ్యాటర్ స్థానంలో వచ్చిన వారే తర్వాతి బంతిని ఎదుర్కోవాల్సి ఉంది. ఆదివారం మ్యాచ్‌లో లివింగ్ స్టోన్ బౌలింగ్‌లో రోహిత్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అప్పటికే శ్రేయస్ ముందుకు వచ్చినా.. కొత్తగా క్రీజులోకి వచ్చిన అక్షరే తర్వాతి బంతిని ఎదుర్కొన్నాడు. గావస్కర్ ఈ కామెంట్లు చేశారు. ఈ మ్యాచ్‌లో రోహిత్ విజృంభించి 119 పరుగులు చేసి జట్టును విజయపథంలో నడిపించాడు.

# స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా అతడే బెటర్: రైనా




**ముంబయి:** ఇంగ్లండ్‌తో టీ20ల్లో నాణ్యమైన ప్రదర్శన చేసిన వరుణ్ చక్రవర్తికి వన్డేల్లోనూ అవకాశం దక్కింది. కటక్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌తో అరంగేట్రం చేశాడు. ఇప్పటికే స్పెషలిస్ట్ స్పిన్నర్ కేటగిరీలో కుల్‌దీప్ యాదవ్ ఉండనే ఉన్నాడు. అతడిని తొలి మ్యాచ్‌లో ఆడించిన మేనేజ్‌మెంట్.. రెండో వన్డేకు విశ్రాంతి ఇచ్చింది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలోనూ వరుణ్‌ను తీసుకుంటుందనే చర్చ మొదలైంది. అయితే, భారత మాజీ క్రికెటర్ సురేశ్ రైనా మాత్రం కుల్‌దీప్ యాదవ్ వైపే మొగ్గు చూపాడు. దానికి కారణమేంటో కూడా విశ్లేషించాడు. "వరుణ్ చక్రవర్తి టీ20లకు సరిగ్గా సరిపోయే బౌలర్. అతడిని ఎక్కువగా పొట్టి ఫార్మాట్‌కే వినియోగించుకోవాలి. కుల్‌దీప్ యాదవ్విభిన్నమైన బౌలర్. మందకొడి పిచ్‌లపై వికెట్లు తీయగల సత్తా ఉన్నోడు. పెద్ద టోర్నీల్లో అద్భుతమైన ప్రదర్శన చేయడం అతడి ప్రత్యేకత. ఇప్పటికీ నాకు ఓ విషయం గుర్తుంది. 2019 వన్డే ప్రపంచకప్‌లో పాక్ బ్యాటర్ బాబర్ అజామ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. అతడి చేతిలో ఏదో అద్భుత నైపుణ్యం దాగిఉంది. అందుకే, ఎంతో అనుభవం కలిగిన క్రికెటర్‌ను ఐసీసీ టోర్నీలో పక్కన పెట్టొద్దు" అని రైనా వెల్లడించాడు. రెండో వన్డేలో వరుణ్ 10 ఓవర్ల స్పెల్‌లో 54 పరుగులు ఇచ్చి ఓ వికెట్ పడగొట్టాడు. **గిల్‌పై కెవిన్ పీటర్సన్ ప్రశంసలు..** వరుసగా రెండో మ్యాచ్‌లోనూ వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఈక్రమంలో గిల్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ కెవిన్ పీటర్సన్ ప్రశంసల వర్షం కురిపించాడు. "భారీ టోర్నీకి ముందు జరుగుతున్న వన్డే సిరీస్‌లో బెస్ట్ ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కోవడం తేలికైన విషయం కాదు. క్రీజ్‌లో కుదురుకోవడానికి టైమ్ కావాలి. కానీ, గిల్ చాలా మెరుగైన ఆటతీరును ప్రదర్శించాడు. నిశ్శబ్దంగా బంతిని గమనిస్తూ ఉండటం వల్ల అదనపు సమయం అతడికి లభించినట్లైంది. బ్యాక్ ఫుట్ మీద పంచ్ షాట్లు అద్భుతంగా ఆడేస్తున్నాడు" అని కెవిన్ తెలిపాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌కు ఆ జట్టు వస్తే.. డబుల్ డేంజరస్: రవిశాస్త్రి




ముంబయి: ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా పాకిస్థాన్ ఈసారి ఆతిథ్య హోదాలో బరిలోకి దిగనుంది. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి 23న ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూసే దాయాదుల పోరు జరగనుంది. అయితే, ఆ మ్యాచ్ దుబాయ్ వేదికగా జరగనున్న సంగతి తెలిసిందే. టీమ్ఇండియా అన్ని మ్యాచ్‌లను ఇక్కడే ఆడనుంది. ఇక పాక్ మిగతా మ్యాచులను తమ దేశంలోనే ఆడనుంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌ను తక్కువగా అంచనా వేయొద్దని భారత మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి, ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ హెచ్చరించారు. "యువ ఆటగాడు సయీమ్ అయూబ్ పాక్ జట్టులో లేడు. అతడు నాణ్యమైన క్రికెటర్. అయినప్పటికీ.. పాక్‌ను తక్కువగా అంచనా వేయొద్దు. లోతైన బ్యాటింగ్ లైనప్ వారికి ఉంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో గత కొద్ది నెలలుగా బాగా ఆడుతున్నారు. దక్షిణాఫ్రికాలోనూ మెరుగైన ప్రదర్శన చేశారు. ఇక స్వదేశంలో ఆ జట్టును ఆపడం చాలా కష్టం. ఎవరైనా సరే హోంగ్రౌండ్స్‌లో డేంజరస్‌గా ఉంటారు. పాకిస్థాన్ కనుక సెమీస్‌కు చేరుకుంటే.. ఆ జట్టు డబుల్ డేంజరస్‌గా మారుతుంది" అని రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు. రికీ పాంటింగ్ కూడా..' 'రవిశాస్త్రి వ్యాఖ్యలతో నేనూ అంగీకరిస్తున్నా. సయీబ్ అయూబ్ లేడు. అతడు లేనిలోటు పాక్‌కు ఉంటుంది. కానీ, బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లోనూ సంచలనాలు చేయగల సమర్థులు పాక్ సొంతం. వారి ఫాస్ట్ బౌలింగ్‌ను గమనిస్తే అర్థమవుతుంది. షహీన్‌షా అఫ్రిది, నసీమ్ షా ప్రమాదకరంగా మారారు. ఇటీవల సిరీసుల్లో వారి ప్రదర్శన బాగుంది. ఎంతటి బ్యాటింగ్ లైనప్‌కైనా ఇబ్బందులు సృష్టించగలరు. బ్యాటింగ్ విషయానికొస్తే.. బాబర్ అజామ్, రిజ్వాన్ మరోసారి కీలకం కానున్నారు. వారిద్దరూ రాణిస్తే మాత్రం పాక్ ప్రమాదకరమే. స్వదేశంలో ఆడుతుండటం ప్రయోజనమే కానీ.. మరో రకంగా ఒత్తిడితో కూడుకున్నదే. సొంత ప్రేక్షకుల మధ్య ఆడితే మద్దతు బాగుంటుంది. తమదైన రోజున పెద్ద జట్లనూ ఓడించగల సత్తా పాక్‌కు ఉంది" అని పాంటింగ్ వెల్లడించాడు.

# పేటీఎం యాప్‌లో ఇకపై అగోడా హోటల్ బుకింగ్స్



**ముంబయి:** పేటీఎం బ్రాండ్‌పై సేవలందిస్తున్న వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ డిజిటల్.. ట్రావెల్ ప్లాట్‌ఫామ్ అగోడాతో జట్టు కట్టింది. ఇందులోభాగంగా పేటీఎం యాప్‌లో హోటల్ బుకింగ్ సేవలను అందించనుంది. ఇప్పటికే పేటీఎం ట్రావెల్ ద్వారా విమాన, బస్, ట్రైన్ టికెట్ బుకింగ్ సదుపాయాన్ని అందిస్తోంది. ఈ భాగస్వామ్యం ద్వారా తన సేవలను మరింత విస్తరిస్తోంది. భారత్‌తో పాటు ఇతర దేశాల్లోని హోటళ్లు బుకింగ్ ఆప్షన్‌ను తన యాప్ ద్వారా అందించనుంది. పేటీఎం ట్రావెల్‌లో హోటల్ బుకింగ్ ఆప్షన్‌ను తీసుకురావడం కీలక ముందడుగు అని పేటీఎం ట్రావెల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వికాశ్ జలాన్ పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా సమగ్ర ట్రావెల్ సేవలందించే సంస్థగా అవతరించామని పేర్కొన్నారు. పేటీఎంలో బుకింగ్ ఆప్షన్ ద్వారా పర్య టకులకు హోటల్ బుకింగ్ మరింత సులభతరం కానుందని అగోడా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ డామియన్ పీచ్ పేర్కొన్నారు. ఎక్స్‌క్లూజివ్ డీల్స్ కూడా పొందొచ్చని పేర్కొన్నారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు కో-వర్కర్లుగా ఏఐ ఏజెంట్లు ఓపెన్‌ఏఐ సీఈఓ



**ముంబయి:** చాట్‌జీపీటీని ప్రపంచానికి పరిచయం చేసిన ఓపెన్‌ఏఐ వ్యవస్థాపకుడు, సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ ఏఐ ఏజెంట్లను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. ఇవి క్రమంగా మనుషులకు వర్చువల్ సహోద్యోగులుగా మారతాయన్నారు. కొన్నేళ్ల అనుభవం కలిగిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చేసే పనిని ఈ ఏఐ ఏజెంట్లు పూర్తి చేయగలవంటూ తాజాగా రాసుకొచ్చిన ఓ బ్లాగ్‌పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మున్ముందు ఎలా విస్తరించబోతోందని వివరించారు. ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చేసే పనిని ఈ ఏఐ ఏజెంట్లు పూర్తి చేయగలవని శామ్ ఆల్ట్‌మన్ తన బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ ఏజెంట్లు తమకు కేటాయించిన పనిని మాత్రమే పూర్తి చేయగలవన్నారు. గొప్ప ఆలోచనలతో ముందుకు రాలేవని చెప్పారు. ఈ క్రమంలో మానవ ప్రమేయం అవసరం ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలంలో విజ్ఞానానికి సంబంధించిన అన్ని రంగాల్లో ఈ ఏఐ ఏజెంట్లు చొచ్చుకొస్తాయని శామ్ ఆల్ట్‌మన్ తెలిపారు. 2024లో ఏఐ ఎలా ఉందో 2025లోనూ దాదాపు అలానే ఉండబోతోందని చెప్పారు. అలాగని, భవిష్యత్తులోనూ ఇలానే ఉంటుందని చెప్పడానికి లేదన్నారు. ఏఐ వినియోగానికయ్యే ఖర్చు ఏటా పదింతలు తగ్గుతోందని, తద్వారా దీని వినియోగం మరింత పెరగబోతోందని పేర్కొన్నారు. **ఇప్పటికే ఏఐతో భర్తీ** ఏఐ ప్రభావం మనుషులపై ఉండబోదని పెద్ద పెద్ద టెక్ కంపెనీలు చెబుతూనే.. మరోవైపు ఉద్యోగుల తొలగింపులు చేపడుతున్నాయి. ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఉద్యోగులను తొలగించి.. ఆ స్థానంలో ఏఐని వినియోగిస్తున్నాయి. ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెట ఇప్పటికే తమ యాప్స్‌లో కోడ్‌ను ఏఐ ఇంజినీర్లే అందిస్తున్నాయని పేర్కొంది. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ సైతం 25 శాతం కోడ్‌ను ఏఐ ఆధారంగానే రూపొందిస్తున్నామని, ఇంజినీర్లు చివర్లో సమీక్షిస్తున్నారని పేర్కొనడం గమనార్హం.

# అప్పుడు హార్దిక్.. ఇప్పుడు బుమ్రా ఫిట్‌నెస్‌పై బీసీసీఐ వెయిటింగ్!



**ముంబయి:** మరో తొమ్మిది రోజుల్లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ వారం రోజుల్లో ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రకటించిన స్క్వాడ్‌లో మార్పులు చేసుకొనేందుకు అధికారికంగా ఇంకా మూడు రోజుల గడువు మాత్రమే ఉంది. ఇప్పటికీ భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ విషయంలో ఓ అంచనాకు బీసీసీఐ రాలేకపోయింది. జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్న అతడికి మరిన్ని స్కానింగ్‌లు అవసరమని కెప్టెన్ రోహిత్ వెల్లడించిన సంగతి తెలిసిందే. మరోవైపు బీసీసీఐ మాత్రం ఎలాంటి అప్‌డేట్ ఇవ్వడం లేదు. వైద్య బృందం మాత్రం నిరంతరం పర్యవేక్షిస్తోందని తెలిపింది. తాజాగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్ కథనం ప్రకారం.. బుమ్రా ఎన్‌సీఏలో ఉంటూ అప్పుడప్పుడు బౌలింగ్ కూడా ప్రాక్టీస్ చేస్తున్నట్లు పేర్కొంది. "బుమ్రా మరో రెండు రోజులు ఎన్‌సీఏలోనే ఉంటాడు. ఇప్పటికే జిమ్ చేస్తున్నాడు. అప్పుడప్పుడు కొద్దిగా బౌలింగ్ వేస్తున్నాడు. అయితే, గతంలో హార్దిక్ పాండ్య విషయంలో వ్యవహరించినట్లుగానే ఇప్పుడూ బీసీసీఐ వేచి చూస్తోంది. ఏ ఒక్కశాతం అవకాశం ఉన్నా వదులుకొనేందుకు ఇష్టపడటం లేదు. గత వన్డే వరల్డ్ కప్ ముందు రెండు వారాల వరకూ హార్దిక్ ఫిట్‌నెస్ సాధిస్తాడని ఎదురుచూసింది. చివరకు ప్రసిధ్ కృష్ణను ఎంపిక చేసింది. అలానే బుమ్రా విషయంలో గడువు ముగిసినా సరే.. రీప్లేస్‌మెంట్‌పై తర్వాత ఓ నిర్ణయానికి రానుంది. ఇప్పటికే ట్రావెల్ రిజర్వ్‌లో పేసర్ హర్షిత్ రాణా ఉన్నాడు. లేకపోతే బుమ్రా ప్లేస్‌లో వరుణ్ చక్రవర్తిని తీసుకొనే ఛాన్స్ లేకపోలేదు" అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

మొన్న పీసీ బీపై.. ఇప్పుడు బీసీసీఐపైఇంగ్లండ్‌తో రెండో వన్డేకి కటక్‌లోని బారాబాటి స్టేడియం వేదిక. భారత ఇన్నింగ్స్ సమయంలో దాదాపు 20 నిమిషాలపాటు ఫ్లడ్‌లైట్లు ఆగిపోయాయి. దీంతో మ్యాచ్‌ను నిలిపేయాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో మైదానాల నిర్వహణ విష యంలో బీసీసీఐపై తీవ్ర అసహనం వ్యక ్తవుతోంది. దీనికి కారణం.. ఇటీవలే పాక్ బోర్డుపై సోషల్ మీడియాలో విమర్శలు చేశా రు. రెండు రోజుల కిందట గడాఫీ వేదికగా పాకిస్థాన్ - న్యూజిలాండ్ మ్యాచ్ సమయం లో రచిన్ రవీంద్రకు తీవ్రగాయమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో పాకిస్థాన్ బోర్డుపై ఘాటైన విమర్శలతో భారత ఫ్యాన్స్ కొందరు కామెంట్లు చేశారు. ఇప్పుడు కటక్‌లో ఫ్లడ్‌లైట్లు విఫలం కావడంపై అక్కడి అభిమానులు బీసీసీఐని విమర్శిస్తున్నారు.

# బట్లర్ నిర్వాకం వల్లే కోహ్లి త్వరగా ఔట్

### ఇంగ్లండ్ సారథిపై ఫ్యాన్స్ ఫైర్

**ముంబయి:** భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి మరోసారి తన పేలవ ఫామ్‌ను కొనసాగించాడు. ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో 5 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తొలి వికెట్‌కు 136 పరుగులు జోడించి గట్టి పునాది వేశారు. గిల్ (60) ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన విరాట్ కోహ్లి ఆరంభంలో కాస్త నెమ్మదిగా ఆడాడు. ఎనిమిది బంతులు ఎదుర్కొన్న అతడు ఒక బౌండరీ కొట్టాడు. అట్కిన్సన్ బౌలింగ్‌లో తనదైన కవర్‌డ్రైవ్‌తో ఫోర్ బాదాడు. కానీ, మరింతసేపు క్రీజ్‌లో ఉండలేకపోయాడు. అదిల్ రషీద్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ ఫిల్ సాల్ట్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. తొలుత అంపైర్ నాటౌట్ ఇవ్వగా.. ఇంగ్లండ్ డీఆర్ఎస్ తీసుకుంది. సమీక్షలో బంతి ఎడ్జ్ తీసుకొన్నట్లుగా తేలింది. దానిపైనా నెట్టింట చర్చ మొదలైంది. అల్ట్రా ఎడ్జ్‌లో స్పైక్ రావడంతో విరాట్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. బంతి తన బ్యాట్‌ను తాకినట్లు అనిపించలేదనే ఉద్దేశంతోనే కోహ్లి కాస్త అసహనం వ్యక్తం చేశాడు.అప్పుడే ఏకాగ్రత కోల్పోయింది..భారత ఇన్నింగ్స్‌లో అదిల్ రషీద్ వేసిన 20వ ఓవర్ మూడో బంతికి విరాట్ ఔటయ్యాడు. కానీ, అంతకుముందు వేసిన బంతిని కోహ్లి డ్రైవ్ చేశాడు. నేరుగా ఇంగ్లండ్ సారథి జోస్ బట్లర్ వద్దకు వెళ్లింది. అతడు తిరిగి ఆ బంతిని వికెట్ కీపర్ వైపు విసిరాడు. కానీ, అక్కడ విరాట్ వైపు దూసుకొచ్చింది. వెంటనే బట్లర్ కూడా క్షమాపణలు చెబుతున్నట్లు సైగలు చేశాడు. అయితే, కోహ్లి ఏకాగ్రతను కోల్పోయాడని.. అందుకే, ఆ మరుసటి బంతికే ఔటైనట్లు అభిమానులు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "విరాట్ కోహ్లిపై కావాలనే ఆ బంతిని విసిరి నట్లు ఉంది. కోహ్లి ఏకాగ్రతను కోల్పోయేలా చేసేందుకు బట్లర్ ప్రయత్నించి సక్సెస్ అయ్యాడు" అని ఓ ఫ్యాన్ కామెంట్ చేశాడు. **అదిల్ ఖాతాలో ఓ రికార్డు..** భారత స్టార్ బ్యాటర్‌ను 10 లేదా అంతకంటే ఎక్కువసార్లు ఔట్ చేసిన ఐదో బౌలర్‌గా నిలిచాడు. సౌథీ, జోష్ హేజిల్‌వుడ్, మొయిన్‌అలీ, జేమ్స్ అండర్సన్ ఈ లిస్ట్‌లో ఉన్నారు.

# స్విగ్గీ షేర్లు ధమాల్.. మదుపర్లకు రూ.40,250 కోట్ల నష్టం




**ముంబయి:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ ఇటీవల ప్రకటించిన త్రైమాసిక ఫలితాలు నిరాశపర్చాయి. అనంతరం కొన్ని బ్రోకరేజీ సంస్థలు దీని రేటింగ్‌ను తగ్గించాయి. దీంతో స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఈ కంపెనీ షేర్లు వరుసగా పతనమవుతున్నాయి. సోమవారం కూడా స్విగ్గీ షేర్లు కుదేలయ్యాయి. దీంతో ఇప్పటివరకు కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా రూ.40,250 కోట్ల మేర తగ్గడం గమనార్హం. సోమవారం నాటి ట్రేడింగ్‌లో స్విగ్గీ షేర్లు ఒక దశలో 6 శాతానికి పైగా కుంగిపోయాయి. బీఎస్ఈలో షేరు ధర రూ.359 వద్ద 52 వారాల కనిష్ఠాన్ని తాకింది. గత కొన్ని రోజులుగా స్విగ్గీ షేర్లు నష్టాల బాటలోనే పయనిస్తున్నాయి. ఇష్యూ ధర రూ.390 కంటే దిగువకు పడిపోయాయి. దీంతో ఈ ఏడాదిలో ఇప్పటివరకు కంపెనీ తన మార్కెట్ విలువలో ఏకంగా రూ.40,235 కోట్ల సంపదను కోల్పోయింది. ప్రస్తుతం మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో ఎన్ఎస్ఈలో స్విగ్గీ షేర్లు విలువ 4.64శాతం తగ్గి రూ.363.50 వద్ద ట్రేడ్ అవుతోంది. అటు బీఎస్ఈలో 4.61శాతం దిగజారి రూ.363.45గా కొనసాగుతోంది. ఫిబ్రవరి మొదటివారంలో స్విగ్గీ తమ త్రైమాసిక ఫలితాలను (%ాషఅస్త్రవ్రఎౌ3 తీవంబశ్రీం%) ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో ప్లాట్‌ఫామ్ నష్టం రూ.799 కోట్లుగా నమోదైందని కంపెనీ తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.574 కోట్లతో పోలిస్తే నష్టం 39 శాతం పెరిగినట్లు తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. అయితే, కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం 31 శాతం వృద్ధితో రూ.3,049 కోట్ల నుంచి రూ.3,993 కోట్లకు పెరిగిందని కంపెనీ తెలిపింది.

విశ్వంభర V3 NEWS




# పవన్‌కల్యాణ్ 'తీన్ మార్' రీ రిలీజ్..

పవన్ కల్యాణ్ అభిమానులకు ప్రత్యేకమైన సినిమా 'తీన్ మార్' . అందులోని పాటలు, డైలాగులు ఇప్పటికీ సోషల్ మీడియా రీల్స్‌లో సందడి చేస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం రీరిలీజ్‌ల ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పవన్ అభిమానులు ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేయాలని కోరుతూ ఎప్పటినుంచో పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ వాలెంటైన్స్ డే నాడు 'తీన్ మార్'ను విడుదల చేయాలని కోరుతున్నారు. తాజాగా ఈ సినిమాపై నిర్మాత బండ్ల గణేశ్ స్పందించారు.

పవన్ కల్యాణ్ హీరోగా జయంత్ పరంజీ దర్శకత్వంలో రూపొందిన ప్రేమకథా చిత్రం 'తీన్ మార్'. హిందీ సినిమా 'లవ్ ఆజ్ కల్'కు రీమేక్‌గా తెరకెక్కింది. 2011లో విడుదలైన ఈ సినిమాలో త్రివిక్రమ్ మాటలు, మణిశర్మ పాటలు యూత్‌ను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలోని ఓ సన్నివేశాన్ని పోస్ట్ చేసిన అభిమాని ''లైవ్ డబ్బింగ్ ఎందుకు చెప్పారు? థియేటర్‌లో అసలు డైలాగులు వినిపించలేదు'' అని రాసుకొచ్చారు. ఆ పోస్ట్‌కు బండ్ల గణేశ్ స్పందిస్తూ.. ''కొత్తగా డబ్బింగ్ చెప్పి, మళ్లీ మిక్సింగ్ చేసి ఆ తర్వాత రిలీజ్ చేస్తాను'' అని సమాధానమిచ్చారు. దీంతో ఈ సినిమా త్వరలోనే రీ రిలీజ్ అవుతుందని అభిమానులు భావిస్తున్నారు . వాలెంటైన్స్ డే నాడు చేయాలంటూ కామెంట్స్ పెడుతున్నారు.

ఇటీవల కూడా 'తీన్ మార్' గురించి బండ్ల గణేశ్ మాట్లాడుతూ.. ''తీన్ మార్' బ్లాక్ బస్టర్ సినిమా అవుతుందని అనుకున్నాను. చాలా బాగుంటుంది. గుండెలకు హత్తుకునే సినిమా. చిన్నచిన్న లోపాల వల్ల అనుకున్న స్థాయిలో విజయం సాధించలేదు. ఈ సినిమాకు ప్రేక్షకాదరణ ఎందుకు రాలేదనేది ఇప్పటికీ నాకు మిలియన్ డాలర్ల ప్రశ్నే. 'తీన్ మార్'ను మళ్లీ అద్భుతంగా మార్చి కచ్చితంగా రీ రిలీజ్ చేస్తాను'' అని అన్నారు. పవన్‌కల్యాణ్ అర్జున్ పల్వాయ్‌గా నటించిన ఈ చిత్రంలో మీరాగా త్రిష, వసుమతిగా కృతి కర్బంద ఆకట్టుకున్నారు.


# విడుదలకు ముందే సినిమాని చంపకండి: విశ్వక్‌సేన్ విజ్ఞప్తి



**హైదరాబాద్:** ఒకరిపై ఉన్న కోపాన్ని 'లైలా' సినిమాపై చూపించొద్దని, విడుదలకు ముందే దాన్ని చంపొద్దంటూ విశ్వక్‌సేన్ విజ్ఞప్తి చేశారు. ఆయన హీరోగా దర్శకుడు రామ్ నారాయణ్ తెరకెక్కించిన చిత్రమిది. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నటుడు పృథ్వీరాజ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దానిపై విశ్వక్‌సేన్, నిర్మాత సాహు గారపాటి ప్రెస్‌మీట్ నిర్వహించి, వివరణ ఇచ్చారు.

విశ్వక్ మాట్లాడుతూ.. ''ఇప్పటి వరకూ సినిమా ప్రచారం పాజిటివ్‌గా జరిగింది. వేరే చిత్రాల షూటింగ్స్‌కు కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చి ఈ సినిమా ప్రమోషన్స్‌పైనే దృష్టి పెట్టా. ఎందుకంటే ఇది నాకెంతో ప్రత్యేకం. ఇందులోని లేడీ గెటప్పు కోసం మానసికంగా ఎక్కువ కష్టపడ్డా. ఫిబ్రవరి 14న ఉదయమే 'లైలా' హెచ్‌డీ ప్రింట్ లింక్ పెడతామంటూ సోషల్ మీడియాలో బెదిరిస్తున్నారు. 'వీడి ఖాతాలో ఇంకొకడు బలి పాపం' అంటూ కామెంట్లు పెడుతున్నారు. బాయ్‌కాట్ అంటూ 25 వేల ట్వీట్లు వేశారు. నేనెందుకు బలి కావాలి సర్? 100మందిలో ఒకడు తప్పు చేస్తే 99 మందిని మనం ఎలిమినేట్ చేసేద్దామా? సినిమా వాళ్లం కదా.. తేలిగ్గా టార్గెట్ అయిపోతామా? అని అనిపిస్తోంది. ఆ కామెంట్స్ చేసిన వ్యక్తి అనుభవమంత ఉండదు నా వయసు. ఆ వ్యక్తి మాట్లాడుతున్నప్పుడు నేను, ప్రొడ్యూసర్.. చిరంజీవిని ఆహ్వానించడానికి వెళ్లాం. ఆయన ఏం మాట్లాడాడో ఇంటికి తిరిగి వెళ్లేంత వరకూ మాకు తెలియదు. సినిమాలో మేం అలాంటి సన్నివేశం పెట్టలేదు. ఆయన మాట్లాడిన దానికి, మాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన మీద కోపం మా సినిమాపై చూపించడం భావ్యమా? సినిమా విడుదల కాక ముందే చంపేయకండి. అంత చులకనగా చూడకండి'' అని విజ్ఞప్తి చేశారు.

''ఆయన మాట్లాడే సమయంలో అక్కడ మేం ఉండి ఉంటే మైక్ లాగేసేవాళ్లం. వాళ్లకు సంస్కారం నేర్పించలేం కదా. నా సినిమా ఈవెంట్‌లో ఇది జరిగింది కాబట్టి క్షమాపణ చెబుతున్నా'' అని విశ్వక్ అన్నారు. 'ఇదీ ఓ రకమైన ప్రమోషనా' అని ఓ విలేకరి ప్రస్తావించగా విశ్వక్ అసహనం వ్యక్తం చేశారు. 'రూ. కోట్లు ఖర్చు పెట్టి మీరు సినిమా తీస్తే బాధ తెలుస్తుంది' అని వ్యాఖ్యానించారు. తమ మూవీ ఫంక్షన్‌లో జరిగినందుకు తాము సారీ చెబుతున్నామని, పృథ్వీరాజ్ ఏం చెబుతారో తమకు తెలియదని నిర్మాత సాహు పేర్కొన్నారు. ఇలాంటి వాటిని తాను ప్రోత్సహించనని తెలిపారు. 'తండేల్' పైరసీకి గురైంది. ఇప్పుడు మీ సినిమాకి వార్నింగ్ ఇచ్చారు. ఎలాంటి చర్యలు తీసుకుంటారు?' అని ఓ విలేకరి ప్రశ్నించగా సాహు స్పందించారు. ''తండేల్' పైరసీ విషయమై నిర్మాత అల్లు అరవింద్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో మేం కూడా అవే ఫాలో అవుతాం'' అని చెప్పారు.



# అమాయకపు చూపుతో ఆకట్టుకుంటున్న శ్రీలీల..

యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పని లేదు. పెళ్లి సందడి మూవీతో ఈ బ్యూటీ వెండితెరకు పరిచయమైంది. ఈ మూవీలో తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. దీంతో ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టడంత, వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది ఈ అమ్మడు. అంతే కాకుండా తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి చాలా తక్కువ రోజుల్లోనే స్టార్ స్టేటస్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ.శ్రీలీల అతి చిన్న వయసులోనే స్టార్ స్టాండమ్ అందుకొని, స్టార్ హీరోల సరసన నటించే అవకాశం కొట్టేసింది. ముఖ్యంగా ఈ బ్యూటీ ధమాకా సినిమాతో మంచి పాపులారిటీ సొంతం చేసుకుందని చెప్పవచ్చు.ఈ మూవీలో ఈ అమ్మడు గ్లామర్‌కు, డ్యాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఇక ఈ మూవీ తర్వాత శ్రీలీలకు సరైన బ్లాక్ బస్టర్ హిట్ రాలేదనే చెప్పవచ్చు.ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ ఎప్పడూ, సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన వరస ఫొటోషూట్స్‌తో కుర్రకారు మతి పోగొడుతుంటుంది.తాజాగా ఈ చిన్నది అమాయకుపు చూపులతో కుర్రకారును ఆకట్టుకుంది. చాలా సింపుల్‌గా చూడటానికి ఎంతో అందంగా ఉంది ఈ ముద్దుగుమ్మ. విటేజ్ లుక్‌లో చిన్న పిల్లలా, అమాయకపు చూపుతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం ఈ క్యూట్ పిక్స్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

# ప్రియుడికి రొమాంటిక్‌గా బర్త్ డే విషెస్ చెప్పిన పాయల్ రాజ్‌పుత్..



మంగళవారం సినిమాతో ఎట్టకేలకు సక్సెస్ ట్రాక్ ఎక్కింది పాయల్ రాజ్ పుత్. ఆర్ ఎక్స్ 100 తర్వాత వరుసగా ఫ్లాపులతో డీలా పడిపోయిన ఈ బ్యూటీకి మంగళవారం సినిమా సరికొత్త జోష్ ఇచ్చింది. ఇప్పడిదే ఉత్సాహంలో వరుసగా సినిమాలకు సైన్ చేస్తోంది అందాల తార. ప్రస్తుతం వెంకటలచ్చిమి అనే పాన్ ఇండియా మూవీలో నటిస్తోంది పాయల్ రాజ్ పుత్. తెలుగుతో పాటు హిందీ, పంజాబీ, కన్నడ, మలయాళం, తమిళం భాషల్లో మొత్తం ఆరు భాషల్లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది పాయల్. తన గ్లామరస్ అండ్ ఫ్యాషనబుల్ ఫొటోలను అందులో షేర్ చేస్తుంటుంది. అలాగే పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను ఫాలోవర్లతో పంచుకుంటుంది. అలా తాజాగా పాయల్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇందులో ఆమె తన బాయ్‌ఫ్రెండ్ సౌరభ్ ధింగ్రా పుట్టినరోజు కావడంతో రొమాంటిక్ గా విషెస్ చేసింది. వివిధ సందర్భాల్లో అతనితో కలిసి దిగిన ఫొటోలను షేర్ చేస్తూ బర్త్ డే శుభాకాంక్షలు తెలిపింది. 'నన్ను అర్థం చేసుకునే వ్యక్తికి పుట్టిన రోజు శుభాకాంక్షలు. నీ ప్రేమ, జాలి, దయ, మద్దతు నా జీవితంలో నిజమైన దీవెనలు. అన్ని వేళల్లో మీ మార్గదర్శకత్వం, ప్రేమను అందిస్తూ మీరు నా కోసం ఉన్నందుకు చాలా కృతజ్ఞతతో ఉన్నాను. ఈ ప్రత్యేకమైన రోజున ఎల్లప్పడు ఆనందం, ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నా' అంటూ తన ప్రియుడిపై ప్రేమను కురిపించింది పాయల్. ప్రస్తుతం ఈ బ్యూటీ షేర్ చేసిన పోస్ట్, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. కాగా వెంకటలచ్చిమి సినిమాలో పవర్ ఫుల్ పాత్రలో కనిపించనుంది పాయల్ రాజ్ పుత్. ఇటీవలే హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది. పాన్ ఇండియా కాన్సెప్ట్ తో ముని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ట్రైబల్ గర్ల్ యాక్షన్ రివైంజ్ స్టోరీతో కూడిన ఈ రివేంజ్ డ్రామా ఇండియన్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టిస్తుందని బల్ల గుద్ది మరీ చెబుతున్నాడు ముని.

# అక్కడి నుంచే 'తండేల్'ను పైరసీ చేశారు: బన్నివాసు, అల్లు అరవింద్




**హైదరాబాద్:** అంతా తెలిసే, కావాలని సినిమాను పైరసీ చేస్తున్నారని 'తండేల్' చిత్ర నిర్మాతలు ఆవేదన వ్యక్తం చేశారు. నాగచైతన్య , సాయి పల్లవి జంటగా చందూ మొండేటి దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాను పైరసీ చేసి ఆన్‌లైన్‌లో పెట్టారు. అంతేకాదు, ఏపీఎస్ ఆర్టీసీ బస్సులోనూ ప్రదర్శించారు. దీనిపై చిత్ర నిర్మాతలు బన్ని వాసు , సమర్పకులు అల్లు అరవింద్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

పైరసీ సెల్‌ను ఇంకా బలోపేతం చేయాలి..

''ఫిల్మ్ ఛాంబర్ చర్యల వల్ల కొన్ని సంవత్సరాలుగా సినిమా పైరసీ జరగడం లేదు. రెండు నెలల నుంచి మళ్లీ పైరసీ రాక్షసి విరుచుకుపడుతోంది. 'గేమ్ ఛేంజర్'ను ఇలాగే ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. చాలా ప్రయత్నాలు చేసి, లింక్‌లు తొలగించాం. పైరసీపై పోరాటం చేసేందుకు ఫిల్మ్ ఛాంబర్‌లో సెల్ ఏర్పాటు చేశాం. వాళ్లు పగలూ రాత్రి పైరసీ నియంత్రణకు పనిచేస్తూ ఉంటారు. సమస్య ఏంటంటే, మంచి నాణ్యత కలిగిన ప్రింట్ ఎక్కువగా వచ్చేస్తోంది. వాట్సప్ గ్రూపుల్లో లింకులను ఫార్వర్డ్ చేస్తున్నారు. ఇలా చేస్తున్న వాట్సప్, టెలిగ్రామ్ గ్రూప్‌ల అడ్మిన్‌లను గుర్తించాం. వారిని సమాచారాన్ని సైబర్ క్రైమ్ దృష్టికి తీసుకెళ్లాం. వారందరినీ అరెస్ట్ చేయిస్తాం''

''వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూప్ అడ్మిన్‌లకు ఇదే నా హెచ్చరిక. అడ్మిన్లు జాగ్రత్తగా ఉండండి. మీరు జైలు వెళ్లే అవకాశం ఉంది. మేము పట్టుదలతో ఉన్నాం. ఇదొక క్రైమ్. ఇప్పుడు సైబర్ సెల్స్ బాగా పనిచేస్తున్నాయి. ఇప్పుడు మిమ్మల్ని పట్టుకోవడం కూడా సులభం. కొంతమంది వెబ్‌సైట్‌స్‌లోనూ పెడుతున్నారు. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో 'తండేల్' పైరసీ ప్రింట్ ప్రదర్శించడం దారుణం. సినిమా సక్సెస్‌ను ఆస్వాదించే సమయంలో ఇదొక ప్రతిబంధకం అయింది. పైరసీ సెల్‌ను ఇంకా బలోపేతం చేయాలి.'' అని అల్లు అరవింద్ అన్నారు.

తెలుగులో ఎప్పుడూ లేని కల్చర్ కనపడుతోంది..

నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ.. ''గత రెండేళ్ల నుంచి పైరసీ నియంత్రణలోకి వచ్చింది. 'గీత గోవిందం' తర్వాత కఠిన చర్యలు తీసుకోవడం వల్ల చాలా వరకూ తగ్గింది. ఓటీటీల రాకతో పెద్దగా ఎవరూ పైరసీ జోలికి పోలేదు. అన్ని భాషలతో పోలిస్తే, తెలుగులో పైరసీని చాలా వరకూ నియంత్రించాం. తెలుగులో ఎప్పుడూ లేని కల్చర్ గత రెండు నెలల కనపడుతోంది. ఈ సినిమా మా అందరి కష్టం. రెండేళ్లు ఎంతో శ్రమించాం. సినిమా విజయం సాధించి, ఆస్వాదించే సమయంలో ఇలా జరిగింది. సోమవారం నుంచి టికెట్ రేట్లు తగ్గించాలని అల్లు అరవింద్ సూచించారు. అందుకు తగినట్లుగానే చాలా థియేటర్స్‌లో టికెట్ ధరలు తగ్గించాం. సినిమాను ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావాలన్నదే మా ఉద్దేశం''

''మా బాధేంటంటే కొంతమంది తెలిసి, మరికొంత మందికి తెలియక ఇలాంటి పనులు చేస్తున్నారు. క్రిమినల్ కేసు ఫైల్ అయితే, వెనక్కి తీసుకోలేము. యువత ఇందులో చిక్కుకోవద్దు. ఈరోజు ప్రతిదీ ట్రాక్ చేయొచ్చు. సైబర్ పోలీసులకు ఇది మరింత సులభం. ఆర్టీసీ బస్సులో ప్రదర్శించడం మమ్మల్ని మరింత బాధించింది. ఈ పైరసీలో మొదటి బాధితుడు పవన్‌కల్యాణ్‌గారు. 'అత్తారింటికి దారేది' ముందే విడుదలైంది. ఈ విషయాన్ని ఆయన దృష్టికీ తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాను. కేబుల్ ఆపరేటర్‌లకు కూడా మా హెచ్చరిక. మా సినిమా క్లిప్ ఒక్కటి ప్లే చేసినా కేసు పెడతాం. 'తండేల్' పైరసీ చేస్తే 9573225069 నెంబర్ కు మెసేజ్ చేయండి. సాక్ష్యాలు ఉంటే, కచ్చితంగా న్యాయపోరాటం చేస్తాం''

ఆఫ్రికన్ దేశాల్లో ఉన్న ఐపీల నుంచి మూవీ..

''తండేల్' పైరసీ కాపీ 100శాతం ఓవర్సీస్ నుంచే వచ్చింది. ఇది తమిళ ప్రింట్ నుంచి వచ్చింది. దానికి తెలుగు ఆడియో కలిపారు. అది కూడా గుర్తించాం. క్యూబ్‌లో కోడ్ ఉంటుంది. కానీ, పైరసీ కాపీలో ఆ కోడ్‌లేదు. ఎక్కడి నుంచి వచ్చిందనే దానిని గుర్తించే పనిలో ఉన్నాం. ఆఫ్రికన్ దేశాల్లో ఉన్న ఐపీ అడ్రస్‌ల నుంచి ప్లే చేస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించాం. అక్కడ పెద్దగా మనకు సైబర్ సపోర్ట్ ఉండదు. ఈ విషయంలో నిర్మాతలకు మన ప్రభుత్వం చాలా బాగా సపోర్ట్ చేస్తోంది. పైరసీ చేసిన వాళ్లకి, దాన్ని డౌన్‌లోడ్ చేసుకున్న వాళ్లకీ కేసులు వర్తిస్తాయి. సామాన్య ప్రజలు ఇందులో చిక్కుకోవద్దని కోరుతున్నా. పైరసీ నియంత్రణకు నిర్మాతలందరూ మరోసారి కూర్చొని దీనిపై చర్చించాల్సిన సమయం వచ్చింది'' అని అన్నారు.

# అత్యధిక ఫైబర్ కలిగిన 8 కూరగాయలు..!

ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు జీర్ణక్రియ, ప్రేగు ఆరోగ్యం కోసం చాలా బాగా ఉపయోగపడతాయి. ఈ ఎనిమిది అధిక ఫైబర్ కూరగాయలు జీవక్రియను పెంచుతాయి. అదేవిధంగా రక్తంలో చక్కెరను నియంత్రిస్తాయి. సమతుల్య, పోషకమైన ఆహారానికి సహకరిస్తాయి. అత్యధిక ఫైబర్ కంటెంట్ కలిగిన 8 కూరగాయలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.



**బ్రోకలీ..**

పోషకాలు అధికంగా ఉండే కూరగాయ బ్రోకలీ. ఇది జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. వాపును తగ్గిస్తుంది. బ్రోకలీ అధిక ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్‌తో బరువు నిర్వహణకు సహాయపడుతుంది. 100గ్రా బ్రోకలీలో 2.6గ్రా ఫైబర్ ఉంటుంది.

**క్యారెట్లు..**

ఫైబర్ సమృద్ధిగా ఉండే క్యారెట్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ప్రేగు కదలికలను నియంత్రిస్తాయి. క్యారెట్లు బీటా కెరోటిన్‌తో దృష్టిని మెరుగుపరుస్తాయి. మొత్తం గట్ ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని సమర్థిస్తాయి. 100గ్రా క్యారెట్ లో 2.8గ్రా ఫైబర్ ఉంటుంది.

**బచ్చలికూర..**

ఫైబర్ అధికంగా ఉండే ఆకుకూర బచ్చలికూర. ఇది జీర్ణక్రియను నియంత్రిస్తుంది. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. మొత్తం ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్‌లను అందిస్తుంది. 100గ్రా బచ్చలికూరలో 2.2గ్రా ఫైబర్ ఉంటుంది.

**చిలగడదుంపలు..**

పీచు అధికంగా ఉన్న చిలగడదుంపలు గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. జీర్ణక్రియను నియంత్రిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. మెరుగైన రోగనిరోధక శక్తి, చర్మ ఆరోగ్యానికి విటమిన్ ఎ, పొటాషియం, యాంటీఆక్సిడెంట్‌లను అందిస్తాయి. 100గ్రా చిలగడదుంపలలో 3గ్రా ఫైబర్ ఉంటుంది.

**కాలీఫ్లవర్..**

ఫైబర్‌రిచ్, తక్కువ కేలరీల కూరగాయ కాలీఫ్లవర్. ఇది జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది. బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మెరుగైన రోగనిరోధక శక్తి కోసం విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు వంటి అవసరమైన పోషకాలను అందిస్తుంది. 100గ్రా కాలీఫ్లవర్ లో 2గ్రా ఫైబర్ ఉంటుంది.

**ఆర్టిచోక్‌లు..**

అత్యధిక ఫైబర్ కలిగిన కూరగాయలలో ఒకటి ఆర్టిచోక్‌లు. ఇవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. లివర్ పనితీరుకు సహకరిస్తాయి. శరీర ఆరోగ్యం కోసం అవసరమైన యాంటీఆక్సిడెంట్‌లను అందిస్తాయి. 100గ్రా ఆర్టిచోక్ లో 5.4గ్రా ఫైబర్ ఉంటుంది.

**బ్రస్సెల్స్ మొలకలు..**

ఫైబర్‌తో నిండిన బ్రస్సెల్స్ మొలకలు జీర్ణక్రియకు సహాయపడి ఉబ్బరం తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యానికి సహకరిస్తాయి. కడుపులో మంటను ఎదుర్కోవడంలో సహాయపడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌లను కలిగి ఉంటాయి. 100గ్రా బ్రస్సెల్స్ మొలకలలో 3.8గ్రా ఫైబర్ ఉంటుంది.

**పచ్చి బఠానీలు..**

పీచు, మొక్కల ప్రొటీన్లు అధికంగా ఉండే పచ్చి బఠానీలు జీర్ణక్రియకు సహాయపడతాయి. రక్తంలో చక్కెరను సాధారణ స్థితిలో ఉంచుతాయి. గట్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. సమతుల్య ఆహారంలో అద్భుతమైన అదనంగా నిలిచే అవసరమైన పోషకాలను అందిస్తాయి. 100గ్రా పచ్చి బఠానీలలో 5.7గ్రా ఫైబర్ ఉంటుంది.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com